రామాయణము

(కంద పద్యములలో)



మండపాక చిన జోగిరాజు

(కవిరాజ శ్రీ మహాకవి)

విషయసూచిక

1.	మున్నుడి	...001
2.	పండితాభిప్రాయములు	...002
3.	అంకితము	...006
4.	దండకం	...007
5.	షష్ట్యంతములు	...014
6.	దశరధ కాండ	...015
7.	బాల కాండ	...023
8.	అయోధ్య కాండ	...036
9.	అరణ్య కాండ	...042
10.	కిష్కింద కాండ	...054
11.	సుందర కాండ	...062
12.	యుద్ధ కాండ	...076
13.	ఉత్తరకాండ	...111
14.	కుశలవ కాండ	...119

మున్నుడి

నా యీ కావ్య రచనకు ప్రేరణ ఆది నుండియు రామాయణ గాధలను వినుట, పాఠ్య పుస్తకములలో చదువుట, హరికథలలోవినుట, మా అమ్మ, అమ్మమ్మల నోట స్త్రీల పాటలుగా వినుచుండుట ముఖ్యము గా మా తాతగారు శ్రీ వీర్రాజు పంతులుగారు నా పసితనమున నును పొత్తుల పండబెట్టి ఊయలలూచుచు "రామాలాలి మేఘశ్యామా లాలి" యిత్యాది పాటలు వినిపించుట, ఆకలించుకొనుట మూల కారణములని తలచుచున్నాను.

మా తల్లిదండ్రుల వలనను, విద్య నేర్పిన గురువుల వలనను, చిన్ననాటి నుండియు కందపద్యములనిన యెక్కువ మక్కువచేతను కంద పద్యములలోనే గ్రంధ మంతయు రచించగల్గితిని. దీనికి ఆ చదువుల తల్లి కరుణాకటాక్షములు నా యందు ఉండుటయే కారణము.నన్ను పెద్ద చదువులు చదివించి యింతవానిగాతీర్చిదిద్ది అన్ని విధములా దోహద కారులైన ఆదర్శప్రాయులు, కవులు, పండితులు మా బావగారు శ్రీ ఆల మూరు వేంకటాచలంగారికి యెంతయో కృతజ్ఞుడను.

నా యీగ్రంధమును తొమ్మిది కాండలుగావిభజించియున్నాను. ఈ గ్రంధ రచనావిషయముగా నాకు అన్నివిధముల తోడ్పడిన నా సహ ధర్మచారిణి శ్రీమతి చిట్టికాసులు(ఉభయ భాషా ప్రవీణ) మరియు నా

మిత్రులు సహోపాధ్యాయులు శ్రీ పాతపాటి రామమోహనరావుగారు మా మేనమామగారి కూతురు శ్రీమతి చాగంటి గౌరిదేవి గారు యెంత యో ప్రశంసాపాత్రులు.

డి.టి.పి. చేసి యీ గ్రంధ ముద్రణకు సహాయపడిన నా మేన కోడలు చి. నీలాదేవి మరియు కూతురు చి. అచ్యుతాంబ లకు , లెర్న్స్ డేల్ పబ్లిషింగ్ సపోర్ట్ మరియు ప్రింటర్స్ వారికి అభినందనలు.

మండపాక చినజోగిరాజు

అభినందన

శ్రీ మండపాక చినజోగిరాజు గారు నా సహోపాధ్యాయులు అగుటయేకాక నా కంటె పెద్దవారు. మేము ఇరువురము బిట్రగుంటలో పనిచేయుచున్నాము. వీరు సాహితీప్రియులు. కవులు.పండితులు. వీరు ఇదివరలో వేంకటరమణ శతకమును వ్రాసియున్నారు. వీరి ఈ "రామాయణము" ఒకే ఛందము(కందము) న గల కావ్యము. బహు ప్రశంశనీయము. ఆద్యంతము విడువక చదువ దగియున్నది. ఇవికాక వీరు 'భువనవిజయము' అను పద్యనాటకమును పండిత జనరంజకముగా వ్రాసివుండుట ప్రశంసాపాత్రము. వీరు 'మహాభారత' రచనను (కవిత్రయాను సరణి) కావించు చుండుట ఎన్నదగియున్నది. సమస్యాపూరణలు, ఆశుకవితారుచి గణుతింపదగినది. వీరి కలమునుండి యింకను పెక్కు రచనలు ఉద్భవింపగలవని ఆశించుచున్నాను.

క. కవియును, పండితు డీతడు
అవిరళగతి పద్యమల్లు ఆధ్యుడు మరియున్
కవి హృదయుల హితకారుడు
సవినయుడు, స్నేహశీలి, చదువుల గురుడున్.

పాతపాటి రామమోహనరావు

ప్రశంశలు

మండపాక చిన జోగిరాజు మా మేనత్త గారి కుమారుడు. ఉద్యోగరీత్యా ఉపాధ్యాయులు. కవి కుటుంబీకులు. వీరి ఈ కంద రామాయాణము కావ్య రచనా పటిమకు నిదర్శనము. కందము కవికందము. ఇతడు వేంకటరమణ శతకము ను 'భువనవిజయము' అను పద్యనాటకమును వ్రాసియున్నారు. ఇంకను అనేక పద్య రచనలు వ్రాసిరి. మా హాభారతమును (చంపూ కావ్యముగా) వ్రాయుచున్నారు. త్వరలో వెలువడుగాక. వీరి సతీమణి శ్రీమతి చిట్టికాసులు (ఉభయభాషాప్రవీణ), నాకు చెల్లెలు. సాహిత్య ద్రష్ట. కవి. పండితురాలు. తెలుగు , సంస్కృత పండితురాలిగా పనిచేసిరి. హంపీ విద్యారణ్యుల వారి బ్రహ్మవిద్ ఆశీర్వాద్ అను సంస్కృత గ్రంధమును తెనుగున అనువదిమచిరి. అష్టావధాన, శతావధానములలో పాల్గొన్న దిట్ట. వీరి సమస్యాపూరణలు ఎ. ఐ. ఆర్ లో విని వుందురు. కవిజంట. ఈ కవితల్లజుని కలము నుండి ఇంకను గ్రంధములు వెలువడుగాక. వీరిరువురును నా విదుషీత్వమునకు దోహదకారులు.

ఆ. మండపాక వార్ని మంచి కవులందురు
చెప్పు మాట లెల్ల గొప్పవేను
కవిత లందు మంచి కనుపించుటరుదౌనె
వారి కవిత లెల్ల వన్నె కెక్క

తే. కంద పద్యము లందున ఘనముగాను
రామచరితంబు వ్రాసెను రమ్యముగను
వీరి పెద్దలు యెల్లరు పేరుపడిన
కావ్యములు వ్రాసి రెన్నియో ఘనత కెక్క

తే. అట్టి వారింట పుట్టిన అతడు గాన
వచ్చె కవిత లెన్నియో వరుసగాను
వ్రాసె రామాయణమ్మును వ్రాసి మరల
వ్రాయుచుండెను భారత రమ్యగాధ

చాగంటి గౌరిదేవి

అంకితము

క. మ్రొక్కుచు మాతా పితలకు
యెక్కుడుగా పెంచి పెద్ద యేర్పడ కవిగా
మక్కువ జూచిన గురులకు
చక్కగ యిదు దంకితమ్ము చాలగ దలచిన్

అవతారిక

క. శ్రీరాముని చరితము మది
కోరికనే పూని వ్రాయ కోరిక యొడమెన్
వేరే కథలను వ్రాయక
శ్రీరాముని కథను వ్రాయ సిద్ధియు ఒడమున్||

క. శ్రీరామున్నవుగానే
శ్రీరాముని కథను వ్రాతు శ్రీయును పెంపున్
శ్రీరాజీవాక్షుండిడు
శ్రీరాముడె బ్రోచు గాత స్వీయపుచరితన్||

ఇష్ట దేవతా ప్రార్థన

క. శ్రీలక్ష్మీ హృదయాధిప
కాలోచిత లోకపాల కామితప్రదుడా!
కల్పాంత నిర్వికల్పుడ
సాలంకృత చాప హస్త సాకేతున్నపా||

క. ఓమ్ శ్రీ గణనాధాయని
శ్రీశ్రీ వాణీ ఉమాశశిధరుల గవితా
శ్రీశీలన్దలతున్మది
వేశ్రీబిరుదము గొనగను వేడుకదనరన్||

క. బ్రహ్మ సుమానస పత్నిని
బ్రహ్మాన్వీత జ్ఞాన వీధి బాయని యమ్మన్
బ్రహ్మండవచో కలనను
బ్రాహ్మతేజంబు కొఱకు ప్రార్థన జేతున్||

దండకం

ఓ యమ్మ మాయమ్మ విద్యల్కు మూలంబు గా నిన్ను లోకంబు లెల్లన్నుతింపంగ లోకైక పూజ్యుండు సృష్టి ప్రకారంబు నూహించి చేయంగ, అందాల రాణిగా విద్యల్కు తల్లిగా కళాదృష్టి వీక్షించి కాక్షించి లోకోత్తరంబైన రూపంబు గావించి లోగాంచి లోభించి మక్కువన్పేమించి మదిన్పేమ మీరంగ అర్ధాంగిగా నెంచి వరించి విరించి నిన్నుంసృజింప విష్ణుండు వీణెయును శంభుండు శాంభవీ ప్రభావంబు ప్రసాదింప దేవతానీకంబు తేజంబులీయంగ లోకోత్తరంబై ప్రకాశింప విధియంచు బ్రహ్మంబు వేదముల్లిఖియించి నీకిచ్చె తామెచ్చి రాణిగా వాణిగా గాణగా వీణియన్ మీటుచున్ బ్రహ్మైక బీజాక్షరీ మంత్ర పారాయణల్జేయుచున్ కళాసృష్టివై ఓ తల్లి మా తల్లి విద్యలన్ప్రసాదింప వేవేగ నన్జేరి నాయందు నీ మూర్తి ప్రశస్థంబు గావించి గానంబు లోలింప నాట్యంబు తిలకింప మంత్రంబు ప్రభవింప పాఠంబు పఠియింప, వేదంబు వల్లింప, కవనంబు కైసేయ, చిత్రముల్లిఖియింప, కళాదృష్టి కల్గించి, శబ్దంబు శాస్త్రంబు శుద్ధంబు గావించి, కమ్మగా మమ్ముగాపాడు మమ్మేలు మా యమ్మ అమ్మరో అంబరో శారాదాంబా నమస్తే నమస్తే నమోనమ:||

క. ఆదిన్దలతున్ననుమన్
వేదాధ్యయనాది వివిధ వేద్యో హనుమన్
ఆదౌ నవయుగ బ్రహ్మన్
దీధున్దేదీప్యమాన తేజోవంతున్||

క. కొలుతున్వాల్మీక్వ్యాసుల
కాళీభవభూతి బాణగార్గ్యులు మొదలౌ
కాలౌగత మార్గ కవుల
మేలౌకృతులను నెరపిన మేధాఘృణులన్||

క. నన్నయ తిక్కన శంభుల
నన్నెన శ్రీనాథ పోతనార్యుల పెద్ధన్
సన్నుత పింగళ భూషణు
తెన్నాల్దిమ్మన కవివర దీప్తుల నెల్లన్||

క. గత నుత శతముల కృతివర
సుతిపాత్రుల కొలది కవులస్తుతియింపుదునే
మితభాషా పటిమ దలచి
నతిపోవగ నేలయంచు ఆత్మేయతకై॥

క. పరమార్థము నేరకెపో
నిరర్థకపు గుహ్యవాద నిఘ్నరవాచా
పరిపంథుల కుకవి వరుల
సరివారికి మచ్చగూర్చు చవటగ దలతున్॥

క. చరితార్థ గుణగణాఢ్యున్
పరమార్థపు బాటనేర్పు బాయని జనకున్
వర లోకోత్తర పురుషున్
గురువరు సూర్యప్రకాశ గురుమతి దలతున్॥

కృతిపతి వంశవర్ణనము

క. కృతిపతి యా యినకులుడే
స్తుతి పాత్రుడనేక రామసుస్థిర పరుడౌ
కృతిపతి వంశము దెల్పెద
నతి లోకోత్తరమిది విన నవనిని తిరమై॥

క. జగతిని నిండిన జగపతి
తగునని సృష్టించె సూర్య తదుపరి తలమున్
మగనాలుగ జీవకణిక
త్రిగుణాత్మకమై ప్రబలగ తీరని కర్మన్॥

క. జలమయమౌ తలమున అల
జలమందున జీవకణము జనియించె ననన్
అల సూర్యని వేడివలన
జలచరమే మత్స్యరూపు జగతిని గొనడే॥

క. జలమించెను ఇనువేడిమి
స్థలఖండము లైదులేచె తక్కున్దీవుల్
జలస్థల జీవము ప్రభవన్
అల కమఠపు రూపె సాక్షి అందరు దెలియన్॥

క. స్థల జలజీవము క్రమగతి
స్థలమందున జంతు తతిగ సమకూడెననన్
ఇలసూర్యుని తేజి వలన
విలసిల్లిన గుర్వు□రంబె విశదము సేయున్||

క. కరకిరణుని యంశ మిగిలి
నరజంతువు నారసింహ నామము తోడన్
హరిహర పరమని దెలియగ
వరరూపము నొందె నిలను వరుసగ సమమై||

క. తామస రాక్షస బాధలు
భూమిని లేకుండ సేయ భూధవు నంశన్ (సూర్యుని)
వామన రూపము వరలెను
సామము దానము లొకటన సాధనగాగన్||

క. రాజసతేజము పృథ్వీని
భోజ్యంబై వసుధ నేల పూజ్యము గాగన్
రాజసరాముడు వరలెన్
ఆజ్యంబై రాచకులము నాహుతి జేయన్||

క. సరియాసౌరునియంశను
వరలెన్యిన కులము జగతి వహ్నికి సమమై
నరవర దిలీప రఘువజ
సురలోకాధిపు ప్రగతికి శూరత కెక్కిన్||

క. నందీ్నధేనువు గొల్చియు
ఇంద్రోతి ధిక్కరించు యినకులు రఘువున్
పొందెన్గా దిలీప విభుడు
ఇంద్రోన్నతి మించియేలి నిలనిడ నజుకున్||

క. అజవరుడవనిని యేలె
న్నిజమా యినదేవు తేజ నిశ్చల దీప్తిన్
అజనాభుని భక్తి మిగిలి
విజయముతా ధరణి యేలె వేయేండ్లెలమిన్||

క. కాలము గడచెడు క్రమగతి
లీలగదా దైవమాయ లేరైరి సుతుల్
యేలగ ప్రభుడే లేడని
మేలని యా సూర్యదేవు మేలుగ కొలిచెన్॥

క. కులదేవత సూర్యుడపుడు
ఇలనేలగ యొక్క బిడ్డ యింపుగ నొసగెన్
ఇలయాతడె ధరథుడుగ
ఇలనేలెను వేలయేండ్లు యింపుగనెంతోన్॥

క. ఇనుమిడి సుతులకునై యత
డెని యేనియు దైవపూజ లెలమిని జేసిన్
జనివచ్చియు సురలోకము
పనిజేసెను పుత్రమేష్టి బడయగ సుతులన్॥

క. జనవరు బిడ్డలు నల్వురు
ఇనకుల దీప్తికి మెరుగులు యెంతయు దిద్దన్
జనవరుడా శ్రీరాముడు
తనుగా కృతికాంతుడయ్యె తథ్యము వినగన్॥

కృతికర్త వంశవర్ణనము

క. వేధకు తలక్రిందులుగా
గాధలు నేర్పంగ జాలు గణనీయమునై
గోదావరి తీరము అల
వేధాయుధ సేవ్యమాన వేత్తల నెలవౌ॥

క. ఆకరమై ధీశక్తికి
ప్రాకటముగ కవితలందు ప్రాభవ రీతుల్
ఏకములై యోగఫణితి
సాకల్యమునై నియోగ సంగతి వెలయున్॥

క. సశ్రీభరమై
కరుణాయుత దైవయోగ కమనీయమునై
పురపాలక వర్గమగుచు
వరలెన్ అట '**మండపాక**' వంశము తిరమై॥

క. యోగము తలక్రిందులు కాన్
భోగము లెల్లయును వీడి భూసుర శ్రేష్ఠుల్
సాగిరి గోదావరి విడి
ఏగెను అల"నంగరాజు" యొప్పితగతుడై||

క. ఉత్తరమొగమై బరగుచు
పెత్తన్దారీ తలముల పెద్దల నెల్లన్
మెత్తని మాటల వినుచును
సత్తమెఱిగి కొంచు బోవ సమ్మతి తోడన్||

క. పున్నెము కొలదీ అనుచును
మన్నె జమీందారు వారి మాడ్గుల పరమౌ
పన్నిరు సీమల నొకటౌ
ఎన్నికయా 'మేడివాడ' యేగగ నంతన్||

క. పేదల ధనికుల కొకటిగ
మేదురమౌ 'గొర్లె' కుల సమీకరుడంతన్
సాదరమౌ మాటలతో
ఆదరి 'మరుపాక' గ్రామ మాశ్రయపరుపన్||

ప్రకాశరాయుడు గారి ద్వితీయ సంతతి. భార్య ఎలమంచిలి కోరుమిల్లి వారి పిల్ల.

క. ఇరువురు తనయుల లోనను
వరలెన్వీరాజు వర్య వర్ధనుడెంతన్
సరిసరి రెండవయాతడు
సరిగా విను జోగిరాజు సదయుడు వినగన్||

క. పరిణయమాడిరి యిర్వురు
కరుణామయి రేచ్చిపాటి కాంతను ఒకరున్
మరియా రెండవ అనుజుడు
వరనాయకి కల్సిపూడి వంశపు లేమన్||

క. గణితీయందున వ్రాతను
గణనీయుడు వీరరాజు కరిణీకమునన్
మణియని పేరును పొందెను
ఫణిశాపము పుత్రసంతు పాయకనుండెన్||

వీర్రాజు గారి దత్తవంశక్రమము

క. సూర్య ప్రకాశమని విన
ఆర్యోక్తిగ తాత పేరు అవనిని తిరమై
పర్యాలోకన పరుడయి
కార్యము లొడగూర్చు కొంచు గారవమొప్పన్||

క. చదివెను మెట్రిక్ వరకును
చదివెను మరి చదువులెన్నొ చదువుల గురువౌ
మదిగల కోర్కెల సరియౌ
పథమున మెలగుచును అంతపాటవ ఫణితిన్||

క. పెండిలి జేసిరి తగునని
కొండలు యా 'పైడిపాల' గ్రామపు బిడ్డన్
కొండగ దలచిన పలువురు
దండిగ ఆ పూళ్ళ వంశ తన్విని వేడ్కన్||

క. గణనీయ సత్యనారా
యణమ్మ పతియాదరణను యామెకు సాటౌ
అణకువ వినయము కలిగిన
గణనీయులు కొందరుండ్రు గారవబుద్ధిన్||

క. పెద్దల సేవకు చెప్పుము
అద్ధిర ఆ మామగారి అచ్చపు బిడ్డై
చద్ధిని దినకనె పూజకు
ఒద్ధికతో పనుల దీర్చి యొప్పెను పెదై ్ద||

క. ఇద్ధరి యొద్ధిక తనమున
పెద్దలు పిన్నలు పలువురు పేరిన భక్తిన్
సుద్ధము 'ఒడ్డాదం'తయు
పద్ధతిగా గురువులంచు బాయని ప్రేమన్||

క. గురిదవిలిన గురువరులని
నరనాయకి గణము లెల్ల నమ్మిక కొలువన్
సరిగా 'పోస్టు'ను జరుపుచు (పోస్టుమాస్టర్)
పరిపరిగా చెప్పుకొనగ ప్రాభవమొప్పన్||

క. తగుగా సంతతి బడసిరి
మగ ఆడలు ఆరు మూడు మాన్యులు యిలలో
తగియుండగ ఒకరికొకరు
మగబిడ్డలు పులులు అనగ మన్నన తోడన్||

క. అచ్యుతరామయ వీర్రా
జెచ్చులు మరి జోగిరాజు జెంటయు వరుసన్
మెచ్చగ బంగార్రాజును
ఇచ్చతొ రామాఖ్యవర్యులింపగు కొమరుల్||

క. జోగమ సీతమ వెంకమ
భోగులు ఆ కూతుత్రయము భూసుత మాట్కిన్
గము లొలికెడి మగువలు
సాగుచునున్నారు వారి సంపద కొలదిన్||

క. కార్యా కార్య ధురీణుడ
నార్యుడ వీర్రాజు పౌత్రు, నారాయ్ణాంబా
సూర్య ప్రకాశ తనయుడ
పర్యాలోకన చతురుడ పదవిధ గుంభన్||

క. అందము లొలుకగ కందము
గ్రంథంబంతయు పదగతి కమ్మని తెనుగున్
సంధులు వ్యాకరణాదులు
బంధంబులు చక్కజేసి పలికెద గాకన్||

షష్ట్యంతములు

క. శ్రీకర శుభకర దాయికి
ప్రాకట మౌదివ్య భవ్య ప్రాభవ గుణికిన్
సాకేతు పురాధిపుకున్
లోకోత్తమ పూజనీయ లోకజ్ఞునకున్॥

క. దాయికి శుభప్రదాయికి
మాయా పరికల్పనాఢ్య మాయావహుకున్
బాయని తేజోరాశికి
ధీయుతు రామాఖ్యవర్య తేజోనిధికిన్॥

క. సర్వాకార పరేతకు
నిర్వికార సమాధినేత నిశ్చల ప్రభుకున్
దుర్వార రాక్షసాంతకు
సర్వే సర్వత్రయుండు సర్వజ్ఞునకున్॥

క. సనకాది మునీంద్రస్తుత
వినతాసుతు వీపు నెక్కు విశ్వంభరుకున్
జననాయక నాయకమణి
కనకాచల పాలకునకు కామిత ప్రదుకున్॥

క. ద్యోతకు లక్ష్మీధవునకు
నేతకు దాతకు త్రిభువన నేతకు ధాత్రీ
ఆతత శక్తుల హర్తకు
నిత్యకు సత్యకు నిహపర నిఖిలాధవుకున్॥

అభ్యుదయ పరంపరాభివృద్ధి సిద్ధర్థంబుగా ఉపలక్షించి నే రచింప బూనిన కందరామాయణ కావ్యమునకు కథాక్రమమం బెట్టి దనిన –

దశరధ కాండ

శ్రీకర ధరధ భూధవు
ప్రాకటమౌ ముద్దు తనయ ప్రాభవ రామా!
ఓ కౌసల్యాగర్భిత
లోకజ్ఞుడ వాదిదేవ లోకోత్త నృపా!

క. అలత్రేతా యుగకాలము
నిల ధరధ నాముడొక్కడిన కులప్రభుడౌ
అలవౌనతనికి పది ది
క్కులకును రధము నడుపుటయు కొదువే మనగా||

క. కలిగిన భార్యలు ముప్వురు
కలుగరు బిడ్డలు ముదిమియు కడలుకొనంగా
కలకల మతియౌ నారా
జలమంత్రి పురోహిత మతి ఝల్లన పలికెన్||

క. దేవాసుర యుద్ధమునకు
దేవేంద్రుని పిలుపు వచ్చె ధీరత తెలియన్
పోవగనేదో వేదన
భావము తోచెడి మది తన భావము వేరౌ||

క. పుత్రుగన్న వాడె పూజ్యు డు
పుత్రుడైన యతం డవని నపూజుడు కదా
మిత్రులెందరైన మరియా
పుత్రుతో సాటౌ దురెయిల పున్నెముదనరన్||

క. పుత్రుగన్న గాదె పుణ్యము
పుత్రుల బడయ నేరకిట్లు పుట్టుటయేలా!
పుత్రుల కొఱకై వగచుచును
పుత్రులెఱుగక యుండి నాదు పుట్టువు చెల్లన్||

క. ముని పుంగవు శాపము, నే
వినినది మొదలుగ మనమున విదితము కాదో
మనుమని పుత్రకుడవునై
వినమేపెద్దల కినుకయు విజ్ఞత వరమౌ||

క. దేవాసుర యుద్ధమునకు
పోవగ నేమౌనొయనుచు పోవగవలయున్
వేవేగమె మరలగనౌ
ఆవేదన తోడగూడి యద్భుత రణమౌ||

క. దేవాసుర యుద్ధమునకు
దేవా! మీ తోడగూడి తేజము మీరన్
సేవాసక్తియు కలదౌ
కేవల కైకేయి కొకతెకే తగురాగా||

క. దేవాసుర యుద్ధములో
దైవాంశగల థరథుని ధైర్యము తెలియన్
దేవాదానవులబ్బుర
పోవునటుల రథము త్రిప్ప పూవులు గుఱిసెన్||

క. శరవేగము గతిమీరుచు
అరదము దేదీప్య మానయద్భుత తేజో
వరవిడి వలె మెరయగనౌ
ఒరిపిడి చేజారె శీల యొక్కటి అంతన్||

క. వేలిడి చక్రము నాపెన్
వేలంబడి కారె రక్త పేరౌధారల్
వేలన్నడియెను కైకయు
వేలుపులే వరుస వచ్చి వేవేల్పొగడన్||

క. జయజయ నాదము పుట్టెన్
జయజయ థరథు సతికల జగములు పొగడన్
దయవరముల రెంటి నొసగె
జయకాంతుడు థరథ పతి జనములు పొగడన్||

క. వేడగ నాకేది కొదువ
వేడెద మరియొక్క మారు వేరొ విధమొ
వేడెద సరియేగభువికి
వేడెద మీకెల్ల జయము వీడగ మాకొ||

క. జయముతొ జయకాంతను కే
కయ కన్యను వెంటబెట్టుక విజయశ్రీతో
జయజయ నాదము లెగయ, వి
జయము దనర వచ్చె రాజు జయమొ పురికిన్||

క. సంతోషము ఎల్లెడలను
ఎంతోయనగా దనరెను యెంతో యెంతో
కొంతయు దనరదు తనలో
చింతే తోచెను థరథు చిత్తము లోనన్||

క. వేదవిదుల రావించియు
సాదర మేర్పడ యశోవిశాలుడు పలికెన్
అందరి సమ్మతిపై నే
నేదో జన్నము జరుపగ నెంచితి విధిగాన్||

క. పలికిరి యందరు నొకపై
కలదుగ చేయగను పుత్ర కామేష్ఠియు వే
కలుగగ కొమరులు నల్వురు
కలకాలము వర్ధిలంగ కమనీయమునై||

క. కపిలముని యాశ్రమంబున
విపినంబుల నున్న వాని విజ్ఞత పురుషున్
జపనియతు ఋష్యశృంఙ్గున్
అపుడే తేవంగ బంపె నందరు కోరన్||

ఋష్యశృం గు ని వృత్తాంతము

క. భండన తపోమహితుడు వి
భండకముని తా త్రిలోక భాజన కర, ను
ద్దండ తపము జేయగ, ను
ద్దండ దివిజ పతియు బంపె దానప్సరలన్||

క. తళతళకాంతులు ఒలుకగ
మిళమిళ మెఱయుచును దేవ మేళములంతన్
ఝళఝుళ రవ్వల మ్రోతలు
గళగళ లాడంగ నాఁడ్రి కవ్వింపంగాన్||

క. సురపతి నానతి పైకొని
తిరముగ కూర్చున్న మౌని దేవర యెదుటన్
సురలో కాంగన లాడ
న్కరగెన్డ ృ తరజపమును కారెను ద్రవమై||

క. కరగిన ద్రావము తృణముల
విరివిగ పడగా మృగములు బెరుకన్నోటన్
తిరముగ యేర్పడె గర్భము
సరిసరి నుదయించె బిడ్డ శృంగము తోడన్||

క. శృంగము గలయా బిడ్డను
భృంగము మాదిరి పొదుగుచు వచ్చెన్మని యు
త్సుంగము లింపొదలారన్
శృంగుడు పెరిగెను యడవుల శృంగారముగాన్||

క. వేదములు చదివె వేదిగ
వేధయయి నిలచె ఋషికుల వేదుడు కాగన్
సాధన చేయుఁ తానై
సాధించెన్నకతు విధులను సాంతము జేయన్||

క. అడవుల వనముల నుండుట
ఒడయడు తెలియడు జనపదులుండెడి చోటుల్
కడు చోద్యము లతని కతలు
నడయాడెడి తెఱగు లెల్ల నవ్వోలికించున్||

క. కట్టుట తెలియడు బట్టలు
అట్టిటు లాడుట యనునది అసలేమదియో
జుట్టులు ముడుచుట గూడను
ఎట్టలొ తెలియడు సుజనుడు యెంతయు వింతౌ||

క. స్నానము పానము సంధ్యయు
మౌనము జపమును తపమును మానడు కుడుచున్
భానుని జూచిన రోజున
కానని రోజున కుడువడు కామిత మొప్పన్‌||

క. సత్యము శౌచము శాంతము
నిత్యము జరుపుచును యతడు నిర్మల మతియై
ముత్యము బోలిన మనసుతొ
సత్యము తానాచరించు సర్వము దెలిసిన్‌||

క. కాలము మారెను క్రమగతి
కాలవిధి స్నహము లెల్ల కటకటపడులా
మూలల మూలల నడువగ
మూలము మాడెను కరువయి మూడేడులలోన్‌||

ఆ. చిన్కులేక బోడు చిగురింపబోవదు
వృష్టి లేక జీవ సృష్టిగాదు
అనుచు దలచి థరథుడప్పుడె తెప్పించె
ఋష్యశృంగమౌని వృష్టి కొఱకు||

క. కాలిడి నాడో లేదో
కాలాగురు మేఘు వృష్టి కామిత మొప్పన్‌
చాలగ గురిసె న్భువిపై
చాలాకాలమున కగుచు సర్వము పొం గ న్‌||

క. శాంత యను కాంత దెప్పిం
చంతఃపుర ప్రాంగణమున శాస్త్రము లొప్పన్‌
అంతఃపుర కూతురుగా
వింతగ గైకొనియె రాజు విభుధులు వలుకన్‌||

క. శాంతకును ఋష్యశృంగుతొ
సాంతము జేయించె పెండ్లి సర్వులు మెచ్చన్‌
సంతోషము చేకురె నిటు
అంతయు జేజేపలికిరి అర్థము దీరన్‌||

పుత్రకామేష్టి జరుపుట

క. ఋషిశృంగమౌని తడయక
కృషికుల దెప్పించి వార్ల కృత్యములివిగా
విషయా విషయములరయుచు
ధిషణము వహియించి యుండె దీక్షామతియై||

క. బంగరు నాగటి కొనతో
రంగైన ధరాతలమును రాజసమొప్పన్
అంగైన వృషభ రాజము
లంగలు కొల్చుచును దున్ని లక్షణమరయన్||

క. తలము సరిజేసి గోవుల
నిలయము గావించి కొద్ది నిద్రల వెనుకన్
కలయంప్ల జల్లి కొన్నిటి
వెలయించియు ముగ్గు పెట్టి వేదము యొప్పన్||

క. వేల్పించెను హోమములను
కల్పించియు గ్రహగృహములు కల్పోక్తవిధిన్
నిల్పించెను యజన ఘటము
సల్పేన్కామేష్టి యజము సాంతము కాగన్||

క. విజ్ఞుల యానతి గైకొని
యజ్ఞమునకు పూనుకొనిన యంతనె రాజున్
యజ్ఞవిధి ననుసరింపగ
నాజ్ఞలు చాటింపబడియె నలుదిశలందున్||

క. వేదోచ్చారణ తోడుత
వేదిక వేయించి రంత భేరులు మ్రోగన్
దేదీప్యంబగు వెల్గులు
మేదిని వెలుగంగ యొప్పె మెచ్చగ నెంతోన్||

క. పాటించియు రాజాజ్ఞన్
వాటంబుగ వెలయ నగరు బాగుగ సొబగుల్
దీటుంచి రెల్ల గడపలు
చాటించిన మరుక్షణంబ సంబరపడుచున్||

క. పురమెల్ల నొకటి యనగను
అరమర లేకనె తిరుగుచు యద్భుత మౌలా
తరతమ బేధము వదలియు
చరచర పనులెల్ల దీర్చి సదయుల తోడన్॥

క. రత్నాల కంబళీ లా
కత్న వెలసియుండు ననగ కన్నుల కింపౌ
యత్నము లన్నియును రహి, వి
నూత్నాలంకరణ జరిగె నోహోయనగాన్॥

క. సామంతులు వేలకొలది
సామంతంబుగను వస్తు సంచయములతో
సామంతంబులపైరా
సామంతంబై థరథ సదయుడు యొప్పెన్॥

క. వేదము చదివెడి వారలు
పేదలు ధనికులును యనెడి బేధము లేకన్
మేదిని గల పుణ్య జనులు
ఆదరముతో చూడవచ్చి అవధులు లేమిన్॥

క. వచ్చిన వారల కెల్లెడ
మచ్చిక మాటల వరుసన మన్నన చేయన్
హెచ్చగు విడుదుల గూర్చియు
పెచ్చగు విందులు గుడిపెను పెద్దగ నృపుడున్॥

క. దశ, శత, సహస్ర లక్షలు
దశలుగ, గో, భూ, కనకము, తద్ధయు ప్రీతిన్
దశ దానంబులు విరివిగ
విశదము చేయించె రాజు విజ్ఞుల కెల్లన్॥

క. దేవతలే దిగి వచ్చిరి
దీవనలే యిచ్చి చనగ తేజము లరయన్
తావక కొమరులు నల్వురు
పావన పురుషులు జగతిని ప్రభవింపంగాన్॥

క. హోమంబుతో మంత్రంబులు
సామంబుతో చేయుచుండ సజ్జనశ్రేణుల్
హేమంపు కలశ వెలువడె
కామంబీడేరెననగ కమనీయంబై||

క. బిడ్డల కొఱకా పురిగల
బిడ్డల కెల్లఱకును రాజు ప్రీతిగనెంతన్
విడ్డూరంబగు తీపుల
లడ్డూలను పంచి యిచ్చె లక్షల వరుసన్||

****

బాలకాండ

శ్రీ భూదేవాది జనుల
యీ భువి జన్మించిరన యేర్పడ జేయన్
నీ భుజ బల సందోహులు
శోభవహమైన దివ్య సోదరయుతుడా!

క. జననం బందిరి నల్వురు
దినమణి కులవర్ధనంబు దీప్తిత కీర్తుల్
అనుపమ నూతన వైభవ
తనూ విలసనముల నొప్పి ధన్యత వెలయన్||

క. హరి అవనిని రాముడుగా
సరిశేషుడు లక్ష్మణుండు సౌమ్యపు చరితుల్
వర శంఖము చక్రము తగ
భరత శత్రుఘ్నులును గాగ బరగిరి జగతిన్||

క. అభవుడు జననం బందగ
నిభమణి నింగిని వెలిగెను నిశ్చల దీప్తిన్
శుభమై గ్రహములు నిలిచెను
శుభము శుభంబనిరి బుధులు చూచినతోడన్||

క. మెల్లన వీచెను పవనుడు
జల్లని వర్షించె వాన జగతిని మీదన్
అల్లన మెఱిసెను గగనము
తెల్లని పూవులు గురిసిరి దేవతలంతన్||

క. పుత్రోదయ వేడుక శుభ
పత్రంబులు తీవులు విరిపంచిరి వేగన్
సత్రంబులు వేవేలుగ
విస్తంబుగ నడుప బడియె వీధులలోనన్||

క. దశ దానంబులు జేసిరి
విశదముగా పేరు వడ్డ విజ్ఞుల కెల్లన్
నిశచరు లబ్బుర పోవగ
దశదిశలును మారుమ్రోగ ధరధుపురిలోన్||

క. పనిగొని రావణువధకై
అనిశము చింతించి విష్ణుడతివతొబుట్టన్
వనముల తిరుగను సుదతితొ
అనుపమ రూపములు యెంతొ అనువని తలచెన్||

క. రావణ వధకై బుట్టుట
రాముడనెడి నామ మెంతొ రమ్యత దనరెన్
రమ్యత నాతని చరితము
రామాయణ మనగ బరగె రహి నిల లోనన్||

క. దనుజుల ద్రుంచుట కొఱకై
దనుజారిని కోరజనగ దైత్యులు తపసుల్
తనుజుల కొఱకై దశరధ
మనుజ విభుని కోర్కె దీర్ప మది దలచె హరిన్||

క. మునుతా కోరిన నెపమున
దనుజులుగా జనన మంది తామసవృత్తిన్
అనుజులుగా ముజ్జన్మలు
జననం బందగను వచ్చె జయవిజయులిలన్||

క. పనిగొని రాక్షస అనుజుల
ననిశము దరిజేర్పదలచి అంచిత లీలన్
కనిపెట్టి చూచుచును హరి
తన పనిగా వచ్చు వరకు తగ్గియు నుండెన్||

క. అజుడిచ్చిన వరదర్పత
అజహారుని భక్తి మిగుల అమితము కాగా
నిజమెఱుగరైరి దనుజులు
నిజమా హరిద్రుంపనెంచి నెమకుచు ఉండన్||

క. కృతయుగ జగతిని జరిగిన
గత చరితంబులు మరచియు క్రమ్మఱ దనుజుల్
అతులిత బలసంపన్నత
సతతము ద్వేషించి యుండ్రి సర్వేసు మదిన్||

క. అదనని బుట్టెను రాముడు
విదితము రావణు దునుమగ విశ్వములోనన్
ఎదురేమి లేకనుండగ
సదయత బ్రోవంగ దనుజ సాహస రిపులన్||

క. దనుజుల ద్రుంచుట కనువుగ
వానర రూపుల జగతిని వనముల లోనన్
జననము కండని దివిజుల
తనపని తా చూచుకొనగ తరలెన్భువికిన్||

క. పుత్రోత్సాహము పంచిరి
చిత్రము మరిలేదనంగ చిక్కస మెలమిన్
చిత్రంబుగ పొంగ్రి జనులు
పుత్రోదయ సంభవంబు ప్రభువరు కనుచున్||

క. బంగరు ఉయ్యల లూపిరి
రంగౌబాలుర నలువుర రాణుల తోడన్
నింగియు నేలయు నిండియు
పొంగులు పారెను వెలుగులు పున్నెము దనరన్||

క. రాజోపచార సముదయ
రాజరికపు ఠీవులెల్ల రాజిల్లదగన్
రాజిత కీర్తులు పెరిగిరి
రాజిల్లెన్దిశ లనంగ రహి మిగులంగాన్||

క. పెరిగిరి దాదుల యొడులలొ
అరిదిగదా క్రింద దిగుట అక్కజమేలా!
మురిపపు బిడ్డలు గారా
సర్వేశ్వరు అంశ కాదె సరిగా దెలియన్||

క. బుడి బుడి నడకలు నడచిరి
అడుగడుగున దాదులెల్ల అరమర గాయన్
వడి వడి పరుగులు దీయగ
తొడబడి విద్దెలు నెఱపిరి తోయజ నేత్రుల్॥

క. పలుకులు నేర్చిరి నల్వురు
చిలకల మాదిరి వడివడి చినచిన మాటల్
తల్లులు తండ్రియు దాదులు
వెల్లువలై ముదమలరగ వెచ్చగ నెంతో॥

క. చౌలోపనయన మాదిగ
కాలౌ గత విధుల నెల్ల గావించి తగన్
మేలౌ విద్యలు బఱుపగ
వీలుగ నునిచిరి గురువుల వేర్వేఱులు గాన్॥

క. విద్దెలు సర్వము నేర్చిరి
అద్దిర బాణము ధనువులు ఒద్దిక పట్టన్
శుద్ధముగా శాస్త్రంబులు
అద్ధిద్ధని చెప్పనేల అన్నియు జగతిన్॥

క. వింతల వింతల యాటలు
నెంతో పొందిక నలువురు నేర్పుతొ నాడన్
సంతసమింతింతన రా
దెంతంతయొ మనములందు యెంతని దెలుపన్॥

క. పున్నమి వెన్నెల రాముడు
మిన్నున చందురుని చూచి మిక్కిలి ఏడ్వన్
తిన్నని అద్దము లోపల
మన్నన అందించి యిచ్చి మంత్రి సుమంత్రుల్॥

క. అనయము బిడ్డల తోడనె
జనపతి థరథ విబుధుడు జరుపుచు దినముల్
వినమరచె రాచకార్యము
లెనయంగా మంత్రివరులె అన్నియు నెఱుపన్॥

క. ముప్పుర తల్లుల లోనను
ఎవ్వరో తమ తల్లి యనుచు నేర్పర లేకన్
ముప్పురు సాకుచు నుండగ
ఎవ్వరొ మరియెఱుగరైరి యే ఒక్కరుడున్॥

క. పెరిగిరి నలువురు కొమరులు
తిరముగ సరిపూర్ణ చంద్రు తీరున వారల్
అరమరలెరుగక తమలో
నెరపుచు వచ్చిరి నలువురు నిండిన ప్రేమన్॥

క. రథగజ తురగా రూఢత
విధముల నెల్లన్తెలసిరి విద్యల తోడన్
గుదిగా నేర్చిరి విద్దెలు
అధమము వదలక నొకటియు అరువది నాల్గున్॥

క. సరిగా చూచుచు వచ్చిరి
సరి సవతుల బిడ్డ నాకు సమమెట్లౌనా
మురిపపు బిడ్డడు వీడని
తరతమ బేధములు లేక తమలో ముగురున్॥

క. సుద్ధిగ పెరిగిరి నల్వురు
ముద్దుల బాలురు ఒకటిగ ముదమలరారన్
పెద్దలు పిన్నలు యౌనన
ఒద్దిగ ధరథు మనమున ఒక్కటితామై॥

క. ఉవ్విళ్లూరుచు మనమున
నవ్వులు చిందించు రాజు నయమున నెంతో
దవ్వుల జూచుచు నెదలో
పువ్వులుగా పెరుగుచున్న పుత్రుల గాంచిన్॥

క. కాలము నడువదు ఒకటిగ
మేలము లాడును నొకతఱి మేలో కీడో
కాలమె తెలియగ చెప్పెడు
మేలే కాగలదనెదరు మేదిని సుజనుల్॥

విశ్వామిత్ర ముని రాక

క. వచ్చెన్విశ్వామిత్రము
నచ్చెరు వందన్నలములు నయ్యోధ్యపురిన్
సచ్చరితుడు ధరధపతి
మచ్చిక నెదురేగి తెచ్చె మన్నన తోడన్||

క. స్వాగత పూజలు చేయుచు
రాగల కారణమెరుగను రాజిల్లంగాన్
కాగల విధులను నెఱపుచు
రాగము ఒలుకంగ బల్కె రాజిత ఋషియున్||

క. జన్నము కాచుట కొఱకై
అన్నను తమ్ముని ముదముతొ నసురుల ద్రుంపన్
మన్నన గొనిపో నిమ్మనె
సన్నుత మూర్తియు పలుకగ సంతస హృదుడై||

క. నిగమాగమ సంకీర్తన
లెగయంగా జోడు గూడి లక్ష్మణుతోడన్
రఘురాము వెంట బెట్టుకు
నగగిరిలోయల నడవుల నడచుచునుండన్||

క. ఎదురుగ వచ్చెడి కొండను
ఎదనూహించుచును నిలచి రినకుల తేజుల్
అదియొక రాక్షసిగాకెటు
కదలుచు రాగలదనుచును కరపదయుగళిన్||

క. ఎదురుగ జూచిన మౌనియు
సదయత మంత్రించి నేర్పె సకలాస్త్రంబుల్
అదనుగ బల అతి బలముల
విధములు వివరించి చెప్పె వేవేగముగాన్||

క. గురునానతి రఘువీరుడు
విరచెన్తాటకి ధనువున విహ్వల హృదియై
అరచెన్దచ్చుచు రాక్షసి
కరచరణంబులు విదల్చి గ్రక్కున యంతన్||

క. మాయా బలసంపన్నులు
మాయోపాయములు చేసి మౌనుల నెల్లన్
యేయే తావుల నున్నన్
న్యాయాన్యాయములు వీడినడయాడింపన్||

క. రఘువీరుల దరి జేర్చుకు
నిగమాగమ విధుల నెల్ల నెఱవేర్చుచు మే
లగు యాగము నెఱవేర్పగ
మిగులాయత్తములు గొన మించిన కోర్కెన్||

క. పనిగొని రాక్షస మూకలు
కనలుచు వే వేగ వచ్చి కయ్యము సాయన్
ఇనకులు లిర్వురు యంతట
ధనువులు గొని నిలచి దుంచ్రి దనుజుల నంతన్||

క. తాటకి దునిమిన పగతో
వాటముగా దాని సుతులు వచ్చిరి పోరన్
మేటి సుబాహున్ ద్రుంచిరి
గీటడగించియు మరీచు గెంటిరి దవులన్||

క. రక్షణ భారము గొని వా
రక్షయ తూణీరజాల మరి భీకరమై
కక్ష్యాంతరగతి పన్నిరు
పక్షములను కాచిరెంతొ పావన మతులై||

క. జన్నము తీరిన తోడనె
సన్నుత మూర్తుల కొలచుచు సామము నెంతో
పన్నగు గూడిన రాముని
మన్ననతో తే నగరుకు మాన్యుడు నడువన్||

అహల్యా శాపవిమోచనము

క. శతమఖు గూడిన పనిగా
గతములొ శపియించె సతిని గౌతముడిటుగా
సతివేడగ శాపాంతము
నుతరాముని పదము దాక నువిదగ మారన్||

క. గౌతమ ముని శాపోహతి
వింతగ రాయిగ నహల్య వెంటనె మారెన్
ఎంతోకాలము గడచెను
సంతోషంబున నడచుచు సమయము రావన్||

క. గుండ్రాళ్ళ మధ్య రాముడు
గుండ్రము తిర్గుచును వేగ కూరిమి తోడన్
గుండ్రని బండను పదమిడ
గుండ్రాతికి కాళ్లు వచ్చి గునగున లేచెన్ (సమస్య)||

అహల్య రాముని స్తుతించుట

క. రామా! రఘుకుల జలనిధి
సోమా! భీమా శివుశర శోధన శ్యామా
ధామా శితకర సుదతీ
భూమిజకై ధర వరలిన పూజిత కామా||

క. రామా! దనుజ విరామా!
కామా నీ పూజ సేయ కామిత మొప్పన్
సోమా రఘుకులభీమా
దేమారులు బ్రస్తుతింప విభుడవు నీవే||

క. ఎల్లర బ్రోచెడి వాడవు
ముల్లోకంబుల నిముడుట ముగ్ధత కాదా
ఎల్లరు నిన్నే గొలుతురు
తెల్లము గావెవ్వరికిల దేవుడవీవే||

క. సృష్టి స్థితి లయ కారుడ
స్రష్టకు మూలంబు నీవె సరిగా దెలియన్
సృష్టికి వెలుగిడు వాడవు
స్పష్టముగా దెలియ జెప్ప సామ్యము లేదే||

క. మిథిలకు చేరిరి సంజకు
మిథిలాధీసుడు జనకుడు మేధుర మతియై
అధికపు బ్రేమతొ వారిని
విధిగా నుండంగ గోరె విభవము వరకున్||

క. అదియే తగునని మునియును
విధినూహించియును యెంతొ విస్మయ హృదుడై
మిథిలేశుని బిడ్డ కథను
సదయుల కెరిగించె నిట్లు సమ్మతమలరన్॥

సీత జన్మ వృత్తాంతము

క. విధిచే రావణు అనుజుల
వధకై మరియొక్క మారు బాధలు పడగన్
పృధ్విని బుట్టియు సతికై
పదపడి తగులము బడయుట వలనని దలచెన్॥

క. వేదవతి పేర నవనికి
సాధన చేయగను తపము సాహసవృత్తిన్
బేధము వీడిన మనమున
వేదిగ లక్ష్మియు పదపడి వేగమె రాగన్॥

క. అసుర శ్రేష్ఠుడు రావణు
డసమానత దెగడి విష్ణు నధికపు ప్రీతిన్
కుసుమాయుధ వైరిగొలిచి
అసమానము లౌ వరములు అన్నియు బొందిన్॥

క. ఎదురేమి లేక నుండగ
నడయత ముట్టంగ నెంచి యతివల నొంటిన్
పదపడి తపమున నుండిన
సుదతిని ముట్టెను తగునని సాహసవృత్తిన్॥

క. కనలుచు భగ్గున మండుచు
కనుగొని రావణు చురచుర గ్రక్కున పలికెన్
వినునా పనిగా మడిసెదు
అనయము దలచుచును మదిని అధికపు గోర్కెన్॥

క. కనలుచు మ్రగ్గిన వేద్వతి
అనువుగ పూవున వొదిగెను అద్భుత మౌలా
వినమే ఉవిదల చరితలు
ఇనునైనను నడుప జాలు యీప్సిత గతులన్॥

క. దినమును పూజల కొఱకై
దనుజేశుడు పూలు గోయు ధన్యుడు యెంతో
దినమును కోటిగ శివులకు
అనుదినమును పూజ సల్పు అధిపులు గలరే||

క. రోజూ వలెనే పూలకు
రాజుతొ నేతెంచినారు రాక్షసులంతన్
యోజన పరిమిత వనముల
మోజుగ కనుపించె పూవు మోయగ బరువై||

క. మొగ్గర మధ్యంబు నడుమ
దగ్గరగా నొదిగి యున్న ధనమదిగాదే
ఎగ్గని గుసగుసలాడిరి
బిగ్గరగా పలుకరైరి ప్రభువుల యెదుటన్||

క. కులగురువుల రావించియు
శలవేమని యడిగినారు సభికుల యెదుటన్
కులమునకే ముప్పిదియని
కులగురువులు చెప్పినారు కూరిమి విడగన్||

క. లక్షణముల నూహించి, స
లక్షణముల పెట్టి దెచ్చి లక్ష్మిని యించిన్
ప్రేక్షక వీక్షణ మలరగ
కక్ష్యాంతరముల జలధిలొ గ్రక్కున విడువన్||

క. కాలగతి జరుగుచుండును
వేలగు మార్పులు జగతిని పేర్కొనవశమే
కాలమె తెలియగ జెప్పెడు
వీలగు తెఱగుల జనులకు విజ్ఞత చూడన్||

క. మిథిలా నాథుడు జనకుడు
విధియని యాగము జరుపను విబుధులు పలుకన్
పదిలముగా దున్న ధరణి
మెదిలెను పేటిక యొకటియు మెచ్చగ నెంతోన్||

క. పేటిక తెరచిన తోడనె
వాటముగా నిదురనున్న పాపను గనియున్
సాటౌ లక్ష్మికి సరియని
మేటిగ దలచుచును సీత మేదిని సుతనున్||

క. జనకుని సుతగా జానకి
అనుపమ తేజము లొలుకుచు యద్భుత కీర్తిన్
జనకుని యింటను పెరిగెను
తనియంగా పెండ్లి సేయ తలచెను విభుడున్||

సీతా స్వయంవరము

క. చాటించ్రి స్వయంవరమును
మేటులు యెవరైన గాని మీటగ ధనువున్
బోటిని సీతయు నిచ్చియు
వాటముగా పెండ్లి జేయ బ్రాభవ మొప్పన్||

క. వచ్చిరి నానా దేశపు
సచ్చరితపు రాజులెల్ల సంధింపన్గాన్
మెచ్చియు సీతను యెంతో
ముచ్చట దీరగ కొనగను మోహతకుదురన్||

క. లంకాధీసుడు వచ్చియు
బింకముగా ధనువుపట్టి బిత్తర పోవన్
జంకిరి యెల్లరు నృపులును
పొంకము లడగెను తమకని పూర్తిగ తెలియన్||

క. మనమున గుండెను జనకుడు
తనయకు పెండ్లెట్టులౌనొ తనదే తప్పొ
జనవరు లెల్లరు పొగడగ
ధనువును రాముడు విరిచెను ధన్యత నొందన్||

క. సంతస మందిరి జనములు
వింతగ నెంతయు జనకులు విందులు సాయన్
అంతయు దెలిపెను మునివరు
డంతట జాటిరి శుభములు అయ్యోధ్యపురిన్||

సీతాకళ్యాణము

క. సీతాకల్యాణోత్సవ
మెంతో వైభవ మనగను మేదిని మీదన్
సంతోషంబున జేయగ
యెంతో యత్నము జరిపిరి యేమని పొగడన్||

క. జనకుని తమ్ముల బిడ్డలు
జానకి గూడియు నలువురు జాణల వరుసన్
జానకి మరుదుల కీయను
జనకుడు తలపెట్టినంత జనములు మెచ్చన్||

క. రారాజుల వియ్యంబులు
పోరాటములైన గాని పూనిక తోడన్
ఈ రాజ్యము ఆరాజ్యము
స్వారాజ్యము పొందినటుల సాగును భువిలో||

క. ఈ పౌరులు ఆ పౌరులు
ఈ పురమును ఆ పురమును యీనిన రీతిన్
సాపేక్షతొ గూడిరపుడు
ఏ పక్షము యెరుగకుండ ఏకము అగుటన్||

క. రథగజ తురగారూఢత
పధికుల వేవేలు గూడి పట్టణమంతన్
అధికపు ద్రోవల నడచిరి
విధిగా జనకునిపురముకు వేవేగముగాన్||

క. సీతారాముల పెండిలి
చేతోమోదము జరుగను చేరిరి యెల్లర్
సంతస మందియు దివిజులు
ఏ తరులై కుసుమ వృష్ఠి యెంతయు గురియన్||

క. ముదమందుచు జనకుని సుత
మదగజ యానంబు తోడ మౌనము తోడన్
ఎదగల రాముని జూచుచు
హృదయంబున నిడెను మాల హృదయము పొంగన్||

క. మెండుగ భువనము లన్నియు
పండెను సీతా రఘుకుల పావను పెండ్లిన్
కండ్లతొ చూచిన వేడుక
పండుగుగా త్రిభువనములు బరగిరి యెల్లన్||

ఇది శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ విబుధజన విధేయ వడ్డాది పుర వాసి మౌద్గల్యస గోత్రార్వేల నియోగి మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశ సత్యనారాయణాంబా తనూ భవ పటుతర మహనీయ వాదా వాచా కవిత్వ రచనా గణిత తార్కిక చతుర చినజోగిరాజు నామధేయ ప్రణీతంబైన కందరామాయణ కావ్యము నందలి దశరథ, బాలకాండలు

అయోధ్యకాండ

పరశురాముని రాక

శ్రీ భూజనితా శితకర
శోభావహ పుష్ప ధామ శోభిత కామా
నీ భుజ బలసంధానన
శంభుని విల్విరిగె నౌర సాహసరామా||

క. పరశువు దాల్చిన రాముడు
పరుగులు దీయుచును వచ్చి పనిగొని రామున్
బెరుకుము యిదె కోదండము
విరిచితి వట శివుని ధనువు వేడుక వొడమన్||

క. కరమున గొని కోదండము
వరరాముని దర్పమెల్ల వాంఛితమొప్పన్
నరవరుడా రఘురాముడు
ధరనందరు తన్ను పొగడ ధన్యత గొనియెన్||

క. వత్సరములు పండ్రెండును
నుత్సుకతో నరిగెనంత నూర్ధ్వ ృత మౌచున్
ఉత్సుక పట్టము రాముకు
హెత్సా వేడుక జరుపగ యేర్పాట్టరుపన్||

కైక వరములు కోరుట

క. మును తా దాచిన వరముల
పనిగొని కోరంగ మంద్ర పాపపు బుద్ధిన్
అనువుగ మంత్రాలోచన
వినిపింపగ కోరె కైక విధియును గూడెన్||

క. పదునాల్గేడులు రాముడు
పదపడినడవుల దిరుగగ పలికెను మొదటన్
తుదగా భరతుకు పట్టము
ముదమున కోరంగ రాజు మూర్ఛితుడయ్యెన్||

క. వివరము దెలిసిన రాముడు
అవిరళమని తండ్రియాజ్ఞ యరిగెన్కానన్
సవినయత లక్ష్మణుడునూ
ధవు వెంబడి సీత గూడ తరలిరి యంతన్॥

సీతారామ లక్ష్మణులడవికి నేగుట

క. నారలు ధరియించి నడువ
వారల వెంబడి జనములు వారిధి గాగన్
భోరున నేడ్చుచు నర్గిరి
నేరరు పలుకంగ వేరు నేరము అగుటన్॥

క. సత్య వచనాధురీణత
నత్యంతము నేల రాముడడవికి పోవన్
సత్యము కళదప్పె పురము
ముత్యము పోనాడి యున్న ముక్కర దోచిన్॥

క. విలపించిరి పురజనములు
విలవిల లాడుచును యెంతొ వింతగ తమలో
కలతలు యెరుగని వారలు
కలతకు లోభమె వనరని కలగిన మతులై॥

క. సత్యము శౌచము ధర్మము
నిత్యము దానాచరించు నిర్మల హృదుడై
సత్యము గాపాడి కులము
నిత్యోన్నతి నొందజేయ నేగెన్ వనికిన్॥

క. సీతారాములు లక్ష్మణు
లే తరులై వనికి నడువ నెండిన మది సా
కేత జనావళి పురి బా
హ్యాంతర వనసీమ దవ్వు నరిగిరి వెనుకన్॥

క. రాముని యానతి మరలిరి
యేమియు కానని తెఱగున యేడ్చుచు పురికిన్
రాముడు లేనట్టి పురము

సోముడు లేనట్టి రాత్రి శోభల దోపన్‌||

క. చేరన్‌ శృంగి పురీ దరి
సారంగుడు గుహుడు వచ్చి సాకేతు స శ్రీ
చారణ దూళిన్‌ గడిగెను
కారణమే మౌనొ నోడ కాంతేయగునో||

క. గుహు పూజలు గొని రాముడు
బహుభంగుల దృప్తినొంది పావని గంగన్‌
మహిసుత లక్ష్మణ సహితము
మహిమొన్నతి గొల్చి జనియె మౌనుల గొలువన్‌||

క. గంగోత్తరులై నట ముని
సంగములన్గూడి రంత సదయులు మౌనుల్‌
బొంగుచు రాముని బొగడియు
సంగతి విని యడవులంట సాచిరి వారిన్‌||

క. ఎరుగడు భరతుడు యేమియు
అరిగెను మాతా మహు గృహమా తరివేడ్కన్‌
బరగెడు దినములు తెలియక
సరగున యింటికి మరలగ సంశయమగుడున్‌||

క. పనిగొని పిలువంగ పనుప
పని యేమని తన హృదయము పరిపరిపోవన్‌
వినిపింప నడిగె రధికుల
వినిపింపగ నేర రాజ్ఞ విభుని విధంబున్‌||

క. పురిదరి జేరుచు నుండగ
పరిజనములు ఒకరొకరుగ పైపై దొలగన్‌
కరచరణంబులు వడకెను
భరతునకా తెఱగుజూడ భయమాయెమదిన్‌||

క. యెవ్వరి నేమని యడుగును
దవ్వులుగా నేగు చుండ్రి ద్వారపు భటులున్‌
సవ్వడి లేకను మందిర
మవ్విధ ముండంగ జూచి మతి చలియింపన్‌||

క. అడుగులు తడబడనడచుచు
దడదడ లాడంగ గుండె ధైర్యము లేమిన్
నెడ నెడ జూడ్కులు సడలగ
నడచెను ముందుకు వడివడి నడువగ లేకన్‌||

క. కనియెన్తల్లిని ఒంటిగ
వినియెన్బాధవు మరణము విహ్వల హృదితో
కనలుచు దిక్కెన్దల్లిని
తననెంతో దిట్టుకొనియె దానట లేమిన్‌||

క. అనునించను పెదతల్లుల
వినయంబున యేగెనంత విశదము చేయన్
వనవాసము చేయు కొఱకు
పనిగొని తా అన్న బదులు పయనింపన్గాన్‌||

క. మృతకర్మలు పరిపూర్తిగ
వెతనిండిన మనసు తోడ వేగమెదీర్చెన్
నుతగుణ భాతృడు భరతుడు
వెతలే కతలై మిగిలెను వెండియు నతడున్‌||

క. రాముని గొనితే నరిగెను
సామంతులు తన్ను గొలువ సాగెను వనికిన్
రాముని జాడల నరయుచు
వేమరు రాముని దలచుచు వేవేగముగాన్‌||

క. తమ్ముని దల్లుల జూచుచు
అమ్మో నా జనకుడంచు నక్కున యేడ్చెన్
తమ్ముడు వచ్చిన పనివిని
పొమ్మని సెలవిచ్చి బంపె పొక్కుచు నెంతో||

క. తన బదులుగ పాదుకలను
తను వచ్చెడి నంత దనుక తధ్యము రాజౌ
వినుమిదె నీ పదయానతి
పనులన్నియు నడుపుజుందు ప్రతినిధి తానై||

క. నందిగ్రామము నందున
పొందికగా మౌనియట్లు పోడిమిలేకన్
వందన మిడి పాదుకలకు
అందర బాలించె భరతుడభిమత మొప్పన్||

క. భరతుడు యేగిన తదుపరి
శరణాగత వత్సలుండు చారణ విదుడై
యరిగెను దండాటవికిని
చరియింపగ భీతి గొల్పు చాలగనెంతో||

క. శరభంగాగస్త్య ప్లవ
చరణు భరద్వాజ మౌని సామజ ముఖ్యుల్
గురుతుగ భజియించి పలుక
వరకోదండంబు గొనియు వనములలోనన్||

క. నడచుచు గడచిరి వనముల
నెడనెడ కొండల వరుసల నెక్కుచు దిగుచున్
యడనెడ మృగముల దెగడుచు
సుడి వడివడి చిత్రకూట శృంగము జేరన్||

క. చిత్రములౌ కూటము తమి
పత్ర ఫలాదుల దినుచును పావన మతులై
మిత్రతనుండిన మౌనులు
చిత్రముగా రాము జేరి సేవించి తగన్||

క. శరభంగాగస్త్యులు యిడ
అరిదౌ యింద్రాస్త్ర ఖడ్గమక్షయ తూణుల్
సరగున రాముడు గొనియెను
ఖరదూషణులయు విరాధు కంఠము ద్రుంపన్||

క. రాక్షస బాధలు వినిచిరి
రక్షణ చేయంగ వేడి రాముని బొగడిన్
లక్ష్మణ సీతా సహితుని
"పకక్షులుగా ఉంటిమనిరి" బాధలు పడుచున్||

క. రాముడు గొనియెన్ప తినను
వేమరు జింతింప నేల వేగపు గతితో
నేమరి రాక్షస మూకల
సామద మడగింప నెంచె సదయత వెలయన్ ||

క. రావణు సోదరి శూర్పణ
ఖా వనముల దిర్గుచుండు కామిత మతియై
వావిరిగా నరుల దినును
పావనుడౌ రాముజూచి ప్రణయము మీరన్||

క. చక్కని వనితగ మారియు
టక్కులు జేయుచును వచ్చి తాకన్రామున్
వెక్కసపడి రఘురాముడు
మక్కువ గొన్నట్లు పలికె మన్నన జేయన్||

క. చక్కని వాడును నాపై
ప్రక్కనె నున్నాడు పొమ్ము పనిగొని నీకై
గ్రక్కున పెండ్లౌ నీకును
మక్కువ దీర్పంగ జేయు మాన్యుడు వాడే||

క. బోటియు లక్ష్మణు జేరన్
వాటముగా కనులు మూసి వడినొక వ్రేటన్
సూటిగ ముక్కుంజెవులును
గోటితొ దునిమిన విధముగ కోసిన యంతన్||

క. కుయ్యో మొఱ్ఱో యనుచును
చయ్యన బోయినది లంక చాలగ నేడ్వన్
నొయ్యగ జేయగ రామున్
నెయ్యముగా పలికెనంత నేర్పుతొ కినుకన్||

క. కని సోదరి కల రూపము
కనలిన మతి తోడ లంక కధినాధుండా
వనచర రాక్షసి బొమ్మని
వనచర రాముని పదపడి వారణ జేయన్||

క. మునుదా కోరిన లక్ష్మియె
వనసీమల రాము వెంట పనిగొని దిరుగన్
మనమున నోర్వని వాడై
అనుపమ ప్రేమైక సీమ నందుట కొఱకై||

క. వేరే మార్గము లేమిన్
కోరిన్దే నరిగె సీత కోఱిక తోడన్
శ్రీరాముని జేర వెఱచి
ఆ రావణుడిట్లు దలచె ఆలోచించిన్||

క. రఘురామునిచే మడియక
అఘమౌ వేరొక్క చావు అవనిని యేలా
రఘురాముడు కోపింపక
నిఘజేయడు తన్ను దెగడ నిశ్చయ మనుచున్||

క. అన్నియు దెలిసిన వాడుగ
ఎన్నిక మదితోడ సీత నెత్తుకు రావన్
పన్నెను రాక్షస జాలము
అన్నియు సరియౌట తనకు ఆయువు తోడన్||

క. పంచెను మారీచు హరిణు
వంచింపగ సీత రాము వహ్వాయనగా
మించిన కోరిక యొడమగ
అంచితముగ కోరె సీత హరిణిన్దేవన్||

అరణ్యకాండ (దండకాటవి వర్ణన)

శ్రీరామా రఘురామా
తారామణి జనక జాత్మ తరుణీ ధనమా
ధీరోదాత్తుడ రిపుజన
మారణ కరద్యోత మాన మంగళకరమా!

క. మునుదైతేయులు పదపడి
అనిలో గైకొన్న తావు అనువుగ తమలో
వనచర భాగము దండుకు

పనిగొని పంచీయనతడు పాలింపంగాన్‌||

క. దండుని పాలిత దేశము
దండిగ కొండలు అడవులు తద్ధయు నెంతో
మెండగు వనచయ మృగములు
దండులుగా కల్గుటొప్పె దండాటవిగాన్‌||

క. వింధ్యాంతర దక్షిణ దిశ
వంధ్యము పోవన్నరులకు వారణ కాగన్‌
సంధ్యా సమయము దాటిన్‌
నింద్యము ఆ దవుల కేగ నిక్కము భీతిన్‌||

క. శుండాలంబుల బట్టియు
నిండిన తమకపు పులుగుల నేలంగొట్టిన్‌
వండకనె నెమలి మ్రింగును
దండాటవి గల మృగముల దండుడు దినమున్‌||

క. మానస మెంతయు కలగెడు
కానన మందునను గూడ కామిత మొదవన్‌
నానామృగపక్షి వి
తానంబులు మురియగ గడు ధృతి నెగడు నిలన్‌||

క. పావనమౌ జలధారలు
వావిరిగా కురియుచుండు పెచ్చగు విధముల్‌
తోవలు తెన్నులు తెలియక
నేవేవో గుర్తు లిడుదురేమర కుండన్‌||

క. ఫల వృక్షంబుల ఫలములు
పులకితమౌ తావులొసగు పూపొదరిండ్లున్‌
కిలకిల పక్షుల కూతలు
సెలయేండ్లతో గూడియున్న సీమలు కొన్నిన్‌||

క. అడనెడ యాటవి జనములు
విడివిడిగా కాంచనగును వెక్కస సొబగుల్‌
సడివిడి పారులు దీతురు
విడివేటల వెంటలారు వీరులు శూరుల్‌||

క. గొఱ్ఱలు గొఱ్ఱెలు బఱ్ఱెలు
గుఱ్ఱంబులు గుములు గూడు గుర్వుర కిటులున్
మిఱ్ఱుగ బలిసిన యెనుములు
అఱ్ఱులు త్రిప్పంగ లేక అరచుచు నుండన్||

క. దిక్కులు పిక్కటిలంగన్
ఒక్కొక్కెడ గూడి పోరు ఓడు కొలందిన్
మిక్కుటమౌ బల సంపద
అక్కడె చూడంగనగును అద్భుత మెంతోన్||

క. నింగికి నంకెడు మ్రాకులు
నింగిని నేలను కొలచగ నెదిగిన తీవల్
వంగిన ఫలభర వెదురుల
సంగతి నేమని దెలుపుదు సామ్యము లేమిన్||

క. కంటక మయమౌ పొదలతొ
కంటికి జొర వీలుగాని కానన రీతుల్
మింటికి నంటిన పుట్టలు
వింటికి యెడ మీయనట్టి వెదురుంబొదలున్||

క. నానా నేకపు మడువులు
కానన మందునను గలవు కమ్మని జలముల్
వేనకు వేలుగ పూవులు
వానాకాలపు సొబగును విరివిగ దెల్పన్||

క. హంసలు బాతులు కొంగలు
మాంసాహారపు పులుగులు మనములు నిండన్
హింసాహింసలు దెలియవు
హంసలె తూండ్ల దిను పరమహంసల బోలిన్||

క. ముత్తెము బోలిన జలములు
మిత్తియ యీ తనువులనుచు మేదిని దెల్పున్
సత్తెము గూడిన దెల్లను
ముత్తెపు చినుకట్లు వెలయు మూఢత వీడన్||

క. లలితములౌ జలచయముల
మిలమిల లాడుచును యీడు మీనులు పెక్కుల్
కిలకిల లాడుచు నుండును
లలితములౌ పక్షిచయము లావనిలోనన్‌||

క. రక్కసి మూకల నెలవది
వెక్కసమౌ బ్రతుకు లచట వేరేమియనన్‌
ఒక్కనికి వీలుపడదు
రక్కసి బాధలు దొలుపగ రారెవ్వరుడున్‌||

క. ఖరదూషణు లాదిగ గల
నరభక్షక రాక్షసాద్లు నలుబదివేలౌ
సరియొక్కరు వేయేన్గుల
విరియంగా జాలు బలము వివరములేలా||

క. కలరా దండాటవిలో
గలజీవుల నెల్లదినుచు కనికరమేమిన్‌
తెలియని వారలు తిరముగ
తెలియగ జాలరు నిజమును తెలియన్‌ జెప్పన్‌||

క. దినముకు నూరగు జీవుల
దినగను నిండెడి కడుపుల దీటగు దేహుల్‌
అనయము పోరుంగోరుదు
రనిజేయందేవు గూడి అహముతొ యెంతో||

క. రాముని లక్ష్మణు జూచియు
ఏమా యీ బుడుతలనుచు యేమేమొమరిన్‌
వేమారులు జింతించియు
దామోదరు ద్రుంప నెంచి తమకపు బుద్ధిన్‌||

క. కాలము దరియై రాగను
బలమెంతయు యున్నగాని బలహీనుడగున్‌
కాలముతోడై రాగను
చలమెంతయు పొంగివచ్చు జయమైయుండన్‌||

క. కాలము చాలగ వారలు
చాలగ కోపించి రాము చాలగ కినిసిన్
బిలబిల ద్రుంచెను వారల
అలరాక్షస బాధలుడిగె ఆ వనమందున్||

క. పంచవటీ తీరంబున
మంచెలపై సాలవైచె మాన్యుడు యెంతో
సంచిత తోడై లక్ష్మణు
డంచితముగ సీత రాములడవిని నుండన్||

కాంచన పార్శ్వ మృగము రాక

క. రాక్షస మాయలు రాజీ
వాక్షుండు మరచె రహినట పద్మాక్షియుతా
లక్ష్మణు సేవా పరతత
లక్ష్మింపగ వేరు యేమి లక్ష్మితొ నుండిన్||

క. గవ్వలు పాచిక లాడుచు
గువ్వల మాదిరి యిరువురు గూటిలొ యెంతన్
నవ్వుచు కేరుచునుండిరి
ఎవ్వగ లేకనె దినములు యెంతయు గడుపన్||

క. పనిగట్టుకు సాపేక్షత
అను జన్ముడు లక్ష్మణుండు అన్నకు అండై
వనవాసాంతము దనుకను
తను మానెను నిద్రహార తమకపు వృత్తుల్||

క. ఫలభక్ష్యంబులు జలములు
తలనొప్పగ దెచ్చి యిచ్చు వావిరి కాగన్
అల సీతయు రాముండును
తలమందున కాలు వెట్టు తరుణము లేకన్||

క. వచ్చె నైత్యక దినమది
మచ్చునకైనను కనబడి మాటల గడుపన్
వచ్చెడి బాపలు యేరిట

చెచ్చా యీ యడవి బ్రతుకు ఛీయనిపించెన్‌||

క. అదనని రావణుడరిగెను
విదితము జంగపు సొబగుతో విభూతి నొసల్‌
చదివిన వాడుగ కనపడ
పదిలముగా శాల ముందు ప్రత్యక్షము కాన్‌||

క. సరియగు వేళకు వచ్చెను
సరిసరియొక దేవరన్చు స్వాగత మొసగిన్‌
సరియాసనమిచ్చి పలికె
వర దేవర ఏమి నేర్చి పనిపడె చెపుడీ||

క. నేర్చినవి గలవు పెక్కులు
చెర్చించితి వేదచయము శ్రాద్ధము మొదలౌ
అర్చన గుర్వర్థము, యో
గార్చన, మను ధర్మము, తుదగా నౌషధియున్‌||

క. శ్రాద్ధము గూడను జరుపుట
పద్ధతి నెఱియంగ నడుప బాత్రులు మీరల్‌
శ్రాద్ధమున కేమి అర్హమొ
శ్రద్ధామతి రాముడడిగె శ్రాద్ధము ఉడుపన్‌||

క. దర్భలు దిలలు గలాయము
గర్భాంతర పిశితములును ఖడ్గమృగపు గో
గర్భాదులు శ్రేష్ఠములౌ
నిర్బంధము లేదుగాని నిజమూహింపన్‌||

క. కాంచగనౌ హిమ నగముల
కాంచన పార్శ్వ మృగ చయము కామిత మొప్పన్‌
సంచిత పున్నెము కాకెటు
కాంచన మృగ మిచట రావ కాంచగ నగునే

క. రంగా బంగరు మేనియ
శృంగమ్ముల వాడి జూడ శార్ఙ్గము బోలిన్‌
అంగములా మణిమయములు
అంగాంగపు సొబగు దోచు అద్భుత రీతుల్‌

క. ఇదిగో యిటకే వచ్చెను
పదిలముగా దెత్తు దీని పావన మదితో
యెదగల కోరిక నెఱపగ
యెదురేమియు లేక నుంట యీ భవమందున్

క. మృగమది యడ నెడ గెంతుచు
నగగిరి లోయల గడచుచు నడయాడింపన్
దుగదుగ గంతులు వేయగ
మృగి నేసెను వింటి కోల మృగమది గూలన్

క. "హా! లక్ష్మణ హా! సీతా
హా! లక్ష్మణ" యనుచు అరచి ఆ మృగమది తా
నేలం గూలెను ఆ రా
ముల పద సన్నిధి కలకల మొదవుచు మదిలోన్

క. ఆ మాటలు విని సీతయు
వే మారులు హెచ్చరించె పేరిన భీతిన్
పొమ్మాయని తన మరిదిని
నమ్మిక వీడిన మనమున నాతియ నెంతోన్

క. అమ్మా! నీ కేల భయము
రమ్మని తమ్ముని బిలచుట రామునికేలా
నమ్ము నీ శృతులు కలలు
నెమ్మది నీ వుండు మనుచు నెమ్మది బల్కన్||

క. అనుమానించియు లక్ష్మణు
వినరానట్టుల బలుకగ వేసరినతడున్
"అనుభవమొందెద విదెత
న్నని నందుల కన్నుబల్కె" నాతి వినంగన్||

క. మృగిదేనరుగగ రాముడు
మృగ నేత్రియు భీతి జెంది ముందుకు నడువన్
పగదీర్చగ నిజరూపము
తగజూపగ రావణుండు తరుణియు భీతిన్||

క. ధరపై గూలెను ధరణిజ
ధర తోడనె పెల్లగించి ధరణిజ గొని భీ
కర రావణుడేగెను త
న్నెరిగించు కొనుచు నటగల నిలయుల కెల్లన్‌||

క. పుష్పక మెగసెను పైపై
భాష్పము లొలుకుచును సీత భీతిచె వడకెన్‌
పుష్పము బోలిన వదనము
భాష్పము లొలుకంగ నేల బాధల నెగడెన్‌||

క. జనకజ యేడ్చుచు దలచెను
జనకుని, రాఘవు, మరిదిని, జననిని, మామన్‌
వినరానంతటి స్వరమున
అనగూడని మాటలంటి నపుడా మరిదిన్‌||

క. పాపపు మాటల ఫలమిది
వాపోవగ నేమి ఫలము వావిరి గాగన్‌
తప్పదు నవ మాసపు చెఱ
అప్పటి దనుకను యెటులనొ అలమట జెందన్‌||

క. స్త్రీకథమము చెఱలుండుట
ఏ కఠినపు శిక్ష లైన యీ భువియందున్‌
ఏకములై దొఱకొన్నను
వీకొన గల్గుట సులభము భేషైయుండున్‌||

క. పొక్కుచు పెక్కుగ సొక్కుచు
నొక్కొక్కెడ నేడ్చి యేడ్చి నూర్పు దొలంగిన్‌
దిక్కులు జూచుచు అటునిటు
ఇక్కత తెలుపంగ రాముఁ యెవరని తలచన్‌||

క. పొక్కుట వినిన జటాయువు
ఒక్కుమ్మడి అడ్డు వచ్చి ఓ రావణ! నీ
స్రుక్కణగింతును నిలుమని
ఎక్కడ గొనిపోద్వు నీమె నెవ్వడ వౌదో||

క. అసువులపై యాసగలదొ
వెసదెల్పుము నీదు తెఱగు విశదము గాగన్
అసురశ్రేష్ఠుడు రావణు
డసహాయుడు నీదు ముందు అసువులు గొనగాన్॥

క. అసువుల నెలవులు వరుసన
వెసదెలుపను, పక్షములనె విశదము పక్షిన్
అసుర శ్రేష్ఠుడు నఖమని
దెస పల్కెను నిజము దాచి భీతియు బొందిన్॥

క. నఖముల జీల్చన్ రావణు
నఖముల దాకన్ విసురున నభ సీమలలో
అఖిలము దానై యెగురగ
సుఖముగ తాద్రుంచె రెక్క సూక్ష్మము గాగన్॥

క. పక్షము గూల జటాయువు
రక్షణ జేయన్ జనకజ రాముని దనుకన్
పక్షికి వరమిచ్చె బ్రతుక
సాక్షిగ తెలుపన్ తన కథ సాకల్యముగాన్॥

క. రాముడు సౌమిత్రియు రా
ఏమియు కానంగ లేక యేమని తెలియన్
భూమిని ఏమైనదియును
ఏమేమోయన్చు దలచిరేమో యనుచున్॥

క. అంతయు వింతగ తోచెను
ఎంతెంత వేచి చూడ యే యెడ వెతుకన్
సుంతయు తెలియగ నేరక
పొంతల దరులను జలముల పొక్కుచు వెదుకన్॥

క. హా సీతా! హా జానకి
ఏ సరసుల బారి స్రుక్కి యెంతని మిగులన్
వేసరి యలమట జెందెదు
నీ సరి నాకెట్లు గల్గు నీ భవమందున్॥

క. జనకజ కొఱకై దిగులుతొ
ఇనకుల తేజులు యిరువురు యే యెడ అనకన్
అనయము పొక్కుచు తమలో
వన నది లోయల దరులను పనిగొని వెదుకన్||

క. అడవులు గడచుచు వారలు
ఒడిలియు బడుగగు జటాయువు గనియు పలుకన్
అడుగులు తడబడ నడచుచు
వడియంతిమ పల్కు బల్కె నవనిజ తెఱగున్||

క. దడదడలాడగ గుండెలు
వడివ్రేటుకు నేల బడ్డ వనజము పోల్కిన్
అడుగులు తడబడ రాముడు
సుడిదిరిగెడు దూది బోగ సుమమై యుండెన్||

క. లక్ష్మణుడండగ నుండుట
లక్ష్మిని తాదెచ్చు కొనుటె లక్ష్యముగాగన్
పక్షికి నెరపియు క్రియలను
లక్ష్మణుడూ తగ నడచెను లక్ష్మిని దేవన్||

కబంధుడు

క. సుందర బాహు ద్వయముతొ క
బంధుడు దినమున కొక తరి పట్టిన దెల్లన్
విందుగ గైకొనుచుండును
బందుడు నేరడు విడుచుట వావిరియగుటన్||

క. సుందరరాముని లక్ష్మణు
బంధంబు బట్టినాడు బాహుల తోడన్
బంధంబును తెగగొట్టి క
బంధుని బంపిరి యమపురి బంధువు కాగన్||

క. చాలా కాలము నడచిరి
చాలగ చాలగ వెదకుచు చాతురి కొలదిన్
మేలౌ ప్రాంతము లెల్లను

కాలాకాలము లెరుగక గడచుచు వారల్‌||

క. పంపాతీరము నందున
పెంపుతొ రాముని దలచుచు పెక్కురు శబరుల్‌
సొంపగు రాముని కథలను
పొంపిరి పో చెప్పు కొండ్రు పోడిమి మిగులన్‌||

క. శబరని కలదొక సుదతియు
విభదంబున కొలది దయ్యు విజ్ఞత చేతన్‌
శబరుల కెల్లన్‌ దొడ్డది
అభవుని కతలనె పలుకుచు ఔననిపించున్‌||

క. రాముని జూచుచు తడవుగ
రామా రామా యనుచును రాముని మరలన్‌
వేమారులు పిలచి పిలచు
రామునె జూచుచు నిరతము రహి మిగులంగాన్‌||

క. మునుతా నోచిన నోమని
ఎనలేనంతటి మనసుతొ యెంతయు బొంగిన్‌
అనయము రాముని వెంబడి
వినయతతో మాటలాడు విజ్ఞత దోపన్‌||

క. తల్లిగ తా బాధపడుచు
నుల్లము నందునను జేర్చి నూరట గూర్చిన్‌
సల్లాపంబుల దేర్చియు
పల్లవముల నీడ లంట పావనునుంచిన్‌||

క. జలముల గడిగియు పదములు
నెలతుక పూజలు జరిపియు నేర్చిన కొలదిన్‌
ఫలములదా మొదట కొఱికి
ఫలముల నొసగెన్‌ రఘుకుల భానుడు తినగన్‌||

పంపాసరోవర వర్ణనము

క. పంపా సొగసరి సరసిని
యింపుగ జలకంబు లాడి యొప్పిత గతుడై
పంపాసొంపుల గనుచును

ఇంపారెడు సీత దలచి యెంతయు పొక్కెన్‌||

క. సరసీ నిర్మల తేజము
అరయంగా సీత బోలె ఆ పద్మములున్‌
నెర జానకి మోము దనరె
అరమోడ్చిన కన్నులట్లు అందలి మీనుల్‌||

క. చూపుల దవ్వో జలదరి
ఏ పుగ పెర్గున్న యట్టి యింపగు మ్రాకుల్‌
పూపొదరిండ్లలొ పులుగులు
చూపుల కింపొచు దనరె సోయగమందన్‌||

క. హంసలు బాతులు కొంగలు
కాసారాంతపు దవులను కామిత మొదవన్‌
హింసాహింసల తములము
హాసంబై కనుల చెలువు హాయనిపించున్‌||

క. కెరటపుటుయ్యెల లూగెడి
నెరహంసల రాజఠీవి నేమని బోల్పన్‌
నెరజాణలు సయ్యాటల
విరివెన్నెల లూగు కొమ్మ విధమని దోచున్‌||

****

కిష్కింధ కాండ

శ్రీకర శుభకర రామా!
ఆకరమౌ నీల మేఘ అద్భుత శ్యామా!
ఆ కపిరాజంజని సుతు
లీ కరణిన్ గూడియుండ్రు యిహ పరిపాలా!

క. ఋషిమూకల నెలవౌటను
ఋషిమాకంబనగ బరగె ఋషికులమెల్లన్
కృషి సల్పుచు నుందురచట
మిషగా నుండెను నెలవ నిమిషవరు మహిమన్||

క. అనిమిషునొక్కని నిచ్చట
పనిగొని బాధింప వాలి పసితనమందున్
వినుమీ దనగిరి జొచ్చుట
కనలును నీ దేహ మంచు కసితో బల్కెన్||

క. దవ్వులనిను సన్నిభులిరు
సవ్వడి లేకనె నడచుచు చరచర మిగులన్
నవ్వొలి కించెడి వారలు
రివ్వున తమ దెసకు రా సుగ్రీవుడుయంతన్||

క. పంచగ కపికుల శ్రేష్ఠుని
అంచలు గాగంతు లిడుచునటునిటు పొంచిన్
కాంచగ యెవ్వరొ వారని
సంచితమౌ జన్మఫలము సాకేతుగనిన్||

క. రాముని లక్ష్మణు కన్గొని
వేమారులు గంతులిడుచు పేరిన భక్తిన్
రామా! రఘుకుల సోమా!
కామా! నీవార మమ్ము కావుము అనగాన్||

క. బాధలు పొడగని దీనత
మేదిని సుతకై వెదకుట మీదైయుండన్
గాథయు నంతను విని తమ
బాధలు గూడను దెలిపెను బంధము గూర్చన్||

క. సరిదెల్పెను సుగ్రీవుడు
సరి రాముతొ స్నేహముంట సామ్యము ఒకటౌ
తరి అగ్నితొ బాసలిడిరి
మరి బంధము వీడకుండ మాన్యత కాదే||

క. మునుతా దాచిన మూటను
వినయతతో తోడి తెచ్చి విశదము చూపన్
కనియెంతయు వారలపుడు
జనకజకై యెంత గానొ చాలగపొక్కిన్||

క. కాగల కార్యము మిగులగ
ధీగల ధీరులు నిరతము దీనతగుండన్
ఏ గతి కార్యము లొడబడు
సాగిన కార్యము లొడబడు సాహసఫణితిన్||

క. ధీరుడు వెఱువడు మఱి మే
ధుర్వణితి గను వెఱవులు తోడగు తోవల్
ధీరత తెగడగ ఎదిరిని
కార్యము సేకూరు వరకు కామితమొప్పన్||

క. కాగల పనికై దలచుచు
వేగిర పడుటయు తగునని ప్రేరణ చేయన్
సాగర పర్యంత దరుల
వేగురు కపులను బనుపగ వేవేగముగాన్||

క. కపినాథుడు సుగ్రీవుడు
కపికుల ప్రభువాలి బాధ కఠికపు భీతిన్
విపినాంతర వాసుడగుచు
జపియించుచు రాము కొఱకు జరిపెడు దినముల్||

క. ఇనకుల సోముల దరిజని
పనిచెడి తన యన్న వాలి పనిగా యిటుగా
అనయము భీతుల మగుచును
కనలుచు దాగుంటి మిచట కావుము అనగాన్||

క. ఇనకుల సోముడు అంతట
వినుమిదె మీ యన్న వార్ని దిగతుని జేతున్
అనగా సుగ్రీవుడపుడు
పనిగా నీ భామ వెదుక బంపెదననియెన్||

క. అనియున్ వాలికి యెదురై
అనిజేయుచునున్న వారి అర్ధపు బలమ
ప్పన్నజు గూడెడు ననుచున్
వినిపించె దదీయ మహిమ విభ్రమ మగుడున్||

క. మరియును బహుభంగుల మో
కరించె సత్తమెఱుగ రాము కభిమతమౌటన్
పెరుక న్దుందుభి కాయము
విరువన్మరి సప్త తాళి విశదము కాగన్||

క. సంగర మందున వారలు
అంగరఖా లొంటి దాల్చి యా కపివీరుల్
అంగములొకపై కవయగ
వెంగళిరాముడు తెలియడు వేర్వేరులుగాన్||

క. తొడచరుచుకు యికిలించుకు
మెడద్రిప్పుచు దండబట్టి మేదిని బడుచున్
పిడిగుద్దులు గుద్దుకొనుచు
దడదడలాడంగ మేను దద్దర బుట్టన్||

క. హొరాహొరిన్ బోరిరి
శూరాగ్రేసరు లిరువురు శూరత తోడన్
మర్మా మర్మము లెఱుగక
ఖర్మము ధర్మువకు తోడు కాగల దనుచున్||

క. గుర్తుగ నుండుట కొఱకై
వర్తుల కడియము తొడవుగ పనిగా దాల్పన్
కర్తవ్యంబును నెఱుపగ
ఆర్తత్రాణుడు మఱువక ఆతరి పలుకన్||

క. అట్టులె మెడ సుగ్రీవుడు
పెట్టుకు కంటెను తలపడ భీకరగతులన్
చెట్టును చాటుగ నుంచుకు
నెట్టను గురిచూచి వాల్చి నేలకుగూలన్॥

క. కొట్టను రాముడు తెలిసియు
దిట్టతనము లేక గాదు దీర్ఘగ ఆర్తిన్
ఎట్టులొ ధర్మపు సూక్ష్మపు
గుట్టులు తెలియగను జెప్పు గుణ పారీణ్ణన్॥

క. ధర్మాధర్మము లెఱుగడ?
ధర్మువు రాముడు జగతిని ధరధ సుతుడై
ధర్మము నిల్పుట కొఱకై
ఖర్మము తోడౌట బుట్టె ఖరులను ద్రుంచన్॥

క. కట్టెన్ ఇనుసుతు బట్టము
అట్టులె అంగదువరాజు అనుచున్ బలికెన్
కొట్టిరి జేజే రాముకు
పట్టుగ జానకి వెదుకగ పట్టిరి ప్రతినన్॥

వర్షఋతు వర్ణనము

క. ఉష్ణత్కాలము మారెడు
గ్రీష్మపు తాపములుడుగగ క్రేంకులు ఆడన్
కుష్మత్ పవనుడు చెలగగ
కూష్మాండము గూలునట్లు గుర్వర గతులన్॥

క. నింగిని మేఘము లురుముచు
పొంగుచు వర్షింప జలధి పొంగెడుననగా
పొంగుచు పారెడు నదములు
నింగియు నేలయు చిమరగ నెమ్మెయుండన్॥

క. శ్రావణ భాద్రపదంబుల
త్రోవలలో నున్నయట్టి తృణచయమెల్లన్
ప్రోవులుగా కూడి పెరుగు
గోవులు బళ్ళెలు బలియగ కోతల కనువై॥

క. జలధుల ఝషముల మిళమిళ
కలువగు కన్నెకు తళతళ కాకర మగుచున్
జలజల వర్షింప జలధి
తులలేనట్టుల పృథివియు తూగుచు పండన్||

క. ఆకాశంబున మేఘుడు
వ్యాకోచము చెంది దిశల వ్యాపించుటయున్
ఏకత్వంబున గగనము
చీకటితో క్రమ్మగొనును శ్రేవణి గురియన్||

క. మండూకంబుల కప్పల
దండుల బెకబెక రవములు దద్దర పెట్టున్
మెండుగ జలధులు నిండును
ఎండిన పిదపన్ కనివిన మేమై పోవున్?

క. చాతక తోషిత వర్షము
ఆతతమై చెలగి రాగ హర్షము జగతిన్
ఏ తరులై చూచు జనులు
ఏ తాలకు కట్లు విప్పి యేగెదరిండ్లన్||

క. తుంపర తెంపర గాగన్
పెంపొందుచు హెచ్చి హెచ్చి భీకర వృష్టిన్
వొంపుల వొంపుల జల్లుల
నింపింపుదు చెర్వు లెల్ల నీ దగు రాకన్||

క. కర్షక హర్షపు చెలుడవు
వర్షింపగ నీదు రాక వర్షింపగ నే
హర్షం బొందెద మనమున
యీర్ష్యాసూయలు యెరుగవు యీ భువి గురియన్||

క. పండుగు లన్నియు వచ్చెడు
నిండుగ నీ రాక తోడ నిండును గాదుల్
పండును భువనము లెల్లెడ
మెండుగ వర్షింప వాన మేదిని మీదన్||

క. మూలల మూలల గొడుగులు
మూలము లందలి గొడుగులు భూజములగుచున్
వేలకు వేలుగ దెలువడు
నేలయునింగియు పదునయి నీ రాకడతోన్‌||

క. బీజము లంకురమయ్యెడు
భూజము లందలి మొదళులు మోడులులోనౌ
సాజల గర్భిత తూడులు
వేజని జగతిని వెలువడు వేవేగముగాన్‌||

వానరులు సీతను వెదుకబోవుట

క. ఆకును మ్రాకును వదలక
వేకువతో జాడలరయు తేరిన కపులన్‌
సాకేతు సతిన్వేదుకగ
వేకువనే బొమ్మటనుచు వేయగ ఆనన్‌||

క. గిరినగ తరులత వనరుల
విరితోటల పొన్నమావి వెదురుంబొదలున్‌
కరి కిటి సింహపు గుహలను
మరి నానా నేకపు మృగమయమగు తావుల్‌||

క. అంతట వెదుకంబంపెను
నింతల తోవల తెఱగుల వేర్వేరు దిశల్‌
పొంతలు పుంతలు డొంకలు
ఎంతెంతని జెప్పనేల ఎల్లెడ తావుల్‌||

క. వేనకు వేలౌ కపులను
కానలలో నున్న యట్టి కాదగు వనరుల్‌
బోనలలో నున్న మరియు
కోనలలో నున్న యట్టి కోయపు గూడుల్‌||

క. కొండలు కోనలు అడవులు
నిండగు వనములు గడచుచు నేర్చిన కొలదిన్‌
బండల వరుసల దాటుచు
పండోకాయో దినుచును పడ్తూ లేస్తూన్‌||

క. అంగద జాంబవ దాదుల
సంగతితో గూడి హనుమ సాహసుడేగెన్
పొంగుచు జానకి తమ మా
తం గననెంతయు చరచర దక్షిణ దిశకున్||

క. హనుమకు యిచ్చెన్ అంగుళి
అనువుగ చూపన్ గురుతుగ ఆ జనకజకున్
వినిపింపుము మాదు తెఱగు
అనువుగ మాటాడి రమ్ము ఆప్తుడవనుచున్||

క. సుగ్రీవాజ్ఞగ వానర
ఉగ్రులు యెంతయు పదపడి యుద్ధతి నేగిన్
వ్యగ్రులుగా తిరిగి జనరు
ఉగ్రుడు సుగ్రీవుకడను ఉండెడు భీతిన్||

క. ప్రగ్గుచు వెదకుచు రావన్
వెగ్గలురై అలసిసొలసి బెగ్గిలి ప్రాభా
మొగ్గర మందున కపికుల
మగ్గలముగ గూలబడిరి అంజని సుతుతోన్||

క. సీతన్ గానమి చింతిలి
యెంతన్మది భీతిలి చనకెభ్భంగినిగా
వింత మనుచు ప్రాయోప
స్థితులగుటయె ఒప్పని మొనసిరి తమలోన్||

క. సంపాతిని గని మదిభయ
సంపాదిత హృదయులగుచు జాలగదలచిన్
చంపెను కైకిటు "థరథు"
చంపె "జటాయున్", మనలను, జనకజ, రామున్||

క. అనుచున్ పలుకగ తమలో
వినుచున్ సంపాతి నడచి వివరము అరసిన్
పనిచెన్ వారల ముందుకు
వినిపించియు సీత జాడ విహ్వల హృదితోన్||

సంపాతి వృత్తాంతము

క. సంపాతి జటాయువు లిరు
పెంపొందిన పక్షి జాతి భీకర వేగా
సంపన్నులు త్రేతాయుగి
యింపుతొ మానవ అనుజత హెచ్చిన వారల్||

క. దశరథ అనుజిత గూడిన
విశదపు ధీరులు దనుజుల భీకర త్రోవల్
విశదము గాగను ఎదిరిచి
యశమందిన శూర జాతి యిహపరమగుడున్||

క. శతయోజన వారిధిగని
అతి సాహస కార్యమనుచు ఆ కపివీరుల్
నుతగుణరాముని కార్యము
స్తుతియింపుచు చేయువాడు శూరుడు ఎవడో?

క. అంగదుడేగెద గాకని
సంగోరుగ పలికి పలికె సంశయుడగుచున్
పొంగుచు గెంతియు వచ్చుట
యింగితముగ జెప్పజాల నేనని పలుకన్||

క. తమలో తామై వరుసన
తమ సత్త్వంబులు పలుకుచు తగ్గుచు రావన్
సమయజ్ఞుడు జాంబవతుడు
సమయంబని పొగడి హనుమ సత్వము పెంపన్||

****

సుందరకాండ

శ్రీరామం జయ రామం
పారాయణు వాయునంద్ను ప్రాభవరామా!
వేరే నామము లేరా
శ్రీరామా నీదు పేరె శ్రీనిడి బ్రోచున్||

క. పెరిగెను గగనము పొడవున
హరివామనుడెదిగినట్లు అక్కజ పడులా
సరిరారెవ్వరు యనగను
విరిపొంగుచు లంక కురుక వేగపుగతితోన్||

చంద్రోదయ వర్ణనము

క. రవి హస్తాద్రిని క్రుంగగ
అవిరళముగ చంద్రబింబ మంబర వీధిన్
నవశోభల పూర్ణ కళల
శివు ధవళిమ తన్ను జేరశిత శీతలతన్||

క. నింగిని సోముడు పొడమగ
పొంగుచు వికసిత కలువలు పున్నమిగాగన్
తొంగుచు వెన్నెల ఆటల
సంగతి తుమ్మెద మొగళుల జరుపుచు నుండన్||

క. నింగిని సోముడు వొడమగ
పొంగుచు వారాశి నలలు పూనిక లేవన్
తొంగుచు నింగికి ఎగసెడు
సంగతి సాగర తళతళ సారుచు నుండన్||

క. శితశోభల వారాశిని
శతశోభల తనదు జూడ సాగుచురావన్
శతయోజన పర్యంతము
జతగాడెవడంచు మదిని సంశయుడగుచున్||

క. రాక్షస మాయలొ యనుచును
అక్షయ తేజుడు కపివరు డనిశము దలచిన్
తీక్షణ దృక్కులు బరపుచు
వీక్షణతో నేగుచుండె భీకర గతితోన్॥

క. పలికిరి సాగర మైనా
కులు చరితార్థతమౌత కోవిదు సేవల్
ఇలరాముని కార్యమగుత
కులధీరుల దివ్య సేవ కూరిమి పలుకన్॥

క. కాలూనియు మైనాకుని
పై లాలనతో కడలుని ప్రేమాస్పదుడై
వాలంబెత్తియు మరలను
లీలంబై కెగసి ఉరియె లీలగ లంకన్॥

క. గగనాంతర్గతి నేగుచు
నొగి రాక్షసి సురస నోట నొదిగిన వాడై
తగ కర్ణ రంధ్రి వెలువడి
దిగి వచ్చియు లంక దారి తిరముగ నేగెన్॥

క. సింహిక యనియెడి రాక్షసి
సింహాకృతి దాల్చి హనుమసింహుని దాకన్
సింహద్వయమై బోర నృ
సింహుండయి హనుమ దనుజ సింహిక దునిమెన్॥

క. లంకను గాచేటి దనుజ
లంకిణి పసిగట్టి యడ్డె ప్లవగాధీశున్
పొంకంబుడుపగనా తరి
లంకిణి త్రోవిచ్చి చచ్చె లంకకు బోవన్॥

క. పున్నమి వెన్నెల కాగన్
అన్నియు స్పష్టత కనుపడ అంతట వెదకన్
పన్నుగ కుదిరిన దినమని
సన్నుత మూర్తియు దలచెను సరిగా కుదురన్||

లంకాపుర వర్ణనము

క. లంకన్జొచ్చియు హనుమడు
సంకోచింపుచు పురిగనె సంభ్రమగుడున్
ఇంకో అమరావతిగా
కింకిది యెటు పొగడ దగునొ యెంతయు మిగులన్||

క. ఒకపై భవు విష్ణుపురము
లొకతక్కెట తూగలేవు ఒద్ధిక తూచన్
ఒకటొక్కటి పోల్పదరమె
సకలము తెల్పంగ వేరు సరిలేదనగాన్||

క. సప్తప్రాకారాదిత ని
క్షిప్తంబై ముజ్జగ దనుజేంద్రుని లంకా
గుప్తిత సామ్రాజ్య మహిమ
ప్రాప్తింపగ నేరి తరము ప్రాభవ ఫణితిన్||

క. లక్కా పట్టణ నిపుణత
తక్కుంగానెంచరాదు తథ్యము అలకా
లెక్కకు సరియగు రీతిని
మక్కువ నిర్మింప జేసె మయుచే మిగులన్||

క. యోజన పరిమిత త్రోవలు
సాజల యంత్రపు వెలుగులు సాగెడు వరుసల్
సాజములై కనుపళ్ఱెడు
ముజ్జగముల జూడ లంక ముగ్ధత కాదే||

క. నానా వర్ణిత సౌధలు
నానా విధ కుడ్యసరులు నాణ్యత సొబగుల్
నానావిత పూదోటలు
నానా నేకపు వరుసలు నడకల త్రోవల్||

క. పదునాలుగు భువనంబుల
నొదిగుండిన రత్నచయము నూర్జిత బలుడై
పది దిక్కుల సకలంబును
పదిలముగా గూర్చి లంక పాలన జేయన్॥

క. పుష్పకమొక్కెడ గనె న
స్పష్టత బంధింప బడిన శనియుంగనియెన్
అష్టదిశాధీశుల గనె
నిష్టతో తమ తమ పనులలొ నిర్వర్తిల్లన్॥

క. రథగజ తురగాది చయము
అధమాధమ మొక్క కోటి అమరిన వరుసల్
అధిపులు వేవేలు దనుజ
అధిపుని సభ ప్రాంగణంబు అవధన చేయన్॥

పుష్పకవిమాన వర్ణనము

క. రెక్కలు గలదియు మరి పెం
పెక్కు కొలది పెరుగునట్టి వేగపు గతియున్
ఒక్కుమ్మడి లేచి దిగుట
కక్కడికక్కడె తలపగ అక్కజమగుచున్॥

క. మనసిజ భావము కొలదియు
అనుమానము లేకపోవు యశనము లేకన్
కనుమూసిన లోపలనే
మనసౌ తావుల దరిజను మాన్యత కాదే॥

క. ముక్తి పథంబున జను స
ద్భక్తి కొలది జీవకోటి భవ్యత కొలచిన్
వ్యక్తుల వ్యక్తులుగా గొన
శక్తిగలది దివ్య భవ్య సంగతి గూర్చన్॥

హనుమంతుడు సీతను వెదకుట

క. సీతా మాతం గనకటు
ఆ తా వీతా వనకను ఆ తరి లంకన్
చేతో మోదిత హృదుడై
ఆతుర పరుడై వెదకుచు అచ్చపుభక్తిన్||

క. సందులు గొందులు వెదకెను
ఇందిందని చెప్ప నేల యెల్లెడ తావుల్
సందియ మందక వరుసన
ఇందువదన సీత కొఱకు యింతయు యెంతన్||

క. మత్తిల ద్రావిన వారల
నెత్తురు నోటితొ పదపడి నేలను దొర్లిన్
నెత్తులు తలకొక రీతయి
సత్తువుగా త్రాగి నిద్ర సాగెడి వారిన్||

క. నానా విధ రుధిరంబుల
నానా విధ మాంసచయము నానా దినియున్
నానా తరు రసపానుల
నానా విధ రాక్షసత్వ నాధుల గనియెన్||

క. రాక్షసమూకల నడుమన
తీక్షణ నిద్రిత దనుజుల తెంపర నడుమన్
వీక్షణ లోకన వదనను
నిక్షిప్తంబైన భామ నేమని దలపన్||

క. కించిత్కోచన పరుడై
అంచిత రాముని దలచుచు ఆమెన్గనియెన్
సంచితమౌ రామ పదము
వంచనగా దలచి మొదట వానరు నోటన్||

క. వినికని "యెవ్వడ వీవనె"
కనలుచు దనుజుని బెడదని కర్కశపడుచున్
అనగా "హనుమను నే"నని
వినిపించియు రాము ముద్ర వినయతజూపెన్||

ఆంజనేయుడు సీతతో తన వృత్తాంతమును జెప్పుట

క. అంజని మాతా సుతుగా
కంజజు డిచ్చిన వరమున గాలికి బుడితిన్
కంజజు నంతటి యాయువు
భంజన గుణి నిజ జనకుగ ప్రభవిన వాడన్||

క. కుపితత గూర్చెను వాలము
శపియింపుగ అమ్మయమ్మ జాలగ దలచిన్
విపినాంతర వనసీమల
కపికుల మౌచును జగతిని గ్రాలగ మొదటన్||

క. వాలియు సుగ్రీవులుగా
వాలము తోడై బరగిరి వాసవ ఇనజజు
జ్వాలా సముద్భూతులునై
జాలముగా గాన బడెడు జగతిని లోనన్||

క. నా కగు మామలు వారలు
నా కంచెను ధీరతములు నాకగు వారల్
ఏకత్వము లేకినజుడు
సాకేతున్నరణు వేడె చంపగ వాలిన్||

క. గొట్టియు వాలిన్ రాముడు
గళ్ళెను పట్టము ఇనజుని పాలకుజేసిన్
అట్టిదె మీకై మమ్ములు
పట్టుగ పనిగొని వెదుకగ పంపుట యనగాన్||

సీత రాముని దలచి దుఃఖించుట

క. హా నాథా! రఘునాథా!
యీ నాటికి కాదె వింట మీ దగు వార్తల్
ఏ నాటి ఫలం బోయిది
యీ నాటికి కూడి వచ్చె యీతని వలనన్||

క. అనుచున్బొగడియు హనుమను
వినిపించగ కోరె రామ విభువరు త్రోవల్
పనుపున వచ్చిన వాడవు
తినిపింపగ యేమి లేదు తెరవేదనుచున్||

క. పండొక్కటి చే కొమ్మనె
నిండిన మనమున తినగను నెమ్మది తోడన్
దండిగ వనముల గూల్చగ
నుండుట తన పని కనువుగ నోపిన కొలదిన్||

రావణుడు సీత కడకు వచ్చి పోవుట

క. రావణు రాకయు వినరా
యే విధమో చూతమనుచు యెక్కెను తరువున్
కోవిద మూర్ఖుడు దనుజత
పోవిడ మాన్సంబు సీత పొక్కగ సేయన్||

క. ఆ మానిని కడకేగియు
వేమారులు కటువు బల్క విని విని పొక్కన్
యీమారని యీ మారని
కామాతురుడగుచు పల్క కాముకుడగుచున్||

సీత రావణునితో పల్కిన పల్కులు

క. మానిత మ్రౌమానిని యౌ
పూనిక తృణ కణము నొంటి పూనియు పలికెన్
ఆ నియతుని రామ విభుని
పూనిక శరణడిగి బతుకు పోడిమి మిగులున్||

క. మిత్రత్వంబును గోరుము
పుత్రాన్విత బంధు మిత్ర భూధన చయమున్
శస్త్రాస్త్రంబుల నడుమను
చిత్రంబుగ చావజేయ సేమమె నీకున్||

క. శరణని వేడుము రాఘవు
శరణాగత రక్షకుండు సర్వము గాయున్
పరమార్థము మఱచి యిటుల
నరవానర జాతి చేత నాశము గాకన్||

క. హరిమాయల దెలిసి యిటుల
విరిహరరూపిత దనుజత నిహరింపంగాన్
సరిసరి నీకే తెలియును
నరరాముని దర్పమెల్లననిలో బోరన్||

క. చెప్పించియు రాక్షసులచె
నొప్పింపగ నాజ్ఞ లిడియె మోపిన కొలదిన్
నప్పింపగ వలయు మనసు
త్రిప్పింపగ వలె తన దెస తిరముగ ననుచున్||

క. పలికెడు దనుజుల మొగమై
వలవల నేడ్వంగ జనకజ వలవలపడుచున్
మిలమిల కాంతులు జిలుకగ
తిలంకింపుచు వెనుదిఱిగి తేజములొలుకన్||

క. త్రిభువన పాలిత తేజుడు
విభవత దీపింప వచ్చి వెనుదిరి పోవన్
విబుధుడు అంజని తనయుడు
విభు రావణు విభ్రమంబు విజ్ఞత దలచెన్||

రాక్షస స్త్రీలు సీతను బెదరించుట

క. రావణుడేగిన పిమ్మట
"కావలె రావణు ముదితవు" కాకీలాగున్
యేవో మాటలు వినమని
కావలి గాచేటి దనుజ కాంతలు పలుకన్||

క. నానా వికృత వికారులు
కన్నులతో చూడలేము కనివిని యుండమ్
ఎన్నగ కాఱగు కూతలు
ఏ నోటను విన్నగాని యేవగు మాటల్||

రాక్షసాంగనలతో సీత పల్కుట

క. మానవ దానవ నీతులు
ఏ నళినికి ఆ నళినికి ఏర్పరుపబడెన్
దానవ తరుణులు మీరలు
మానవ కాంతకు పరువము మానము తగుగాన్||

క. ప్రాణము వీడెద గాకని
ప్రాణేశుని దలచి మదిని పాపపు మదితో
వేణిని మెడ జుట్టినపుడు
వేణీత్రయ నామధేయ (త్రిజట) వేగమె వచ్చెన్||

త్రిజట తన స్వప్నమును దెల్పి సీత నూరార్చుట

క. తా గాంచిన కల జెప్పెను
"రాగంటిని రామ విభుడు రావణు దునిమిన్
ఏగన్ పుష్పక మెక్కియు
పోగంటిని సీత తోడ పూవులు గురిసెన్"||

క. బలవన్మరణము పాపము
బలవంతపు చావు చేత భవ్యత చెడుగా
బలవంతుడు భగవంతుడు
బలవంతపు చావు తగదు బ్రహ్మకు నేనిన్||

క. ఆశాబద్ధము లోకము
ఆశలు రేకెత్త మనము ఆర్తియు తొలగున్
ఆశాజీవుడు ప్రగతికి
ఆశ్వాసాంతము ఒడబడు అర్పణ జేయన్||

క. అందరు బోయిన తదుపరి
తొందరగా చెట్టు దిగియు తోయజ ముఖితో
గొందల మొందకు మిదెనా
స్కందమ్మున జేర్చి జేర్తు కాకుత్సు కడన్||

క. ఇతరుల తాకుట గూడదు
పతితను కాకూడ దనుచు భామిని పలుకన్
అతి జెప్పగ నేలయనుచు
మతి దెప్పింతును యసురుల మదమడజేతున్||

హనుమంతుడు వనముల గూల్చుట

క. కాలము మూడెను లంకకు
కాలము మారెను తమకని కనపడు రీతిన్
వాలముతో చుట్టి విరచె
మేలిమిగా పెంచినట్టి మేలగు వనముల్||

క. లంకను నుండిన వనముల
కుంకటితో నూడ బెరికి కుప్పలు బోయన్
లంకాధీశుడు కుపితత
పొంకం బడగింప నాజ్ఞ పొక్కుచు నిచ్చెన్||

క. వానరు నొక్కని బట్టగ
వేనకు వేలైన దనుజ వీరులు రావన్
సేనను అంతను ఒక్కట
దీనంబుగ నేలగొట్టి తేజము జూపన్||

క. కనలుచు రావణుడంతట
అనునాయకు జంబుమాల్ని హనుమను బట్టన్
పనిచిన తద్బల సందో
హనచయముల నెల్ల దునిమె హనుమంతుడొగిన్||

క. హతముంజేయగ అక్షయ
సుతు అతి కోపంబున నిజసుతు ఇంద్రజితు
స్తుతి పాత్రుని ధీమంతుని
జెత గూర్చియు బహుబలంబు జెచ్చెర బంపన్||

క. వివిధాయుధ సామగ్రుల
చవి జూచియు ఉమ్మినటుల సగ త్రుళ్లింపన్
వివిధాయుధ యూధంబులు
భువి మీదన బడుచు నీళ్లె భూభరముడుగన్||

క. జితుడేసెన్ బ్రహ్మాస్త్రము
అతి తేజుడు తాత బ్రహ్మ అస్త్రంబునకున్
మతిమంతుడు సమయజ్ఞుడు
స్తుతియింపుచు పట్టబడియె సుంతయు వింతన్||

క. బంధితుదే రావణు సభ
బంధంబుల నూడ దెంచుఁ బ్రహ్మకు మ్రొక్కిన్
బంధంబుండుట మేలని
బంధువులా యుండవేడె బ్రహ్మాత్మజుఁజున్||

క. ఇహ పరసాధనె మనుజత
ఇహమొక్కఁటె రాక్షసత్వ మెంతయు దెలియన్
ఇహమును వీడుటె అమరము
మహిమానుష రాక్షసత్వమమరత వరుసన్||

క. వాలము మీరుగ గూర్చుకు
చాలగ ఉన్నత పదగతి జాగృతి తోడన్
మేలుగ రాముని బొగడియు
చాలగ రావణు దెగడుట చాలగ జూచిన్||

క. దూతను జంపుట తగదన
కోతికి వాలము పొడవున కూరిచి వలువల్
నేతుల నూనెల ముంచియు
ఆతత ముడుగంగ నిప్పు అంటింపుడనెన్||

క. గుడ్డలు చుట్టన్దమురిడి
గ్రుడ్డిగ దేవన్గబగబ గూడులు నొవ్వన్
దొడ్డగ బెంచుచు వాలము
విడ్డూరంబుగ కనపడ విడిచెన్పెంచన్||

క. నిప్పంటించియు విడువగ
నొప్పెట్టిన వాని పగిది నొదుగుచు బెదరిన్
అప్పటికప్పుడె గెంతుచు
చెప్పెదగాకంచు తోక చెరచెర త్రిప్పిన్||

క. ఆతతముడుగగ జేసెద
సాంతము చుట్టెట్టి ముట్ట సాంతము లంకా
న్వీత సౌధంబుల గాకని
వాతోద్ధతి మింటి కెగసె వాయుజుడంతన్||

క. లంకాపట్టణ మంతయు
పొంకాన్వీత సౌధ రాజ పోడిమి తరుగన్
బంకై మఱుగుచు పారగ
బింకంబున గాల్చి వైచె భీకరుడగుచున్||

క. బిడ్డకు తోడై వాయువు
అడ్డం బేమియును లేక అవధులు దాటిన్
దొడ్డౌ లంకాధీశుని
గడ్డన్నాలగ జెఱచిరి ఘడియలు రెంటన్||

క. వాలము గడిగియు వారిధి
"తేలుండెడు వార్ది గట్టి తేకువ సీతన్
జాలము లేకనె రాముడు
లీలన్గైకొనగ జేతు" వీలుని పనిగాన్||

క. అనియును చూడామణి గొని
జనకజ వీడ్కొని సుముఖత చయ్యన హనుమా
అనిసుత గాంచిన ముదమున
జనితోద్ధతి వాలమెత్తి జలనిధి దాటిన్||

క. అంగద జాంబవదాదుల
సంగతి గనియా జనకజ సంగతి పలుకన్
అంగదు డక్కున జేర్చుకు
సంగతిగా బొగడె హనుమ సాహసునెంతన్||

క. జనకజ గాంచిన వానిని
జననుత లంకా దహనుని జలనిధి లంఘున్
అనుపమ తేజోరూపుని
వినుతించిరి అందరొగిని వివశత ప్రీతిన్||

క. నుత కార్యులు గుణధీరులు
స్తుతిపాత్రులు హనుమదాద్లు సూరత నెగడిన్
అతి త్రాగుచు ధృతి దూలుచు
మతిమాలిన వారలైరి మక్కువ మీరన్||

క. వనపాలక దధి ముఖులరు
వినిపించగ నీ తెఱంగు విముఖత జెందిన్
వినుతింపుచు హనుమంతుని
వెనువెంటనె రమ్మటంచు వేచియునుండెన్||

క. కరమున చూడామణిగొని
శరవేగంబున రఘువరు సన్నిధి వ్రాలన్
కరముల యెత్తియు హనుమను
శరణాగత వత్సలుండు చెమరిచె కనులన్||

క. సుగ్రీవాదులు మరి కం
బుగ్రీవుడు లక్ష్మణుండు బులకితులగుచున్
అగ్రాసన మిడి పల్కిరి
నిగ్రానుగ్రహ పటుతర నిగ్రహు హనుమన్||

క. జయశీలుడ, కపివీరుడ
జయకారుడ, రామ కార్య సహచర ధీరా
దయపాత్రుడ, గుణశూరుడ
భయహారుడ, ఆర్తిగాయ భండన భీమా||

హనుమంతుడు రామునకు లంకలోని సీత తెఱంగెఱింగించుట

క. వివరించెను సీత తెఱగు
వివరంబుగ లంకనున్న విధమంతయునున్
అవిరళ గతి లంక దెగడ
సవరించగ వస్తు చయము సంశయముడిగిన్||

క. దనుజేంద్రుని దనుజోద్ధతి
తను జూచిన యంత దనుక తరతమ మేర్పన్
కనుజూపినట్లు జెప్పెను
వినియుండగ రామచంద్రు విభ్రముడగుచున్||

క. జనకజతో తా జెప్పిన
ఇనకుల భూషణు లక్ష్మణు వెలమిని మిగులన్
అనిలో రావణు దునుమగ
మొనయుచు రాగల తెఱగులు మొదలుగ దెల్పెన్||

క. లంకకు బోవుట ఆదిగ
లంకను గాల్చిన దనుకను లవలేశంబున్
గొంకక వింతగ యెంతన్
జంకక పలికిన పలుకులు జనకజ ధవుతోన్||

క. వినిపించియు మరల మరల
ఎనలేనంతటి మనమున యే విధియైనన్
జనకజ చేకొని రాగల
పని వినిపించెను హనుమడు పటుతర యుక్తిన్||

క. వినిపించె విభీషణునొగి
తనతోచిన కొలది విధము తనకొననగా
ఎనలేనంతటి భక్తుడు
ఇనకుల ప్రభునకు మదిగల యిష్టుడు అనుచున్||

****

యుద్ధకాండ

శ్రీరామా! రణధీరా!
ఆ రావణ కుంభకర్ణు ననిలో గూల్చన్
కారణ జన్ముడవౌరా
నారీమణి వసుధ తనయ నమ్మిక రామా!

క. విని విని లక్ష్మణుడంతట
కినియుచు రాక్షసు దునుమగ గీటడగింపన్
పనివిని వానర మూకలు
అనిజేయను తోడు రాగ అబ్ధియు దాటన్||

క. ఎటులని యోచన జేయన్
పటుతర వానర ప్రభుడనె వానర చయముల్
జటిలంబగు యెట్టి పనిని
తృటిలో చేయంగ జాల్డు త్వరపడుడనగాన్||

క. సుగ్రీవాజ్ఞగ నిజ విభ
వోగ్రత వానర అనుజులు పూనిక తోడన్
అగ్రాన్విత గిరి చయములు
దిగ్రమ కలుగంగ బెఱికి తేలిక దేవన్||

క. సంఖ్యానము లేదనగ న
సంఖ్యానకమౌచు సాగి సాగర మందున్
సాంఖ్యోద్ధతిమై దెగడిన
సంఖ్యాకంబైన రాళ్లు జాలగముంచన్||

క. జాలము కాగల దనుచును
లీలుం బిలిపింపనంత లీలగనతడున్
బాలుడుగా నున్న యపుడు
సాలగ్రామంబు నూత జార్చెడు వేళన్||

క. "ఏరాయయు నీవు విసర
పోరా మునుగంగబోదు పోరా"యనుచున్
వీరావేశత శివువర
వీరాగ్రేసుండు సుతుడు భీతిల పలుకన్||

క. భీతిలి గడగడ వణకగ
భీతిల పనిలేదనుచును భీతిని యుడిపిన్
"చేతో మోదము గన సా
కేతుకు సాయపడుదు వనె" కీర్తిని గనుచున్||

క. శివువర వీరాగ్రేసరు
భవమిచ్చిన వాని దలచి భవదీయ కృపన్
పవనానుజ సుగ్రీవుల
అవధానత వార్ధి గట్ట అద్భుత సరళిన్||

క. తోడై ప్రాణులు యెల్లను
గాఢంబగు ప్రేమ తోడ గాంధర్వ విధిన్
గూడుచు రానొక్క ఉడుత
గూడుచు జలధిని యిసుకను గూర్చగ కట్టన్||

క. సంతోషంబున రాముడు
యెంతో నిమిరెను ఉడుతను ఎలమిని వీపున్
అంతట జీరలు వెలువడె
సంతోషంబున ఉడుతయు సాగిలి మ్రొక్కెన్||

క. ఎండని వానని దలచక
కొండలు బండలు పణుకులు కోకొల్లలుగా
నిండింపుచు నుండి రపుడు
దండిగ నిండిన తమకపు త్వరితపు గతితోన్||

శరదాగమనము

క. శరదా గమనం బిదెయన
విరివెన్నెల తెలిదనంబు విరబూచిన లే
కరివేరపు కుసుమ ధవళి
గిరి హరు సుర దధి మరాళ క్షీరము బోలెన్||

క. చిరుచలి లేచెడు జగతిని
చిరుమంటలు వేయదొడరు చిడిబుడి బాలుర్
కరడౌ మొదలిడు పంకము
విరివాగుల నీళ్ళు దేరి విరివిగ బారున్॥

క. మధువన తేనెలు జుఱ్ఱగ
మధుపంబులు వేన వేలు మసలెడు రీతిన్
మదనుడు గూడెడు మగువల
అధికము కావన్ చిరుచలి అధికపు రాత్రుల్॥

క. బాహ్యాంతర శిత తేజము
బాహ్యంబర రాత్రి శోభ బ్రహ్మాన్వితమై
గుహ్యత్వంబును జీల్చుకు
బాహ్యంబైనట్టి ప్రాణి భాసిల్లెనన్॥

క. శరదిందు కాంతి భాసిలె
విరబూచిన మల్లె మొల్ల వెదురుంరెల్లున్
పరమేశుని జడబూడిద
సురధేనువు ఆది శేష్ణు సురుచిర కీర్తుల్॥

క. శరదాగమనం బౌటనె
శరజాలంబులు విరివిగ సమకూర్చుకువే
హరి రాక్షస యూధంబులు
యిరుగడల న్జూడ దొడగె యెపుడెపుడనుచున్॥

క. విరబూచియు యెల్లదిశల
ధరబండెను చెట్లు విరుగ ధదిశలందున్
ధరజాతకు సాయపడగ
నరవానర జంతు చయము"నై" అనకుండన్॥

క. గుణనిధియగు రఘురాముడు
గణనీయత చెప్పి జూడ కరుణత అనియెన్
ఫణిశేఖరుడందుకొనగ
గణనీయుడు అంగదుండు కర్ణము దీర్పన్॥

క. హనుమంతుని తోడు యిడగ
అనుమానము యుండబోదు ఔనోకాదో
వినిపింపగ రాము పలుకు
అనియో! మరి సీత దెచ్చి అర్పించుటయో!||

అంగద రాయబారము

క. అంగదు డేగియు దూతగ
సంగతిగా రాము పల్కు సాంతము అరయన్
ఇంగిత జ్ఞానా విష్ణుగ
సంగతి యంతయు విపులము సాయన్ యిటులన్||

క. రావణ! సఖ్యత క్షేమము
కావన్మరణడుగు రాము గాపాడు నినున్
పోవడు కోపము తనమది
భావమె అటులనుచునమ్ము భావింపు మదిన్||

క. తెలియని వాడవు కావే
తెలియని యర్థంబు లేదు తెంపరి గుణమున్
కులకాంతల చెఱలుంచుట
కులమే అడుగంటనగును క్రూరత గాదే||

క. కారణ జన్ముడ వైనను
కార్పణ్యము తగునె నీకు కాంతల కొలదిన్
ప్రేరణ చే రాజ్యంబులె
మారణవ్రాతంబు జనుట మాన్యుడ వినవే||

క. అతులితమౌ వర దర్పము
సుతరామును పనికి రాదు సృష్టికి ప్రభుడౌ
నుత రాముని పద సన్నిధి
గతమూహకు రా జనకజ గ్రక్కున యిడుమా!||

క. అనిజొచ్చుట జచ్చుటయున్
వినిపింపగ కాదు వస్త వినికిడి చేయన్
పనిచిన వచ్చిన వారము
అనియో! మరి సీత దెచ్చి అర్పించుటయోన్||

క. తన బలముల పరబలముల
గన నేరక పోరి కురుక గణనీయతయే
మనమున చింతింపగనగు
కని, విని, కాకున్న ఓడు కలుగుట వినవే||

క. పవనుజు జూచిన వాడవు
పవనుజు బోలిన కపులరు పలుమూకలుగా
కువలయ భూషణు రాముకు
కువకువతో బోరనున్న కోతులు పైగాన్||

క. విశ్వామిత్రుని గురుతర
విశ్వాసపు అస్త్ర శస్త్ర విజ్ఞాన నిధుల్
విశ్వాసంబున తమ్ముడు
విశ్వమునే మోయజాలు విశదపు బలుడౌ||

క. లక్ష్మణయుతుడై రాముడు
లక్షించిన అడ్డజాలు లావొక్కనికిన్
ఈక్షితి లేదన వినవే
అక్షయ తూణీర జాల మాపన్గలవే||

క. కువకువ లాడుచు బోయిన్
శివు ధనువును యెత్తి క్రింద జిక్కిన వేళన్
సవసవగా నిండు సభను
శివు ధనువును ఎత్తిపైకి సీతను గొనడే||

క. ముయ్యేడుసార్లు రాజుల
దుయ్యగ నీ భువి పరశున దునిమిన వానిన్
చయ్యన ధనువును గొనుచునె
నెయ్యత చేకొనడె బలము నేరవె తెలియన్||

క. తాటకి దునిమిన వాడో
వాటంబుగ నున్న రాయి్న వనితగ జేసిన్
మీటడె దుందుభి కాయము
గీటడగించియును వాలి్న కీర్తిలు వానిన్||

క. "ఎరుగవె దొంగా" అనుచును
శరవేగంబున పలుకులు చకచక పలుకన్
చురచుర జూడ్కుల దనుజుడు
కరవాలంబును పెరుకగ కర్కశ హృదుడై॥

క. భుజబలమున గదబలమున
విజయము చేకూరు ననెడి వెఱ్ఱివి గావే
అజుడిచ్చిన శివుడిచ్చిన
నిజవరముల నూహ జేసి నిబ్బరపడుదే॥

క. గతముల మరచితి వేమో
గతచరితంబులు మరలను కతముకు దెమ్మా
అతులిత మహిమాన్వితుడవు
సతిపతి కిచ్చియు శరణన సాంతము కాదే॥

క. చతురోపాయం బెరిగియు
అతులితమౌ రాజ్యమేలు అధిపుడు బేధో
ద్ధతిమై అంగదుకిటులనె
"అతి ఆప్తుడె నీదు జనకు హంతకు" కాడే॥

క. గమ్మని రాజున్ జేతున్
నమ్ము నా మాట రమ్ము నయముగ నాతో
"అమ్మనుజాధమ వానరు
లుమ్మడిగా వచ్చి నేని" యొరిగెడిదేమో॥

క. నీకౌ కిష్కింధావని
కాకుండగ నటుల జేసి కామితమొప్పన్
నీ కొలదిగ యువరాజని
తేకువ సుగ్రీవు రాజు తెలిసియు జేయన్॥

క. బేధము తగదొక యింటను
మేధురమౌ చతుర నీతి మీదగు పల్కుల్
సాధ్యాసాధ్యంబుల నెఱు
నుద్యోగింపగను రామె యుద్ధతి మిగులన్॥

క. జొచ్చుటొ శరణుయిడుటొ
పనివినచగ వచ్చినాము ప్రభుని విధంభున్
అని బోకనె శరణు జొరుము
అని గాల్పకు లంక నంత అధికము పోయిన్||

క. "మనుజాధమ వానరులరె"
"కనలేదా వారి లావు కాల్చగ లంకన్
అని జేయుట అట్టుండెడు
ఉండెనేమొ! కదుపగ పదమున్"||

క. అనుచును పదమును అణచగ
కననయె లంకయె దిగబడ కడలిలొ కొంతన్
కినియుచు రావన్రావణు
తనపదమును తాకనేల? తాకగలేవో!||

క. రాముని పద పద్మంబులు
కామితమౌ జన్మఫలము కాక్షించి జనుల్
వేమరు గొల్చెద రెవ్వని
భూమిజయౌ లక్ష్మి మగడు భూమిని పుట్టెన్||

రావణునితో విభీషణుని పల్కులు

క. దనుజేంద్రుడ! ఓ రావణ!
వినుమా నా మాట యని విభీషణుడంతన్
అని జేయుట వంశక్షయము
కొనిదెచ్చుట పాడి కాదు కోవిదు కావే||

క. కులచేటని అలనాడే
కులగురువులు ఆనతీయ కూరిమి విడమే
తులలేనట్టిది లక్ష్మిని
కులకాంతను ఆదిలక్ష్మి కూరిమి తేవన్||

క. లేవే లక్షణ్మలు నీకున్
దేవేంద్రుడె నీకు దాసు ధీరత తోడన్
తేవే కైలాసంబును
ఏవేవొ చెప్పనేల ఎవ్వరు సాటౌ||

క. పదునాలుగు భువనంబుల
ఎదురేమియు లేదు నీకు ఎప్పుడు గానీ
ఎదురాడక తోడు నడువ
మదినుంచుము నాదు మనవి మాన్యుడ వౌదే||

క. పుట్టినదా బ్రహ్మ కులము
పెట్టినదా రుద్ర బూది పేరిన భక్తిన్
కట్టినదా దనుజ పటము
పట్టుటయా రాక్ష సత్త్వ భావము తెలియన్||

క. పుట్టుట గిట్టుట మిధ్యని
గట్టిగ తెలియంగ జాలు గతులను మించిన్
పట్టుగ బుట్టిన వాడవొ
ఎట్టుల మనుటోయనునది యెరుగకపోవే||

క. అన్నియు దెలిసియు నీవే
పన్నగ అనుజుని ఉవిదను పన్నగ దేవన్
అన్నిటికీ కీడు అగుచు
మిన్నంచెడు నీదు కీర్తి మేదిని కలసెన్||

క. జాంబవదంగద హనుమలు
సంబందీకులు కొలదులె సంగరమందున్
జాంబవ దొడ్డగ మనలో
కుంభకరణు డొక్కడె మనకుంగల యోధుల్||

క. సీతా పాతివ్రత్యమె
ఆతతమై చెలగుచుండు అన్నిటి కంచెన్
ఏ తరి జూచిన వారల
పోతరి కంబునకు మిగుల ప్రోద్బల మిడుగా||

క. రాముడు సాక్షాద్విష్ణువు
పామరుతన్లక్ష్మి దెచ్చి బాములు పెడితే
యేమని లంకకు జయమగు
ఏమని నీకాన తిత్తు ఇహమా! పరమా!||

విభీషణునకు రావణుని పల్కులు

క. ఇహమున యిహమే కోరుట
అహమని పించదు దనుజత అద్భుత మేలా
ఆ హరి దెగడుఱె మనకగు
ఇహమందున వాని జీర నీప్సితమౌటన్||

క. అరి బొగడుచు హరిబొగడుచు
మరి మరిగా పలుకనేల మానుము లేదా
అరి జేరుము పొమ్మటనుచు
కరుణేమియు లేక తమ్ము గసరుట తోడన్||

విభీషణుడు రాముని జేరుట

క. చేరగ నారాముకడను
కారణమెఱుగంగ నడగి కరుణత తోడన్
చేరగ దీసినవాడై
రావణు పట్టమునకు అధిపుని జేయన్||

క. ప్రేరణ జూపిన వాడై
ఆ రావణు గుట్టు మట్టు నంతయు తెలిసిన్
ఏ రాయిడి లేదనుచును
పోరాటంబుకు దిగుటకు పూనెను మిగులన్||

క. రాక్షస మాయలొ యేమని
లక్ష్మణుడనె అన్నతోడ లాభము కంఱెన్
వీక్షింపుము కీడు మొదల
లక్ష్యము చెడకుండ లావు లక్షింపదగున్||

యుద్ధ ప్రారంభము

క. విజయమ్మని విజయథమి
నిజబలముల గూర్చి రాము నిశ్చలదీక్షన్
నిజనాభామృతకలశుని
విజయమ్ముగ జేకొనంగ వివశత జెందిన్||

క. ధనువును చేకొని ఢంకా
లనమొనరింపన్ ధ్వని లంకావనిలో
విననాయెను దనుజులడర
అని జేయను రమ్మటంచు ఆ రావణునిన్||

క. ఆ పళముగ లంకాపతి
మోపించెను దనుజబలము మోహనలీలన్
రూపించి యింద్రజితధిపు
వాపోవక అరిహరి బలవ్రాతము దునుమన్||

క. ఎపుడెపుడగు యుద్ధమనెడి
కపులందరు ఒక్కమొగిని గ్రక్కున పోగై
రిపురావణు యూధంబుల
విపినంబుల బ్రాకినట్టు విచ్చలవిడిగాన్||

క. బండల కొండల ద్రోయుచు
ఒండొరులతొ కలయబడిరి యుద్ధతి మిగులన్
కండలు గుండెలు విరుగగ
పిండులుగా గీల్చి దనుజ పీచడగించన్||

క. కీరుచు గీరుచు నఖముల
తోరంబుల కొలది కపులు తూలుచు తమలో
పారా వారంబైయొగి
బీరం బడగింప సాగె భీతిలదనుజుల్||

క. మత్తిల మద్యము ద్రావియు
సత్తువ కొలదిగ దనుజుల సాహసముడిగిన్
బొత్తిగ నిలకడ లేకనె
నిత్తుట నేలను పొరలుచు నేరక అనిలో||

క. చచ్చుట యిల్లుట ఒదుగుట
మ్రుచ్చిలుటౌ దనుజ బలులు మృగయుల పగిదిన్
హెచ్చై వానర మూకలు
ముచ్చటగా చలము మిగిలి మూర్కొని బోరన్||

క. వాలంబుల జాలంబులు
గాలంబుల పగిది విసరి గజగజలాడన్
ఆలంబింపగ దనుజుల
బేలం బడగొట్టి పరుప నీల్గడ జేయున్॥

క. అధికపు బలముల చేకొని
అధినాథుడు మేఘునాథుడంబర వీధిన్
పధికొండగుచును వానర
పధికుల మడియంగ జేసి ప్రబలుట తోడన్॥

క. కోపించెను సౌమిత్రియు
దాపున గల వారలొక్క దానవు చేతన్
యీపగిదిగ జచ్చుట గని
యేపు మెయిం ధనువు గొనియె యింద్రజితుపయిన్॥

క. మాయాజాలపు శరముల
మాయంబగునట్లు సేసి మహిమాన్వితుడై
సోయగముగ నడుమ ద్రుం
చేయగ తన బాణ చయము యేపున నతడున్॥

క. తానేర్చిన అస్త్రంబుల
పోనార్చక విడుచులయును భూభారకుపై
ఏనాడును వినినట్టుగ
సేనానిగ లక్ష్మణుండు చేసెడు రణమున్॥

క. వివిధాస్త్రంబుల నెల్లన్
అవిరళగతి ద్రుంప నడుమ ఆ లక్ష్మణుపై
గవయన్ యింద్రాస్త్రము నిడ
భువిపై మూర్ఛిల్లెనతడు భూధవుడడలన్॥

క. ఇనుడస్తాద్రిని క్రుంగెను
తనకుల సంభవు డొరుగగ తమ మేర్పడియెన్
ఇనకుల సోముని మనమున
వినిపింపగ నేరరొకరు విభువరు దేర్పన్॥

క. అని జేయను సతిదేవను
తన సోదరు లేని జన్మ తనకేలనియెన్
ఎనలేనంతటి అనుజుడు
కనజాలము ఒండు వేరు కనుగొన జగతిన్॥

క. జాంబ్వద్సుగ్రీవాదులు
సంభ్వంబిది వేరు కాదు సంభవముడుపన్
సంభ్వాసంభ్వంబుల నెఱి
సంభ్వామిని నీకు జెప్ప సంభవమగునే॥

క. సంజీవని దెప్పింప చి
రంజీవిగ లేచుననుచు రవిరాకడమున్
అంజని సుతుదే బంపిరి
భంజించియు ఎదురులేక భవమేదైనన్॥

క. ప్రాగ్దిశ మొగమై యేగుచు
దిగ్దాంతము చుట్టి ముట్టి దీప్తి వెలుంగన్
స్నిగ్ధంబౌ సంజీవని
దగ్ధగితపు కాంతి జూచి తద్ధయు బ్రీతిన్॥

క. సంజీవని యిదియే యన
పెంజీకటి లోన యన్ని ప్రెభ వెలుగొందన్
సంజీవిని యిదియే అన
అంజనుడేర్పరుప లేక యద్భుత మందన్॥

క. పర్వతమే పెకలించియు
గర్వంబిసుమంత లేక గప్పున దేవన్
సర్వులు యినుడని భ్రాంతిల
గర్వోన్నతి ధనువు నెత్తె కాకుత్సుడొగిన్॥

క. రవిబింబము కాదనుచును
వివరించియు సుషేణుడపుడు వేయిగ పొగడిన్
జవసత్వంబుల హనుమని
భువనంబునె మోయ జాలు భూరిబలంబున్॥

క. అంజను గొగిట జేర్చుకు
కంజజ నాభుడు వివశత గద్గద కంఠిన్
సంజీవన ప్రదుడవు చి
రంజీవిగ బ్రతుకు మంచు రంజిల పలికెన్||

క. సంజీవిడ సౌమిత్రికి
పెంజీకటి నిదుర వీడి ప్రెభవిన పగిదిన్
జంఝూటవి పెనుమూకల
వింజామరి మిప్పియాడు పించియు బోలెన్||

క. నటనము నెఱపుచు ధనువున
సటసట లాడింప దనుజ సముదము నెల్లన్
గుటగుట ద్రావెడు జలముగ
మటుమాయము జేసె జిత్ను మారణకరుడై||

క. పదునాల్గేడులు వరుసన
నిదురాదులు లేకగాని నిర్భర రణమున్
ఎదురొడ్డియు తన్ను గెలువ
ఎదురెవ్వరు యింద్రజిత్కు యీప్సితవరుడౌ||

క. వనవాసాంతము దనుకను
తను వీడెను నిద్రహార తమకపు చేష్టల్
అనుజుని అవనిజ గావగ
అనిద్రుంచగ యింద్రజిత్ను నా లక్ష్మణుడున్||

క. ఇంద్రాస్త్రము తగిలి మరల
యేంద్రా నీ లావు అంచు యేపున లేచిన్
సంద్రంబున పడగొట్టెను
యింద్రజితున్ లక్ష్మణుండు యీప్సితముడుగన్||

క. అష్టప్రధానులు సుతుడును
నష్టంబై పోవ దనుజ నాణ్యత తరుగన్
జ్యేష్టానుజు కుంభకరణు
కష్టంబున మేలుకొలుప కయ్యంబునకున్||

క. సృష్టించెను మొద్దు నిదుర
స్రష్టాతని కెంతగానొ రాత్రింబవలున్
నష్టియు పుష్టియు యెఱుగడు
తుష్టిగ తినుటయు నిదురయు దుర్ఘయమగుటల్||

క. కుంభించియు మాంసచయము
కుంభంబుల పగిది వరుస కుంభుని లేపన్
కుంభంబుల మద్యంబులు
కుంభించెను వరుస వాని కుంభము పొంగన్||

క. కుంభాది నికుంభులు తగ
అంబారులు దీర్చి నిల్వ అంబరదవులన్
జంభారియు తనదౌ భట
సంభారంబుల నిగిడిచి సంభ్రమగతుడై||

క. హా హా కారంబులు విని
ఓహో యిది యేమొనంచు నూరట లేమిన్
శ్రీహరి యే దిక్కటనుచు
నూహించియు రాము దలచె నూరట జేయన్||

క. హరి యూధంబులు అంగదు
వర సుగ్రీవాది భీత వానర చయమా
హరి రామ సౌమిత్రులు విన
శరణంబని పల్కిరొగిని శరణము గావన్||

క. అంగలు వేయుచు ముందుకు
తొంగిడి చూచుచు నటునిటు తోకల బట్టిన్
బొంగర గతి రణభూమిని
గ్రింగిర లాడించి విసరె గీటడగింపన్||

క. ఎదురొడ్డియు జాంబవదుడు
పదిలంబుగ కుంభుబట్టి పడదోయనొగిన్
దళించి వైచె నాతని
పదియామడ దవ్వు లెగయ పటు తరముష్టిన్||

క. బలుడగు జాంబ్యద్భెగయన్
జలజాతాకక్షుండు వింటి జాలము వరుసన్
బలదర్పుని కుంభగదియ
చలమంతయు ఉడిగివాడు చచ్చిన పగిదిన్||

క. ఎదురొడ్డియు నిలువతగక
బదిరుండగు వాని పగది బలవంతుడయున్
ముదిమిని పడ్డట్టి గజము
విధమాయెను వాని తెఱగు వెంగలి రీతిన్||

క. దనుజ వ్రాతంబు వరుస
అని గూలుట తోడ రావణాసురుడంతన్
తను జేరెను రణభూమిని
అనుమానము లేక రాము అధిపుని కెదురై||

క. దశరథ సుతులిర్వు రపుడు
దశకంఠుని యెదురు నిల్చి తద్దయు మిగులన్
నిశితంబగు బాణసరుల
కశనంబొనరింప నేయ నసుర వరుండున్||

క. శస్త్రాస్త్రంబుల నెల్లను
విస్తించియు మరల గొట్టి విశదపు బలుడై
అస్త్రాయుధ యూధము తన
శస్త్రంబున దూలనేసె శ్రమయన కుండన్||

క. రాక్షస మాయా బలుడౌ
రాక్షస రాజేంద్రుడంత రాముని తమ్మున్
దక్షతు సుగ్రీవాదుల
తీక్షణ మణగింప జాల తీక్ష్ణత జూపెన్||

క. ద్విదశ బాహుల వరుసన
గద ఖడ్గ సరిగ త్రిశూల కాగడ మొదలౌ
పదిరెండ్లౌ వరజాలము
పదిలంబుగ బట్టి యపుడు పరిపంధింపన్||

క. వివిధాయుధ సంపత్తుల
నవిరళముగ విసరి విసరె నానాగతులన్
భువి యీనిన విధమౌచును
గవియన్నర వానరులొగి కళవళపడగాన్॥

క. రాముడు రావణు తాకన్
భూమిని ప్రళయంబు దోచె భోరనె దిశలున్
తామస రాక్షస వైరము
ఏమో భ్రాతిలె జగములు యేమగునో యనిన్॥

క. రాఘవ రావణులిర్వురు
మేఘము ఉరుమై పిడుగులు మేదిని గురియన్
లాఘవ రణమును సల్పగ
మేఘుడు వర్షించె రుధిర మేమని దోపన్॥

క. నానా విధ అస్త్రంబుల
నానా విధ శస్త్రజాల నయనిధి రామ్మున్
నానానేకపురీతుల
తానేర్చిన బాణవిద్య తథ్యము జూపెన్॥

క. పదపడి లక్ష్మణుడంతట
గదియన్ననుజుల కెదురయి కదుపుల కొలదిన్
గుదిగా కూల్చుచు రావన్
ఎదురేమియు లేకనుండె యెంతయు మిగులన్॥

క. దశ కంఠంబుల బాహుల
దశ శత సంఖ్యల వరుసన తద్ధయు దునిమిన్
దశరథ నందనుడవిసెను
దశకంఠుని దునుమలేక తత్తరపడియెన్॥

క. గొందల మందెను రావణు
డందరు తన వారలట్లు హాహారవముల్
డెందము భ్రాంతిల బరపుచు
తొందరగా పరుగు లిడగ తొట్రులు పడుచున్.

క. ధర రాఘవ రావణులిరు
హరిహరు లీలగ రణమును అహములు గ్రుంకన్
గురుతర బాధ్యత బరపిరి
వరజన్ములు చిరము గాగ వహ్యాయనగాన్||

క. విసివియు వేసారియు వా
రుసురని రణభూమి వీడి ఋజువర్తనుపై
అసహాయుల కులగురువుల
సజనియును దిక్కు ఏదో తెలుపుడు అనగాన్||

క. అసుర గురుడనియె నప్పుడు
అసహాయుడ అసురవీర అవసరమగుచో
పసగూడిన హొమమొకటి
వెసజేయగ కలదు లెమ్ము వేగకు మదిలోన్||

క. పాతాళంబున కేగుము
మీ తాతగు బలిని యడుగు మీదగు తెఱవుల్
చేతో మోదము చేకురు
వాతోద్ధతి మించి రమ్ము వత్సా అనియెన్||

క. ఏగెను రావణుడంతట
వేగమె పాతాళ హొమ వేల్పరి మతియై
తాగనియను తాత బలిని
రాగతములు దెల్పెనంత రహి మిగులంగాన్||

క. వెను దిరుగుచు కనియుండెను
సనసన్నగ యన్న జాడ సమయోచితుడై
పనిగొని యా రఘువీరుకు
వినిపింప నదియిది యని విభీషణుడెంతన్||

క. ఆతురుడౌ రఘురాముతొ
ఆ తెఱగునె కుంభ సంభవాఢ్యుడు పలుకన్
ఆతప కరు ఆదిత్యుని
చేతో మోదంబు గదుర చేకొని కొలువన్||

సూర్యస్తుతి ఆదిత్యహృదయం

ఆ. అర్క భాను అరుణ ఆదిత్య భాస్కర
పద్మ బాంధవుండ పద్మసఖుడ
మిహిర సప్త అశ్వ మార్తాండ నామాఖ్య
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. తూర్పుదిక్కు కన్య తోరంపు బిడ్డవై
తపసి జనుల కెల్ల తత్త్వ మెఱిసి
జగతి బ్రోచు కోర్కె జరియించు వాడవో
శుద్ధసత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. అరుణ రాగ ప్రభల ఆవిర్భవించియు
అంధకార మొలుచు యధిప వీవు
జగతి తేజమొప్ప జాజ్వల్య రూపమౌ
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. దినము వెల్గు నీదు తేజంబు వలనను
కమల వికసనంబు కాంచు గాదె
జగము నిల్చు నీదు జపము చేయంగను
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. జగములన్ని జుట్టి జాడ్యంబు పోగొట్టి
ప్రాణి కెల్ల సుఖము పాయజేసి
విమల కీర్తి వినుత విఖ్యాత శీలివౌ
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. చలము బలము నిచ్చి చల్లగా కాచెదు
తిమిర రోగ బాధ తీర్చిదిద్దు
ఘనతరంబు నీదు ఘనత నేనెంచలే
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. సృష్టి ముందు నీవు సృష్టింప బడితివి
వేల వేల యేండ్లు వెల్గు రూప
పాడి దప్పనట్టి ప్రత్యక్ష దైవంబ
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. నిముసమైన గాని నిలకడ లేకయే
ఏక చక్రరథము యెక్కి తిరుగు
ఊర్లు లేనివాడు ఊత సారధి నీకు
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. ఛాయ పద్మ ఉషలు చక్కని భార్యలు
వీడకెపుడు ఛాయ వెంట నుండు
పద్మబాంధవుండ పద్మినీ సఖుడవు
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. వీరభద్రు చరణ విశదంపు తాకుచే
పండ్లు ఊడు టౌట పండ్లు పాలె
నీకు భోజ్యమెపుడు నిక్కంబు తగునయా
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. సప్త తురగ తేరు సంతరించిన దేవ
తొడలు లేనివాడు తోలుచుండు
ఏకచక్ర రథము ఏమి చెప్పగ వచ్చు
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. ప్రాణి కోటి కెల్ల ప్రత్యక్ష దైవంబ
సృష్టి కెల్ల ఆది సృష్టి నీవు
గ్రహము లందు నీవు ఘనమైన వాడవు
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. ఎండ వేడి కాంతి ఎల్లెడ ప్రసరించి
అండ పిండ మందు యుండు జీవ
తతిని కాచి పెంచు తత్త్వంబు నీదయా
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. కోటి ప్రభల వెల్గు కోణార్క దేవుండ
ఆంధ్ర దేశమందు అరసవిల్లి
నీదు పేరు మోసి నిత్య తీర్థములాయె
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ॥

ఆ. నీదు గమన కాదె నెలలును ఋతువులు
అయన కాలగణన మందగలము
నీవు లేని నాడు నిఖిలంబు శూన్యంబు
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. పదియు రెండు నెలలు పట్టును నిను జుట్టి
సరిగ తిరిగి రాగ సరగ భూమి
ఆరు ఋతువులమరు అలరుచు యెంతేని
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. బీజ మంకురింప బోలదు నిను వీడి
తేజ మందలేరు తపసి జనులు
అగును నిశ్చలంబు అంతయు చీకటి
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. నిన్ను జూడ కెవరు నీరైన ముట్టరు
కన్నులున్న గాదె కాంచగలరు
కన్నులిచ్చి గాచు కారుణ్య దైవంబు
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. ప్రొద్దు నియమ ముంట విజ్ఞుల నియమంబు
ప్రొద్దు గనని రోజు దుర్దినంబు
అల్పజనులు నీదు ఆధిక్య మెఱుగరు
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. నిన్ను గొల్చినంత నిక్కము కుష్ఠంబు
ఎంతయున్నగాని వింతగాను
మాయమగును నీదు మహనీయ గరిమచే
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. కర్మచేత విధిని కర్మహీనుడొకడు
కుష్ఠు చేతగుంది కుమిలి కుమిలి
నిన్ను గొల్చినంత నిర్మలాంగుండయ్యె
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. కెంపు కలువ బొగడ కుంకుమ రంగొచు
తీగ బ్రాకినట్లు పైకి బ్రాకి
వామదేవు బోలి విశ్వంబు నిండు ఓ
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. తేజమొప్పి యిలను బీజమై యుండగా
కామితార్థదాయి కల్పతరువ
సృష్టి జీవి కెల్ల సౌఖ్యప్రదాయివౌ
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. అంగుళంబు గదుల అంబుధు లింకును
నీరు ఆవిరగుచు నీదు మహిమ
గాలి కదలుచుండు గాఢమౌ వేడిచే
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. అనల దేవుతోడు అండయై యుండెనా
సర్వ సృష్టి నెల్ల సమయ జేయు
శక్తివంతుడయ్యు శాంత చిత్తుండవు
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. నీదు తేజ మొప్పి నిఖిలంబు గాపాడ
ఉషయు యేగె తురగ రూపు మోసి
ఆమె రూపు గూడి అశ్వనీ కొమరుల
దేవ వైద్యులనగ దెలియబడగ
బడసినావు నీవు బ్రహ్మవై యెంతయు
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

ఆ. కామితార్థ పరుల కళ్యాణ ప్రదమౌగ
ఆత్మదృష్టి తోడ యరసి వేగ
ఆత్మబలము నిచ్చి అండగా యుండుమా
శుద్ధ సత్త్వ తేజ సూర్యదేవ||

క. ఇనుడొసగెన్దివ్య శరా
వన తూణీర మొకటి తన పనిగా రాముఁన్
వినలేదెంతటి మహిమయొ
అని నేరిని ద్రుంప జాలు అస్త్రము లౌటన్||

క. పదపడి రావణుడంతట
పదిలము పాతాళ హోమ ప్రక్రియ నెరుపన్
పదిలము రావణు భార్యను
అదిమెను హోమంబు జెఱుప నంగదుడంతన్||

రావణునకు మండోదరి హితవు జెప్పుట

క. పతికెదురాడుట తగదొకొ
పతివ్రత చెఱగొననొర పలుకక యుంటన్
అతి పాపము స్త్రీ జాతికి
పతికే క్షేమంబు గాదు పలుకగ వలయున్||

క. తనకని మండోదరి అతి
వినయత పతి తోడ ననియె వే విధములుగాన్
కననొగా స్వర్గ సుఖము
వినుమా సతి విష్ణు పత్ని విడచుట లెస్సా||

క. సతి మాటలు తలకెక్కునె
మతి మాలిన వాని కనుట మనమటు వినమే
అతి వీరుడు వరజన్ముడు
అతులితమౌ భక్తి పరుడు అంత:కరణన్||

క. జన్మాంతము హరి జేరను
జన్మంబులు మూడు జతలు జగతిని బొందిన్
ఉన్మత్తత భక్తి మిగిలి
జన్మాంతము ఎప్పుడనుచు జరుగుచు రావన్||

క. కల్పాంతము లిట్లు గడువ
కల్పించిన తనదు తాత కల్పన విదుడై
అల్పము కానట్టి తనదు
కల్పాంతము యెప్పుడనుచు కటకటపడులాన్||

క. తోచెను కాలము పొడవయి
తోచదు మార్గంబు వేరు దేవర గూడన్
తో చనువారల దలచుచు
తా చూచెన్ యింత దవ్వు తమకపు వృత్తిన్||

క. ఒరుచే గూడదు తనకని
పరిపరిగా చింత జేసి పనిగా అనికిన్
ఒరుగుఱె యుచితంబు అనుచు
గురిదవిరిన మనము తోడ కుదురుగ నంతన్||

క. పరివారము గూర్చుకపుడు
తరతమ భావంబు వీడి తప్పని సరిగా
హరియూధంబుల కెదురుగ
సరి వానితొ పోరు తనకు సంతసమగుటన్||

క. నరవానరజంతు చయము
పరమాత్మకు తోడు రాగ బరగెను జగతిన్
వర దానవ బలము గలిగి
వెరత్రోవల బట్టి రాక్షసప్రవరుడు దవిలెన్||

క. మాతలి తోడను రథమును
వాతోద్ధతి మించి పోర వాసవుడంపెన్
ఏ తరి జూచిన రాక్షస
పోతరికము మిన్నుముట్టె పోరికి సరియై||

క. సరిగా వానరులొడ్డిరి
గురగురలాడుచు మనముల ఘూర్మిలురగుటన్
సరిసరి పోరికి సిద్ధము
ఇరుగడ మొగ్గర తగులము యెంతెంతొయనన్||

క. వాసవు డంపిన రథమది
వీసము విరుగంగ బోదు వేగము మిగిలిన్
ఆ సమరంబున రాముకు
ఆసరగా యుండెనెంతొ అసురుల ద్రుంచన్||

క. రావణ రాముల యుద్ధము
యీ విధమని యీ విధమని యేగతి తెలుపన్
జీవన ధారలు మెండయి
పావనమౌ ధరణి బారె పాపపు గతియై||

క. రావణ జాలము లన్నియు
తావకకౌ రాము ముందు తగ్గుచునుండన్
ఏ విధమో ప్రాలు మరలి
వావిరిగా తల్లడిల్లె వసుధకు క్రుంగిన్||

క. దశ కంఠంబుల బాహుల
దశ, శత సంఖ్యల వరుసన తద్ధయు దునిమిన్
దశరథ నందనుడవిసెను
దశకంఠుని దునుమ లేక తత్తర పడుచున్||

క. కుక్షిణి యమృతపు భాండము
సంక్షిప్తము చేసి యుంట స్రుక్కక దన్ు ్డన్
"పక్షీంద్రు సామినైనను
లక్షింపక పోర డొక్కొ" లక్షణ గతుడై||

క. అనిన విభీషణు పలుకులు
వినినంతనె రాముడేసె వింతగ కోలన్
దునుమగ నాభిని చీల్చుచు
దనుజుని యొడినున్న కలశ తద్ధయు వీడన్||

క. అంతతొ రావణుడవిసెను
వింత గదా యట్టి తెఱగు విశ్వము లోనన్
ఎంతని పోరెను రాముడు
సుంతయు తెలియంగ లేదు సృష్టికి ప్రభుడై||

క. రావణుడొరుగగ ధరణిని
పావని యా ధరణి మాత పలికెను యిటులన్
కావగ రాముడె నీ కన
భావంబున దలచె హరిని బంధువు రీతిన్||

క. లక్ష్మణు నంపెను రాముడు
లక్ష్మీయుత రాజనీతులాతని చెంతన్
సూక్ష్మీకరించి తెలియగ
లక్ష్మీధవు కొలుచు లీవె లక్షణమనియెన్॥

క. సురలోకము లెల్ల బొగడె
వరరాముని దివ్య లీల వసుధను తిరమై
చిరకాలము మనునట్లుగ
ఖర రావణుడ్లీగానె ఖచరులు యాడన్॥

క. రావణు మృతికై వగవగ
నీవని లేరైరి యసురు లే ఒక్కరుడున్
పావని మండోదరి వెత
తావలమై మిగిలె వసుధ తక్కుల కెల్లన్॥

క. ముల్లోకములును మురిసెను
తల్లడి తొలగెను యిక నని తాలిమి తోడన్
ఎల్లర బ్రోవగ రాముడు
చల్లగ రాజ్యంబు నేలు చతురుడు అనుచున్॥

క. పట్టము గట్ట విభీషకు
మెట్టకె లంకాపురి దరి మేదుర ఫణితిన్
కట్టడి జేసెను లక్ష్మణు
దిట్టౌ తన మాట చొప్పు దివ్యత గాంచన్॥

క. అంతట పావని సీతా సుదతిని
పావనిగా జూపనెంచి పనిచెను విధులన్
పావని దూకెను మంటల
పావనమౌ యగ్ని గూడ పావన మౌగాన్॥

క. సీతా పాతివ్రత్యత
ఏ తావుల విన్నగాని యెలమిని గూర్చిన్
చేతో మోదము అగుటయు
వాతోద్ధతి మించి చెలగె వసుధయు పొంగన్॥

క. దేవతలే దిగిరాగా
తావక గురిసెను కుసుమము తళతళ దిక్కుల్
దీవనగా భూజాతకు
పావని చేకొనగ రాము పదపడి మిగులన్||

క. దివ్యులతో దశరథుడును
అవ్యాయత భువికి వచ్చె అభ్యున్నతితో
దివ్యంబౌ తన కోడలి
భవ్యత పొగనాడె కులము పావనమగుటన్||

క. సుర హరి గణయుత సశ్రీ
భరణుడు అనుజుతొ విధి కృతి వని గ్రుమ్మరిలిన్
చెర మాంతపు వేళయగుట
తిరముగ వేగంగ దలచె వేకువ పురికిన్||

క. పుష్పక మధిరోహించియు
భాష్పావృత గగన మార్గ వర్తనులై వే
పుష్పిత వనగిరి ఉత్తర
గోష్పదయుత తతుల దాటి కూరిమి గతితోన్||

క. త్రోవలొ జూపుచు వచ్చిరి
పావనికై యడవులంట బరగిన తావుల్
ఆ వనధిని సేతువునున్
తావలమౌ చిత్రకూట తక్కుంద్రోవల్||

క. రావణు జంపిన పాతము
ఏ విధి పోకార్చు ననుచు యెంతయు దలచిన్
పావనమౌ నిజ లింగము
పావని దే రాము జేత ప్రతిష్ఠతమయ్యెన్||

క. రామునిచే ఉంచబడుట
రామేశ్వర క్షేత్రమయ్యు రమ్యత దనరెన్
భూమిని పాతము తొలగును
కామితమౌ పుణ్యభూమి కాంక్షుల కెల్లన్||

క. భర్వ్యాజాశ్రమ వనినా
పుర్వీపాలకు కెదురుగ పూనిక తోడన్
భర్వ్యాజు డేగి వడి నతి
మార్వ్యత నాతిథ్యమిచ్చె మాన్యుల కెల్లన్‌||

క. కాలము తోడై రాగా
వాలై మర్యాద లెగయు వావిరి కాగా
మేలగు పలుకులు వినగను
కాలము కానట్టి వేళ కటువగు త్రోవల్‌||

క. అనియెడి రాముని పలుకులు
అనుజుకు హితోక్తి యట్లు అనునయ పరచెన్‌
గుణనిధియగు లక్ష్మణుడును
అణుకువతో తగ్గి యుండె అధిపుని మాటన్‌||

క. ముని యాతిథ్యము గొని వని
మునిచే కొనియాడ బడ్డ ముదమున నుండిన్‌
పనిచెను అంజని కొమరుని
తన రాకడ తెల్పుమంచు తమ్ముకు గుహుకున్‌||

క. గుహు, భరతులు ఒకరొకరుగ
వహ్ని గూలగ చితులను వనరుగ పేర్చిన్‌
మహిసుత యుత శ్రీరాముడు
అహి లక్ష్మణుతోడ రాడొ అవధియు యేగన్‌||

క. ఆత్మాహుతి చేకొనియును
ఆత్మవ్యధ బాపుకొనగ నప్పరివృతు లె
లాత్మ విచారులు నగుచును
ఆత్మాహుతి పాపమనుచు అడ్డెడి లోనన్‌||

క. రామాగమనంబును గొని
ఆ మారుతి రాగ జూచి అక్కున జేర్చిన్‌
వేమారులు గంతులిడిరి
ఆ మారుతి తోడవారు అధికపు ప్రీతిన్‌||

క. రామాగమనము వినుచును
భామానుజ సహిత రాముబ్రస్తుతి జేయన్
ప్రేమాతిశయము మీరగ
భూమీనిన తెఱగు వచ్చి భూజనులెల్లర్‌||

క. పుష్పకమే దిగి రాగా
బాష్పావృత నయన జనులు బారులు దీర్చిన్
పుష్పపు సేసలు జల్లుచు
పుష్పకమునకు త్రోవనిచ్చి పురమేగంగాన్‌||

క. అల్లన నవ్వుచు పురజను
లెల్లర వీడ్కొల్పి రాముడేగియు పురికిన్
తల్లుల కడకేగి మొదల
చల్లని చూపుల ప్రణమిలి సాకేతుడనెన్‌||

క. తల్లీదండ్రుల మాటను
చెల్లించియు వస్తి నేడు క్షేమముగా మీ
ఎల్లర కృప తోడ మరలి
కల్లను మాటయె యెరుగరు కాకుత్సులిలన్‌||

క. దీక్షావస్తములతొ అల
సాక్షాత్కృత దివ్యమౌనిచందము దోపన్
రాక్షస సంహారి హరియు
తథాములైరి లక్ష్మణుతోడన్‌||

క. తమ్ముల గురువుల మంత్రుల
నిమ్ముల వరుసన గలసియు నిష్ఠత మెరయన్
కమ్మని మాటల ప్రణతుల
ఇమ్మహిపాలన గతముల నెల్లయు దెలసెన్‌||

క. అనుజుల కౌగిట జేర్చుకు
తనిసెను భరతుండు మిగుల ధన్యుడ నంచున్
మునుతా దెచ్చిన పావలు
అనుజన్మునికిచ్చి రాజ్యమర్పణ జేసిన్‌||

క. జనకజ కొగిట నిడుకొని
అనునాయకి యీమె యంచు అత్తలు మువ్వుర్
ఎనలేనంతగ మురియుచు
జనితోద్ధతి చెలగిరెంతొ జనములు పొగడన్||

క. ఊర్మిళ నిద్దుర బాపగ
కూర్మితొ లక్ష్మణు ననిపిరి కోరిక దీరన్
మర్మము యెరుగని సతి తన
ధర్మువు పాటించి లేచి ధవునికి మ్రొక్కెన్||

క. జనకజ కూడియు మువ్వురు
జనకుని తమ్ముల తనయలు చర్వీత చరణన్
వనవాసాంతము దనుకను
జననాయకి నాయకులయు చరితము వినగన్||

క. పురమెల్లను సంతోషపు
విరివానలు వీధులంట వీనుల విందై
పరిహాసపు మాటలతో
సరితూగెను దేవపురికి సరసపు వేడ్కన్||

జనకుని రాక

క. తనయను లక్ష్మణ అనుజుల
జనకుడు చూడంగ వచ్చె జయజయ ధ్వనితో
వినయాతీతుడు రాముడు
చని యెదురుగ తోడ్కొనొచ్చె జనకుని పురికిన్||

క. జనకుని కెదురేగి తనయ
కనులార్ధత వెక్కి వెక్కి కొగిలి యేడ్చెన్
అనునయ వాక్యపు సరణిని
తనయను ఓదార్చెనతడు ధన్యుడనంచున్||

క. రాజోపచార విధులతొ
రాజర్షియా జనకు సేవ రాజిత స్ఫూర్తిన్
భాజన భోజన ప్రదమయి
భూజనులెల్లరు అవునన పోడిమికెక్కెన్||

క. శిష్టాచారము మెరయ వ
శిష్ఠులు గురు బుధ శని రవి చెంద్రులు శుభులై
పుష్టిందనరిన లగ్నము
స్పష్టీకరణతొ నుడివిరి పట్టము గట్టన్||

క. మంత్రి సుమంతులు తోడనె
సంతసమని రామునాజ్ఞ చాతురి దెలసిన్
అంతట చాటగ బనిచిరి
సంతోషంబున జనములు సంభ్రమ మొందన్||

శ్రీ సీతారామ పట్టాభిషేకము

క. పట్టాభిషేక వార్తలు
చుట్టుంగల యెల్ల రాజ్య చుట్టంబులురా
పట్టు ఝరీ తాకీదులు
పట్టపు కేనుంగు మ్రోయ పంచిరి యెల్లన్||

క. తీర్థోదక కుంభంబులు
వార్ధోదక మణి కలశలు పావన చయముల్
పృథ్వింగల అర్థతతులు
సార్థత చేకూర్ప బడియె సాకేతు తటిన్||

క. గో వృషభాశ్వ మదేభము
లవ్యావృత సంఖ్యలగుచు నర్పితమయ్యెన్
దివ్యంబగు రాము పనిగ
సవ్యంబై ధరణి యెల్ల చాలగ గురియన్||

క. పుణ్యాహ వాచనంబులు
గణ్యంబుగ చదువబడగ కరణీయంబై
పుణ్య జలంబుల రాముడు
ధన్యంబని జలకమాడె ధరణిజ తోడన్||

క. మ్రోగెను భేరులు దిక్కుల
బాగుగ మేళాలు యాడె బారులు దీరిన్
పోగైరెల్ల జనంబులు
తూగుచు సంతోషవారి ్ధతోయజ ముఖులై||

క. పట్టు జరీ పుట్టంబులు
అట్టిట్టని కట్ట బెట్రి ఆ యిరువురికిన్
కట్టిరి కంకణ మురువులు
పట్టుగ నిర్విఘ్ను దేవు పదపడి గొలువన్॥

క. ముల్లోకంబుల వారలు
ఎల్లెడ సంభ్రమ గతి పృథివీనిన గతియై
వెల్లువలై రాజొచ్చిరి
ఉల్లంబున రామరాజ్య ముర్విని బర్వన్॥

క. కుంభాభిషేకంబుకు
కుంభించిరి రాశులెల్ల కుంకుమ మొదలౌ
సంబారంబులు వరుసగ
దంబంబిసుమంత లేక తద్ధయు వేడ్కన్॥

క. రాజోపచార విధులతొ
రాజొచ్చెను రామ విభుడు రాజిత స్ఫూర్తిన్
భూజనములు తన్ను గొలువ
ఆ జనకజ సీత తోడ ఆ సభకంతన్॥

క. సంబర గతి నేతెంచిరి
అంబారులు తీర్చి రాజ అధిపులు వెనుక
స్సంబారంబులు గొనుచును
అంభోరాజస్తమధ్య యావత్పౌరుల్॥

క. తరతమ స్థాయీ గతితో
అరమర లేకనె జనములు అందరు ఒకపై
వర రాముని కీర్తించుచు
రమెల్లను గ్రుమ్మరిలిరి భోగపు దళముల్॥

క. వరలోత్తమ గుణమౌ
మరకత మాణిక్య నీల మౌక్తిక మయమౌ
సురుచిర కీర్తితొ వర్ధిలు
తరతర ప్రదమౌ పటమును తలపై నుంచిన్॥

క. ప్రాఙ్ముఖ రవికాంతులు నా
వాఙ్మనస గోచరునకు వైభవ మొప్పన్
వాఙ్మధురుడు వసియిష్ఠుడు
దిఙ్మండల మేల పటము తిరముగ గట్టెన్॥

క. భూదేవుల యాశీస్సులు
వేదోద్ధతి మింటి కెగసె భేరులు మ్రోగన్
మేధురుడౌ రామ విభుడు
భూదేవియు సీత పొంగ భూమిని యేలన్॥

క. పట్టము గట్టుకు రాముడు
పట్టపు టేనుంగు నెక్కి పత్తన మెల్లన్
చుట్టియు వచ్చుచు జనులకు
పట్టుగ పలికెను సుముఖత పదిలము గూర్చన్॥

క. పెద్దల కెల్లను మ్రొక్కెను
గద్దెను యెక్కేటి వేళ గర్వోన్నతుడై
సుద్ధిగ సుదతులు ఆడగ
మద్దెల తాళాల మ్రోత మానుగ చెలగన్॥

క. భూదానాదులు మొదలగు
ధే దానంబులు వరుసగ దీప్తి చెలంగన్
ఆదర పద్ధతి నొసగెను
భూదేవులు సంతసింప భూధవుడంతన్॥

క. పట్టు ఝరీ పుట్టంబులు
పట్టుగనట వారి కెల్ల పదపడియొసగెన్
అట్టులె ఘోటక గజముల
దిట్టత సరి వారి కెల్ల దీటుగ నొసగెన్॥

క. నిగ్రహ దనుజ విభీషణ
సుగ్రీవాదులకు నెల్ల సోదర పంక్తిన్
అగ్రాసనాదులొసగి యు
దగ్రత రాజోపభోగ ధన్యత వెలయన్॥

క. నిండు సభా మధ్యంబున
మెండుగ కొని యాడి పాడి మేదుర ఫణితిన్
దండిగ సంతృప్తి పరచె
అండగ నిల్చున్న వాఁ[ర] అధిపుల నెల్లన్॥

క. అంగద జాంబ్యర్ధనుమల
పొంగుచు సరివారి మధ్య పొగడియు యెంతో
యింగిత పరుడౌ రాముడు
సంగతి యంతయు దెలిపెను సాహసులనుచున్॥

క. ప్రత్యేకంబుగ సీతయు
అత్యైకానంద మొంది అంజని సుతుకున్
ముత్యాల హార మొసగగ
అత్యాసతో పగుల గొట్టె అభవుని వెదుకన్॥

క. వాడల వాడల విందులు
మేడల మిద్దెల పొడవుగ మేలగు రీతిన్
ఆడుచు బాడుచు కుదువగ
గాఢంబగు ప్రేమ తోడ కాకుత్సుడిడెన్॥

క. పావని సీతా సుదతియు
తావక వర్ధించె వరుస తక్కువ గాకన్
భేవని తినగను కపులరు
ఏ వని కనలేదనిట్టి యింపగు చవులన్॥

క. రారాజుల కెల్లరకును
పారాలున్నట్టి విడిది పాన్పులు మొదలై
గారాబుల యేర్పాట్లతొ
సారాయిలు వేళ వరుస సానులు దేవన్॥

క. రారాజుల రాజు యనగ
శ్రీరాముడు సీత తోడ సిరులకు చెలువై
రారాజులు తన్ను కొలువ
స్వారాజ్యపు ప్రజల నేలె చాతురి మెరయన్॥

క. ఇక్ష్వాకుమండల మేలను
లక్ష్మీయుత రామచంద్రు లావగు మంత్రుల్
లక్ష్మణ భరత శత్రుఘ్నులు
సూక్ష్మగ్రాహులు మువురును శూరత తోడన్||

క. నాలుగు పదముల ధర్మము
గ్రాలంగా రాముడేలె క్ష్వాకుమండలమున్
ఏ లోటును కానబడక
లీలంజన కోటులెల్ల లెస్సైయుండన్||

క. నెల మూడు వానలెగయుచు
తుల తూగెను ధరణి యెల్ల తులలేదనగా
కలకల లాడుచు జనములు
యిల రాముని రాజ్యమెంతో యింపని దలపన్||

క. జారము చోరము జాడ్యము
పోరున్లే కెల్ల జనులు భూమిని సుఖతన్
పారము ముట్టుచు రాముని
పేరే జపియించు చుండ్రి పుణ్యము అనుచున్||

క. పాలను గురిసెను ధేనువు
లాలనతో పృథ్వి పండ లావుగ తనియన్
కాలము తిరుగుచు వచ్చెను
లీలల్తెలియంగ లేము లేశము ఎందున్||

క. కలుగవు లేచావులు మరి
కలుగవు సతిపతి వియోగ కార్యము లెందున్
కలుగవు కలతలు మదిలో
కలుగగ భువి రామరాజ్య గణ్యత కొలదిన్||

క. నెల మూడు వానలెగయును
ఇలబండెడు బండ్ల కొలది యింపుగనెంతో
కల కలలాడుచు మొదవులు
అల లేగలు గంతులిడగ నంబాయనుచున్||

క. సీతారాములు హాయిగ
పూతోటల వనములందు పూనిక నుండన్
పోతరికంబున చెలగెడు
చాతురి మరుడేసె పుష్ప సాయక తతులన్||

క. జలకేళుల వాహ్యాళుల
అల వారలు ప్రొద్లుగడుప అలసట దోచెన్
ఇల జాతకు రుచి వేడుక
నెల గడవుల తోడ సాగె నెలతకు బరువై||

క. శిత తేజము నిండుకొనియె
పతి తేజము తోడగూడి పడతికి వరుసన్
అతి సుకుమారము తోచెను
పతియూతగ నడచుచుండె భామా మణియున్||

క. కులగురువులు వశియిష్టులు
కులవర్ధనులను బడయగ కూర్మితొ పలికెన్
కుల జేజుల కీర్తిధనుల
కలకాలము వర్ధిలంగ కాకుత్సులిలన్||

క. ముగురత్తల మురిపాలతొ
మగనాలులు వెంట నడువ మగువయు యెంతో
బిగువుగా నడకలు చాచుచు
తగవేవురు తన్ను గొలువ తనియుచు వచ్చెన్||

క. మదిగల కోర్కెల నడుగగ
ముదితయు మునిపల్లె సీమ ముచ్చట దీరన్
పది దినము లుండగోరెను
సదయుడు రఘురాముడల్లె సమ్మతి బలికెన్||

****

ఉత్తరకాండ

క. శ్రీలక్ష్మిని చూలాలిని
మేలని యే విడచితొక్కి మేధుర మతివై
లీలా మానుష భావా
కాలోచిత దివ్య కార్య కారణ ప్రదుడా!||

క. చారుండరిగె విచారత
శ్రీరాముడు చూచి దాని సేమంబరసిన్
"ఏ రచ్చయైన గానీ
చారుడు తెలుపంగవలయు" సత్యము అనియెన్||

క. " చెఱలుండిన భామ కొనగ
వెఱి రాముడగాను నేను" వెడలుడు అనుచున్
చుఱచుఱ లాడెడి రజకుని
కఱకు తనంబును వినిచెను ఖలుడని దెగడిన్||

క. ప్రజహితవే ప్రభులకు అని
నిజమూహించిన ప్రభువుగ నిశ్చలమతియై
నిజభామను చూలాలిని
నిజమెరిగియు నడవి విడువ నెమ్మది పలుకన్||

క. ఇది యేమని లక్ష్మణుడన
అది ఇదిగాదనక పొమ్ము అవనిజ విడువన్
ఎది ఏలా జరుగగనగు
అది ఆలా జరుగగ తగు అంతయు విధిగాన్||

క. రాచరికము బహుకటువగు
ఆచరణము అంత కంటె అమితపు కటువౌ
ఈ చరితపు రాచకటుత
ఆ చంద్రార్కము పృథివిని అక్కజ పరచున్||

క. సీతారాముల కష్టము
లాతతమై వచ్చుచుండె నతి నిర్దయతన్
భూతనయను నిజభామను
ఏ తప్పిదమనుచు విడుదు నెవ్వనినందున్||

క. రామాజ్ఞగ సౌమిత్రియు
భూమిజ నిడుకొని రథమున పోడిమి దక్కన్
ఏమియు పలకుకక వదెనతొ
పామరుడౌ వాని పగిది భాషించ డొగిన్||

క. అంతయు వింతగ తోచెను
సుంతయు సీతయు పలుకదు సూడిద గాగన్
ఎంతయు విసుగని తోచెను
పంతాలాడిన వరుసన పలుకక యుంటన్||

క. అరదము నడుపడు పరుగున
బరువుగా తానుండు చేత భామిని తలచెన్
కరచరణంబులు మనమును
బరువై లక్ష్మణ కొమరుకు బాధగనుండెన్||

క. గంగోత్తరమైన నడవి
సంగతిగా రామునాజ్ఞ సాంతము అరయన్
సంగోరుగ సంగోరుగ
యింగిత పరియౌ మగువకు యిదియని తిరిగెన్||

క. "నాథా!" యనుచునె నేలను
బాధతొ ఒరిగెను ధరణిజ బావురు మనుచున్
మేదిని వినగను తన మొఱ
తాదలచెను తనదు కడుపు తనయుల గతికై||

క. మేదిని సుతకై అడలుచు
ఆదుర్దా తోడవచ్చె అచ్చపు తలియై
ఆదరమతియై పరుగున
ఆ దరినున్నట్టి తెరవు అనువని తెలుపన్||

క. దరిజేరియు వెత దీర్చియు
పరమాత్ముడు కలడు లెమ్మ పదిలము అనుచున్
నిరతము పతినే దలచుము
చిరముగ నుండంగ బిడ్డ చెరియొక ప్రక్కన్॥

క. దరిగల వాల్మీకాశ్రమ
పరిసర ప్రాంతంబు దెసకు పనిచెను దవులన్
వెఱగేమియు లేదనుచును
"పరమాత్మా" అనుచు సీత వగచుచు నుండన్॥

క. వాల్మీకాశ్రమ వాసులు
కేల్మొడుపుగ వచ్చి చూచి కేల్గొని లేపిన్
వాల్మీకుల వారి కడకు
తాల్మితొ తేవంగ జూచి "తల్లీ" యనుచున్॥

క. " ఎవ్వర వీవన" నామెయు
నెవ్వగతో "లోకమాత" నేనని పలుకన్
"నివ్వెరపోకుము తల్లీ"
"నవ్వుచు నా కడకు రమ్ము" నయమౌనన్నీ॥

క. జనకుగ దలచుము మదిలో
జననాయకి వౌదు వీవు జననివి కాగా
జననాయక రూపంబులు
జననీ ప్రసవింతు గాక జాగృతమమ్మా॥

క. యనుచును లోపలి కనిపియు
పనులన్నియు దీర్చులాగ పనచగయువిదల్
కనురెప్పలాగ జూడగ
జననాయకి బరువుతోడ జరిపెడు దినముల్॥

క. దినదిన మొక్కటి వరుసన
వెనుదిర్గియు జూచినటుల వెడలగ నెలలున్
కనియెన్బిడ్డల నిర్వుర
జననాయకి లోకమాత జననియు యగుచున్॥

క. జలకము లార్చిరి యువిదలు
కలకల లాడెడి కవలల కడవల కొలదిన్
సలసల కాచిన తొరిపిన
మలినము లేనట్టి నీట మక్కువ కొలదిన్॥

క. ఉయ్యెల లూపిరి కొమ్మల
పయ్యెద కొంగులు కవలుగ పన్నిన వారై
వయ్యారంబుల నడకల
అయ్యరొ కోలాట లాడ్చు అధికపు ప్రీతిన్॥

క. లవకుశు లనియెడి నామము
లవహితమై యుండు చేత ఆ బుడుతలకున్
కవనాఢ్యుడు వాల్మీకులు
లవలేశము గొంకులేక లాలన యిడియెన్॥

క. సీతాసుదతినె దలచుచు
ఎంతో చింతను దినముల నెంతో కటువై
వింతగ గడిపెడు రాముడు
వింత గదా దైవమాయ వింతల వింతౌ॥

క. కలగా దోచెను రాముకు
లలనా మణి జలకమాడి లక్షణవతియై
మిలమిల లాడెడి బిడ్డల
నలరింపుచు రొమ్ము నందు నయవిధి పెంపన్॥

క. మనమున క్రుంగెను పరిపరి
తనియగ తానోచలేదొ తనయుల జూచిన్
పనిచిన పాపము అడవుల
అనయము తా వెంట రాదొ ఆ జనకజనున్॥

క. దినముల వరుసన బాలురు
దినమొక ఛాయగ బెరుగుచు ద్విగుణీకృతులై
జననియు యెంతయు చింతిల
ఇనకులు ఛాయల దనరుచు యింతయు యెంతన్॥

క. ప్రాకుట నడచుట మొదలుగ
ప్రాకటమగు విద్దెలెల్ల ప్రాచేతసుచే
ప్రాకామ్యము తోడవినికి
ప్రాకబ్బము లెల్ల నేర్చి ప్రాభవ ఘణితిన్||

క. చతురోపాయపు రీతులు
అతులితమౌ అస్త్ర విద్యలన్నియు వారల్
ధృతి దూలుచు పూర్వకలన
మతిమంతులు అగుట గూడ మక్కువగొనగాన్||

క. సామముతోడను వాదము
రామాయణ గాథలెల్ల రహిమిగులంగా
కమ్మగ బాగడనేర్చిరి
ఆమనిగా పాడుచుండ యౌదల లూపన్||

క. వారల అభినయ గీతలు
పారము ముట్టంగనంటు పామరుకైనన్
వీరము హాస్యము శాంతము
రౌద్ర భయానక వరుసలు రమ్యములగుటన్||

క. ప్రజ్ఞ దనరి వారు గురుని
యాజ్ఞ ప్రకారంబు పురపురంబుల బాడిన్
వాజ్ఞిఖ రామకథానిక
తజ్ఞలు అజ్ఞలు విని కని తనియగ వేగన్||

క. వారల బిలిచియు భూమిజ
దూరము యేగంగ వలదుత్తర దిశకున్
రారాజుల సుముఖంబులు
దూరము తెలియంగనగును దుర్ఘయమగుటల్||

క. వినయత జూపియు రండన
పనిగొని వారుత్తర దిశ పట్టుగ నేగిన్
జననాయక సౌధంబుల
జనపద పట్టణ పురముల జనప్రియులగుచున్||

క. ఏగ నయోధ్యపురి దరి
వేగురు ఎదురేగి వార్ల విధములు అరసిన్
వేగమె ప్రభులకు దెల్పిరి
రాగము పుట్టంగ రామరాణువ లెగయన్||

క. బాలుర జూచుచు రాణులు
చాలగ చింతించి సీత ఛాయలు అరసిన్
బాలుర నక్కున జేర్చుకు
వేలుగ ప్రశ్నించి చూచి బెగ్గిలు రగుచున్||

క. ఫలభక్ష్యంబులు వలువలు
విలువైనట్టివి నగలను బిడ్డల మేనన్
పలురకములుగా తొడిగియు
అల రాముని చిన్నతనము ఆకృతి గొనగాన్||

క. పాటల పాడెడి వారల
ఆటల వాటంబులరయ అవయవ సొంపుల్
మేటులు సీతారాముల
దీటు తనంబుల సరిపడి దీప్తి చెలంగన్||

క. తాతా మాతల నామము
భూతాదుల తెఱగులన్ని భూవిభుడడుగన్
పంతాలాడుచు యిరువురు
సంతోషంబుననుడివిరి సంబరపడుచున్||

క. జనకులు ఎవరని అడుగగ
వినియుంటిమి ఒక్కమారు విభుడొక్కరుడే
జనకులు సర్వుల కనుచును
వినిపింపగ మాదు తాత విభువర కాదే||

క. అనుచుం బలుకగ రాముని
కనులందున నీళ్ళ పొరలు క్రమ్ము కొనంగా
ఔననుచును వారి సరణి
తనయుల వలె చూచు రాజు తండ్రేసుండీ||

క. అనుచున్నక్కున జేర్చియు
కనులార్ద్రత తీరు దనుక కన్నులు తనియన్
పనిగా చూచుచు వారల
జనకజ సీతా సుతులుగ చాలగ తలచిన్॥

క. బొటబొట కన్నీరొలుకుచు
చటుకున మరుగౌచు పల్కె సదయులు వినగన్
పటుతర బాలుర చేష్ఠల
కిటులని వేరాడరాదు యే ఒక్కరుడున్॥

క. బాలుర చైదము లెల్లను
మేలనిపించుచు జనముల ముగ్ధుల జేయన్
కాలము తెలియక వారలు
ఆలాపనతో తుదవరకల్లే యుండన్॥

క. గురునానతి పైకొని యా
గురుకుల వాసపు బుడుతలు గుర్వర్థముగా
తిరుగుచు దేశము లెల్లను
తిరముగ నేనంగ గడువు తీరుట తోడన్॥

క. తరుగని కీర్తి ధనంబుల
అరిదిగ గైకొన్న చయము అర్పణ జేయన్
గురుతర బాధ్యత తిరిగిరి
గురుకులముకు వేగ బోవ గురుతర బుద్ధిన్॥

క. బిడ్డల ఒంటిని గలయా
వడ్డాణంబుల తొడవులు వయ్యారంబౌ
దొడ్డధనంబులు గన నిజ
గడ్డకు జనియున్న తెరగు కనుపడజొచ్చెన్॥

క. సీతా మాతయు తనయుల
చేతల నెల్లయును దెలసి చెంతకు దీసిన్
ఆతురమున ప్రభుని తెరగు
చేతల వినియున్ పలువుర క్షేమము లరసిన్॥

క. తనయుల నబ్బకు చేర్చ
న్నునువేదన పొంది పొంది ఆతురపడుచున్
అనువగు త్రోవల వెదకుచు
అనునాయకి జనకజాత్మ నట్టిటు లాడెన్||

****

కుశలవకాండ

శ్రీరాముడశ్వమేధము చేయుట కుపక్రమించుట

శ్రీజనితా స్థుతి పాత్రుల
తేజమునన్ నీదుసాటి తోజోప్రదులన్
ఆ జనకజ కన్న సుతుల
వేజని కొనిరా నరుగవె వేరెవ్వరనిన్||

క. ఏలన్రాముడు రాజ్యము
ఏ లోటును లేక జనులు యీప్సిత పరులై
చాలగ తూగుచునుండిరి
మేలగు త్రోవల నడచుచు మేదిని పొంగన్||

క. హయమేధంబొనరింపను
నయశీలురు రామ విభుని నమ్మిన వారల్
జయవిధి నెరపెడు మంత్రు లు
భయ తారకమౌ విధముగ పలుకగనంతన్||

క. నయవిధి రఘుకుల సోముడు
హయమేధంబొనర జేయు ననియెడి వార్తల్
పయనించెను ఎల్ల దిశల
జయశబ్దము ప్రతిధ్వనింప జనపద త్రోవల్||

క. బంగరు సీతను పోయగ
పొంగుచు దెచ్చిరి పసిడిని పోగుగ నెంతో
అంగాంగపు తీర్లు దనరె
రంగౌనా సీత బొమ్మ రాజిత స్ఫూర్తిన్||

క. పవనుని మించిన వడిగల
సవనాశ్వమునొకటి దెచ్చి సరిగా నుదుటన్
"జవసత్వంబులు గలవా
రెవరైనను బట్ట వచ్చు యీ హయరాజిన్"||

క. అనియెడి శాసన ఫలకము
జనవరు చే కట్టజేసి జగతిని విడువన్
జనపద పట్టణ పురములు
అన నేటికి అడ్డులేక అవధులు లేమిన్||

క. అశ్వము వెంబడి నేగుచు
పార్శ్వంబుల గల మగధయు బర్బర పాంచా
లశ్వపురీ కుంతలతల
విశ్వంభర వరపురములు వేగమెగడచిన్||

క. అడవుల వెంబడి నేగగ
బుడుతలు లవకుశు లడవిని పులకితులగుచున్
అడుగుల సవ్వడి విని యటు
మెడలెత్తియు చూచి అశ్వమెవ్వరిదనుచున్||

క. నుదుటన్గల యాఫలకను
వదలక చదువుచును వేగవహ్యాయనుచున్
పదరా పట్టంగనగును
ఎదురొచ్చెడిదేమొ చూత మీయడవందున్||

క. అనుచున్లవకుశులొండొరు
లనయంబున పట్టి దాని నరటికి గట్టిన్
అనువగు వారల నచ్చట
నునిచియు నేగిరి గురుకుల ఉద్యోగములన్||

క. హయమటు గట్టంగ బడగ
హయ రక్షకులైన భరత అనుజుడు వేగన్
నయమున విడువుడు తగునన
భయమేమియు లేక వారు పకపకనగుచున్||

క. తురగము గట్టియు నేగిరి
ఇరువురు బుడుతలు లవకుశులనియెడి వారల్
ఇరువురు రాకనె యేగుడు
తరమా ఆ హయము తాక తక్కులకేర్కిన్||

క. అనియెడి వారల మాటలు
వినుటకు కటువౌచు దాక విసవిసపరులై
ఇనకుల సోముని తురగము
కనలేదా నుదుటివ్రాలు కట్టగ దీనిన్‌||

క. కనియే కట్టితి మనుచున్‌
వినయంబుగ పల్కు పల్కి వీరులు ఎవరో
అనిలో తేలగ వలయును
వినయపుమాటలు తగవని వీరత పలుకన్‌||

క. మిత్రత పలికె శత్రుఘ్నుడు
ఆత్రము తగదిట్టి పనుల కవధులు లేవా?
పుత్రత దలచెడు రాముని
మిత్రత పాటించి తురగ మివ్వుడు లేదా!||

క. బాలకులన్నుగ్గానీ
చాలగ నొవ్వంగ జేసి చక్కగ వాజిన్‌
లీలగ గైకొనమె రయము
బాలురు మీకేల నయ్య ప్రభువుల తోడన్‌||

క. అనగన్భరతుడు నయమున
వినుడోయీ బాలులార విజ్ఞత తోడన్‌
అనవసరపు తగవు తగదు
ఎనయగు తురగము లిరువది యిత్తుము పైగా||

క. ప్రభుడే తండ్రియు తల్లియు
ప్రభుడే దైవము ప్రజలకు ప్రభువుల ప్రభుడై
ప్రభ వెలిగెడు రామ విభుని
ప్రెభ తెలియగ జేయుడెంత పిల్లలు అగుటన్‌||

క. ప్రభువులు ఎవరీ వనముల
ప్రభులము మేమే అగుదుము ప్రభ మిగులంగా
విభవము చేకూర్చు మిగుల
ప్రభ తెలియగ పట్టినాము ప్రభువుల వాజిన్‌||

క. దిట్టత లేదా మీలో
అట్టిటు మాటాడి యెంత అడిగిన గానీ
పట్టియు వదలుట యెరుగము
ఎట్టుల వచ్చిరి తగుదని యేమనుకొనిరో!||

క. కట్టిన ఘోటము కదుపను
పట్టుడు విల్లంబ్లు వేగ భండన భూమిన్
తట్టో మట్టో తెలియును
దిట్టత లేకున్న వెనుక తిరుగుడు వేగన్||

క. సూటగు మాటల పోటులు
వాటముగా మనములందు వడిగా దాకన్
మేటులు భరత శత్రుఘ్నులు
దీటుగ రణమును బరుపగ తిరముగ నిల్వన్||

క. మంత్రణ జేసియు విడిచిరి
తంత్రము లేకేమి వారు తలకొక యమ్మున్
యంత్రపు బొమ్మల వలెనే
మంత్రపు బలమున్న దొల మ్రాన్పడియుండన్||

క. దవ్వుల నుంచిన చారులు
సవ్వడి లేకనె పరుగిడి సంగతి యెల్లన్
నివ్వెఱబోదెల్ప వినియు
నవ్వుచు పొండని పలుకుచు నగరికి పోయిన్||

క. లక్ష్మణు రా కబురంపియు
సూక్ష్మంబుగ పల్కరించి సురుచిరగతుడై
లక్ష్మణ సమ్మోహన మిడ
యిక్ష్మాజజులెవ్వరొదురిక్ష్వాకులపై||

క. భరతాదుల బంధించిన
చిరుతల చూడంగ నేగ సిద్ధము కమ్మా!
బిరుదగు వారల చరితము
చిర మంటగ తెలియ వలయు చెచ్చెర రమ్మా!||

క. తురగము విడిపింప వలయు
భరతాదుల బంధమూడ్చి భద్రత కాగన్
తరుణము గాపాడవలయు
సురుచిరమౌ క్షాత్రకులము సుస్థిర మౌగాన్||

క. రథతురగాదుల వేవుర
పథికుల సరివారి గూర్చి పదిలము వేగన్
అధికము పోకనె కదనము
విధమనుచు ప్రజలు పలుకగ విధికృత మనుచున్||

క. బిడ్డలపై ధనువూనుట
దొడ్డతనం బెట్టులౌను దుర్జయ మగుచో
అడ్డంకులు తొలగించుకు
బిడ్డలతో గూడి పురికి విచ్చేయ నగున్||

క. బిడ్డల గతికై వగచెడి
అడ్డంకిని తీర్చి వేగ అవ్వని జయతో
దొడ్డత చేకూరునటుల
బిడ్డలతో దెచ్చుటొప్పు పెద్దలు మెచ్చన్||

క. చారులు దెల్పెడి విధముగ
ఆ రాముడు లక్ష్మణుండు అరుగగ నంతన్
వారిని జూచిన బాలురు
వీరును వారును సరిసరి వేరేమి అనన్||

క. పోలిక లొకపై యున్నవి
చాలగ చింతించి చూడ ఛాయలు దక్కన్
మేలగు రూపులు వీరివి
నీలము అతగాడి రంగు నేమనవచ్చున్||

క. తొలకరి మేఘము కాదొకొ
తెలిమౌనులు ముగ్ధలౌట తప్పేమి యగున్
ఇలయాతని వర్ణింపను
అల విష్ణుని యాకృతౌగ అన్నిట సరియై||

క. ప్రక్కన గల యా తేజుడు
యొక్కుడు మరియొక్క ఛాయ యెంతయు పసిడౌ
ఒక్కటి రూపములన్నిట
నిక్కము కవలని పలుకగ నిజమో కాదో॥

క. చందురు బోలిన మోములు
అందములౌ కనులలోని అరుణిమ కాంతు
ల్చందము నేమని బొగడుదు
ఎందును సరిలేదు జగతి యిది యని బోల్పన్॥

క. శ్రీకారములౌ కర్ణము
లేకాకృతి బాహుతేజ మేమన వచ్చున్
భీకరమా భుజ స్కందము
లాకరమై లక్ష్మి విడని అవయవ సొంపుల్॥

క. వీడని రాజసతేజము
గాఢములా కనుల తీర్లు గర్వోన్నతితో
వీడని ధనుధర హస్తము
ధృడతరమా రొమ్ము నడుము ధృతి మిగులంగాన్॥

క. పదములు పద్మము లౌనన
ముదమారెడి తొడ ద్వయంబు ముచ్చట కటియౌ
కుదురగు సంపగి నాసిక
కదలాడగ వాని సొంపు కన్నుల కింపౌ॥

క. ఆకృతి మేలౌ యీతని
వాకృతి యౌనన్నవచ్చు వాచా పటిమన్
ప్రాకృత సంస్కృత భాషణ
ఏకృతి దాల్పంగ నౌనొ యింపుగ వినగన్॥

క. అరటికి గట్టిన యశ్వము
నరనాయక రాము రాక నచ్చిన దౌటన్
కరతాడన సకిలింపుల
నెరిగించెను తనదు జాడ నేర్చిన దౌటన్॥

క. యాగాశ్వని బంధించిన
జేగీయులు ఎవ్వరనుచు శేముషిబొగడిన్
వేగము చూడంగ నగు నా
భోగులు యోగులు ఎవరలొ పేర్కొన తగుగా||

క. లవకుశనామాఖ్యులుగా
వ్యవహృతమౌ కవలలు తగు భండన వీరుల్
పవనుని మించిన వడిగల
జవనాశ్వము గట్టినట్టి చతురులు యిరుగో||

క. అనుచున్ పేర్కొను చుండగ
వినయతతో వచ్చి నిలచి విభునికి మ్రొక్కన్
ఇనకుల ధీరుడు బదులుగ
అనుపమ కీర్తియు చిరాయులంచును పల్కిన్||

క. ధీరత తెలిసెడి తేజము
వీరత శూరత తగతగ భీరులు గాకన్
వరరాముని యజ ఘోటము
పొరపాటుగ గట్టియున్న పో తగ విడువన్||

క. కోపము తగదొకొ మాపై
వాపోవగ యేమి కలదు వాజిని విడువన్
సాపేక్షత చూపతగదొ
ఆపేక్షతొ యడుగుచుంటి మన్యత లేకన్||

క. యాగాశ్వము కట్టబడగ
యాగము పరిపూర్తి గాదు హేతువు వెదకిన్
యాగము తుదముట్టు దనుక
యాగాశ్వము వెంట సభలు యోధము యెపుడున్||

క. వెన్నంటి వచ్చుచుండును
ఎన్నటికైనా భటచయ మీ హయరాజిన్
పన్నుగ గైకొని పోదురు
వెన్నుడు దిగి వచ్చెనేని విడువరు దీనిన్||

క. అశ్వాపేక్షత కలిగిన
అశ్వంబులు కోరిననిన్ని ఆదరఫణితిన్
శశ్వత్కీర్తిలు యజ్ఞకు
డశ్వము విడువంగ నిచ్చు అందుడు వేగన్||

క. ఒరునకు కీర్తిని నొసగెడు
వరకార్యము చెఱుపరాదు పరహిత బుద్ధిన్
నరనాయక మణులిరువురు
నెరమతులై విడువుడశ్వి నెమ్మది కాగన్||

క. పైగా మీగల కోర్కెలు
వేగంగా దీరగలవు వేడుడు వేగన్
ఏ గతినైనను హయమును
వేగంగా విడువ తగును వీరత కొలదిన్||

క. అనియెడు పల్కుల కిర్వురు
వినుచుంటి మీ మీదు పల్కు వీరత తక్కిన్
అని జేయక అశ్వంబును
వినుడీ విడువంగ బోము వీరత లేదే||

క. మును వచ్చిన అనివీరుల
అను జన్మలు గాగవచ్చు అచ్చపు రీతిన్
కనుదమ్ములు మాట తెఱగు
వినుచుండగ తోచుచుండె విశదము కాగన్||

క. తెలుపుచు నుంటిమి తుదిగా
పలుతెఱగుల మాట లేల పట్టిన హయమున్
పలుకుల వెంబడి విడుచుట
కలుగదు వేయేలనయ్య కదనము గాకన్||

క. కదనపు త్రోవలు తెలియున
కదనము కదనంబు యంచు గబగబ పలుకన్
కదనపు పద్ధతి దెలియుడు
కదనము సరివారి మధ్యె కాంక్షింపనగున్||

క. బాలురు అగుటచె మీరలు
చాలగ చింతించు చుంటి చేయగ లేకా
ఏలా గొట్టుట మిమ్ములా
పాలేకారంగ నౌనొ పసికూనలుగా||

క. ఎంతటి యౌదార్య గుణము
వింతగ మాటాడజెల్లు విజ్ఞులు యగుటన్
ఎంతగు తీయని మాటలు
వింతగదా హరిణి నేయు వేళను లేదే||

క. బాలకులగు మీ కెటులుగ
మేలగు ధర్మంబు దెలియు మేధుర ఫణితిన్
చాలగ దెలియుచునుండెను
తూలగ వాల్నెయు వేళ తోయజనేత్రా||

క. తాటకి దునిమిన నాడే
మేటి గుణంబేట్కిజనియె మేదిని లేదో?
దీటగు వారికి చేతలు
సూటిగ రాలేక మీరు చూపెడి త్రోవల్||

క. నుదుటను గట్టిన ఫలకము
మదినూహించని పనియని మక్కువ తోడన్
ఎదురేమి యుండబోదని
ఎదతెలియగ వచ్చెనయ్య ఎంతయు వింతౌ||

క. సామము దానములైనవి
పామరులముగాదు మీరు పల్కిన వెల్లన్
ఏమరి నిజమని నమ్మగ
సోమరులము గూడ కాదు శూరత కొలదిన్||

క. వాదము చేయక తొలగుడు
ఏదారిన వచ్చినారొ యింటికివేగన్
లేదా ధన్వులు పట్టుడు
మీదో మాదో హయమటుమీదన్ తెలియున్||

క. భగ్గున లేచెను లక్ష్మణు
డగ్గల మగు కోపతాప మాపగలేకన్
తగ్గని పల్కగ రాముడు
స్రగ్గుచు లక్ష్మణుడనియెను సాదరమొప్పన్||

క. మురిపెపు రూపులు చూడగ
దురితపు మాటల చెయిదము దుర్జయ మగుడున్
పరిపరియోజన చేయగ
తరతమ్యత లేక పలుక తగదుర సుండీ||

క. యోచన చేయని వారలు
వాచాలత్వపు దురుసున పలు తేలికగా
నీచత పల్కుట వినమే
యోచన చే గుణ మధికపు యుద్ధతి గనదే||

క. మాలే మనసుకు బాటగు
వాటపు మాటలె తెలిపెడు పాటవ గుణమున్
దీటగు చేతలు జగతిని
వాటముగా నిలచి యుండు వహ్వాయనగాన్||

క. బాలురు తెలియక పల్కిన
వీలగు విధముల గురువులు విజ్ఞత చెపరే
ఏలా మాతాపితరులు
యీలా మిమ్ముల విడిచిరి యిచ్చగు రీతిన్||

క. వాదము చూడగ గడసరి
చేదపు మాటలు వినగను భీకర మగుగా
చూదము అనగా బుడుతలు
వాదములేలయ్య మాకు వడిగా హయమున్||

క. ఇచ్చెదరో మరి తగవుకు
చొచ్చెదరో చూచుకొండు శూరత కొలదిన్
మచ్చిక మాటలు కుదురవు
హెచ్చిన వాదము తదుపరి యింతయు యెంతన్||

క. పసిబాలురమని మీరలు
వెస నూహలు చేయ తగదు విడువగ నమ్మల్
పసజూపగ నున్నారము
అసహాయులరంచు మీరు అద్భుత మందన్||

క. అమ్మయు తాతయు నేర్పిన
సమ్మోహన మిడ మునుపట సమరములోనన్
వమ్మైనున్నారనుజులు
ఇమ్మహి వారల దెసగనుడిమ్ముగ వేగన్||

క. రావణు దునుముట కాదిది
ఆ వాలిని కుంభకర్ణులణచుట కాదే
దేవేంద్రుని రథమెక్కడ
యీ వేళను చూడతగును యిద్ధరి మహిమల్||

క. ఇద్ధరు కిద్ధరు ఎదురయి
సిద్ధముగా నిలువబడిరి చెఱియొక తట్టున్
యుద్ధము చేయుచు ధనువుల
నిద్ధిద్ధని వేయదొడరు యిద్ధర కిద్ధర్||

క. తానేర్చిన అస్త్రంబుల
తానేర్వక వచ్చియున్న తక్కుంగలయా
భూనాయక మణులిర్వురు
భూనాయకి సుతులిరువురు భోరన విడువన్||

క. నడుమనె ద్రుంచుచు వడిగా
అడుగడుగున త్రిప్పి కొట్టి యద్భుత సరణిన్
బుడుతలు లవకుశ నాములు
ఎడమీయక రామలక్ష్మ ్ణలెంతయు కినియన్||

క. అనుపమ రణమును నెఱపుచు
కనుమిదె మీ వంశక్రమము కనుగొనబడుగా
అనుచును ధన్వుల నెత్తిన
వినుచును వాల్మీకులంత విస్మయ పడుచున్||

క. ఆగుడు ఆగుడు అనుచున్
దాగుడుమూతలు తగదని ధన్యుల రంచున్
రాగము పుట్టగ బల్కెను
ఈ గతి యుద్ధము తగదని యినకులమందున్||

క. రామా! సీతా సుతులిరు
ఆ మాతయు యున్నదింట ననుచును వడిగా
భూమిజ గొనిరా పంపగ
భూమిజ తన తల్ని వేడె భూసతి రావన్||

క. బిడ్డల జూపియు ధవునకు
బిడ్డా! మీ జనకులంచు పేరిన భక్తిన్
దొడ్డగ పల్కుచు తనకిక
అడ్డేమియు లేదు అంచు అవనిని క్రుంగెన్||

క. రాముని పదపద్మంబుల
భూమిజసుతులిర్వురపుడు పొక్కుచు నెంతన్
భూమిని పుట్టిన ఫలమని
భూమీశుని చేరి మ్రొక్క భూధవుడంతన్||

క. బిడ్డల నక్కున జేరిచి
దొడ్డగ కొనియాడి ఋషిని తోయజముఖికై
పడ్డటి వేదన నెల్లన్
బిడ్డల జూచుచు క్రమగతి విడిచెను నృపుడున్||

క. తనయుల నిర్వుర దోడ్కొని
తన పురముకు రాముడేగ తక్కుంగలయా
జనపదులెల్లరు వేగన్
జనితోద్ధతి జూడ వచ్చి జనకజ సుతులన్||

క. జనకుడు వచ్చియు మనుమల
జననికినై వగవ తగదు జాగృత మనుచున్
అనుపమ రీతుల దెల్పుచు
జనకునిగా తనదు బాధ జనులకు వినిచెన్||

క. అశ్వము విడిచియు లవకుశ
లశ్వము వెంబడి వెడలిరి అర్ధము లేమిన్
విశ్వంబెల్లను తిరిగియు
అశ్వము రా వెంట వచ్చి అయ్యోధ్యకుకున్||

క. రాగము పుట్టగ రాముడు
యాగము పరిపూర్తి జేయ అవనిజప్రతిగా
బంగరు సీతను పోయగ
కంగారున జనకజంచు కరమున తాకెన్||

క. జనకుని అధ్వర్యంబున
ఇనకులు యాగంబు దీరె నినుమిడి వరుసన్
జనములు యోహో యనుచున్
జనితోద్ధతి మించి యెంతో జై జై పలుకన్||

క. సీతా సుతులను జేర్చుకు
ఆ తాతయు బామ్మలెంతొ ఆత్మీయతతో
ఆ తావుల వాల్మీకుల
సీతావృత్తాంతమెల్ల శేషము లేకన్||

క. తండ్రులు తల్లులు తమ్ములు
గుండ్రముగా చేరి వార్ని గుసగుస లాడ్చున్
సాండ్రారణ్యపు జీవన
గండ్రతనము లెల్ల వినుచు గర్వోన్నతులై||

క. బాలురు పెరిగిన త్రోవలు
మేలుగ ఆ మాత సీత మేధా పటిమన్
బాలుర పెంచిన విధమును
కాలము కొఱకై వగచుచు గడపిన దినముల్||

క. వాల్మీకుల యాదరణము
కల్మిలేమో విడువక గడపిన దినముల్
తాల్మితొ యాశ్రమ వాసులు
వాల్మీకుల మాట చొప్పు బుద్ధులు అగుచున్||

క. సీతాసుతులను తమ వలె
ఏ తావుల విడువకుండ యీ వర దనుకన్
సొంతము తమదే అనునటు
ఎంతో ప్రేమతొ గడపిరి యింతయు యెంతన్॥

క. అడవుల విడిచిన దాదిగ
కడదాకను వినుచు వినుచు కన్నుల నేడ్చెన్
తడయక బిడ్డలు తెలుపగ
వడివడిగా ఆలకించి వాపోవ మదిన్॥

క. సతినెడ బాపిన పాపము
పతినంటియు క్రుంగదీయ పదపడి మిగులన్
గతులకు దూరము కాగా
మతిలేనట్లుగ మనమున మాంద్యత ఒడమన్॥

క. పట్టము గట్టను కుశునకు
గట్టిగ రాముడు పలుకగ గమకపు త్రోవల్
జట్టుగ మ్రోగించి రయము
అట్టులె గావింప బడియె నందరు మెచ్చన్॥

క. బిడ్డల చేరంబిల్చియు
దొడ్డౌ ఇనకులపు తీర్పు దుర్జయ మగుడున్
బిడ్డా వినుడని పలెక్కను
దొడ్డౌగద్దెక్కు వేళ దుస్సహమైనన్॥

క. ధర్మాధర్మపు సూక్ష్మాలు
ధార్మిక గుణుడౌచు దెలసి తాలిమి తోడన్
ధర్మము తప్పక నడచుచు
ధర్మము కాపాడు వాడె ధన్యుడు యిలలోన్॥

క. ప్రాణము కంటెను మానము
మానము కంటెను విలువగు మాటయు యెంతన్
ప్రాణము వదలియునైనను
మానుగ కాపాడుటొప్పు మాన్యుడు యెంతన్॥

క. పాలన జేయుడు తమ నిజ
కుల వర్యుల కీర్తి కెంతొ కూరిమి గూర్పన్
మేలగు తెఱగుల బరగుచు
ఆలన పాలన వినుచును ఆదరబుద్ధిన్||

క. మంత్రుల సామంత భటుల
తంత్రము లెల్లయును వినుచు తత్పర మతియై
మంత్రాలోచన కనువుగ
తంత్రము నడిపింపు జనుల ధన్యుల జేయన్||

క. చాలా కాలము జేసిన
పాలన శ్రీరాముడు యము ప్రార్థన వినియున్
లీలా మానుష రూపము
కాలోచిత విధికృతమని కడదేర్చుమదిన్||

క. సూక్ష్మపు పల్కులు పల్కుచు
లక్ష్మీ మానస విదితునిలా భీకరుడై
లక్ష్మణ భరత శత్రుఘ్నుల
లక్ష్మీధామంబు జేరులా నాజ్ఞయిడిన్||

క. సత్త్వరవతుడై సరయూ
సత్త్వ సమాన్విత జలముల సరగున కృంగన్
సత్త్వ సమాధిత మునివర
సత్త్వులు వానర అధిపులు సర్వులు వరుసన్||

క. పుష్పక మధిరోహించియు
పుష్పములై విష్ణుధామ పుష్పిత వనమున్
పుష్పములై అనుదినమును
పుష్పించుచు యీశ్వరాజ్ఞ పూజిత మౌగాన్||

క. రాముని నంటియు నేగిరి
కామాతురులవుచు స్వర్గగాములు వేగన్
రాముని చరితము క్రమగతి
భూమిని వ్రాసిన వినినను పొందెడు సుఖముల్||

క. స్వస్తి ప్రజానీకములకు
స్వస్తిల గో గజ చయముకు స్వస్థత కాగన్
స్వస్తియు భూదేవాదికి
స్వస్తియనగ గూరు స్వస్తి సర్వుల కెల్లన్||

శ్రీశ్రీ వాణీ వరప్రసాదులబ్ధ విబుధ జన విధేయ వడ్డాది వాసి మౌద్గల్యస గోత్రార్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశ సత్యనారాయణాంబ తనూభవ, పటుతర మహనీయ వాద వాచా రచనా గణిత తార్కిక చతుర చినజోగిరాజు నామధేయ ప్రణీతంబైన రామాయణ మహాకావ్యము కుశలవకాండతో సహా సర్వము సంపూర్ణము.

మంగళం మహత్ శ్రీశ్రీశ్రీ

రచయిత : మండపాక చినజోగిరాజు

పుట్టినస్థలము : వడ్డాది, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్

పుట్టిన తేది : 12 / 07 / 1931

ఉద్యోగము : రిటైర్డ్ టీచర్, హైదరాబాద్–72. 8688553902

అభిరుచులు : గ్రంధ రచన, సత్సాంగత్యము, చిత్రలేఖనము, చదరంగము, సమస్యాపూరణ, ఆశువు

బిరుదులు : కవిరాజు, శ్రీ, మహాకవి

ఇతర రచనలు

సూర్యస్తుతి (నక్షత్రమాల),

వేంకటంమణా శతకము (శ్రీనివాస కళ్యాణము)

కళ్యాణ వెంకటేశ (గీత శతకము)

భువన విజయము (పద్య నాటకము)

శ్రీమదాంధ్ర మహాభారతము – (చంపు కావ్యము)

శ్రీ కృష్ణ లీలా తరంగిణి (మహాభాగవత పూర్వార్ధము–పద్య గ్రంధము)

ఉత్తర హరివంశము (మహాభాగవత ఉత్తరార్ధము–పద్య గ్రంధము)

భగవద్గీత (పద్య గ్రంధము)

కుమార సంభవము (పద్య కావ్యము)

రాఘవ పాండవీయము నకు (రామాయణార్ధము మరియు భారతార్ధము)

జీవబ్రహ్మైక సిద్ధి (తత్వ విచారణ)

ఉపనిషద్సారము

రంగ రంగ (శ్రీ పాండు రంగ) శతకము

కాళీస్తవము (పద్యములు)

Still Alive (An Immortal)

వాణీ వీణా పాణీ శతకము

కరోనా ప్రహసనము

ఆత్మ ప్రబోధము

దుర్గా స్తుతి

భద్రకాళీ వీరభద్ర పరిణయము

రచయిత : మండపాక చినజోగిరాజు

పుట్టినిస్థలము : వడ్డాది, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్
పుట్టిన తేది : 01 – 10 – 1930
ఉద్యోగము : టీచర్
అభిరుచులు : గ్రంధ రచన, సత్సాంగత్యము, చిత్రలేఖనము, చదరంగము, సమస్యాపూరణ, ఆశువు
బిరుదులు : కవిరాజు, శ్రీ, మహాకవి

ఇతర రచనలు

సూర్యస్తుతి (నక్షత్రమాల)
వేంకటరమణా శతకము (శ్రీనివాస కళ్యాణము)
కళ్యాణ వెంకటేశ (గీత శతకము)
భువనవిజయము (పద్య నాటకము)
శ్రీమదాంధ్ర మహా భారతము (చంపూ కావ్యము)
శ్రీ కృష్ణ లీలా తరంగిణి (మహాభాగవత పూర్వార్ధము–పద్య గ్రంధము)
ఉత్తర హరివంశము (మహాభాగవత ఉత్తరార్ధము–పద్య గ్రంధము)
భగవద్గీత (పద్య గ్రంధము)
కుమార సంభవము (పద్య కావ్యము)
రాఘవ పాండవీయము నకు (రామాయణార్ధము మరియు భారతార్ధము)
జీవబ్రహ్మైక సిద్ధి (తత్వ విచారణ)
రంగ రంగ (శ్రీ పాండు రంగ) శతకము
కాళీస్తవము (పద్యములు)
ఉపనిషద్సారము
కరోనా ప్రహసనము
ఆత్మ ప్రబోధము
దుర్గా స్తుతి
భద్రకాళీ వీరభద్ర పరిణయము
Still Alive (An Immortal)